

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

40 పై.

8-1-71



చప్పున చల్లగా

శాలోఫెన్ తో

తలనొప్పి, పంటినొప్పి,
ఫ్లూ, కండరాల నొప్పి


విముక్తి

శాలోఫెన్ బాధనివారణి మాత్రలతో తగ్గిపోతాయి.

శాలోఫెన్ మాత్రలు ఇప్పుడు విరివిగా దొరుకుతున్నాయి.
తలనొప్పి, పంటినొప్పి, ఫ్లూలక్షణాలు, కండరాలనొప్పి -
వీటికి శాలోఫెన్ వాడిచూడండి.
శాలోఫెన్ మాత్రలు పెద్దవి. గుణంలోకూడా గొప్పవి.
శాలోఫెన్ మాత్రలు తయారుకి వాడబడే ఉత్తమ
ఔషధోత్పత్తి ప్రమాణాలు ప్రపంచమంతటా
డాక్టర్లు సిఫారసు చేసేవే.



శాలోఫెన్
ఉన్నచోట
బాధ ఉండదు




ఇదీ అమృతాంజన్ లిమిటెడ్
వారి తయారింపే అని
గుర్తు ఉంచుకోండి.

**అమృతాంజన్
లిమిటెడ్**
మద్రాసు - 4


DSAS 1082 TEAR


కౌముదీ వారి
విశిష్ఠ పౌరాణిక చిత్రము
శ్రీకృష్ణవిజయము
దర్శకత్వం... కమలాకర కామేశ్వరరావు
నిర్మాత... యం.యస్.రెడ్డి

దీపావళి కథల బాలట్ పోటీలో బహుమతి పొందిన వ్యాస రచయిత (త్రు) లు:



శ్రీ రామమోహనరావు
(మొదటి బహుమతి)



శ్రీ కతారి రాఘవరావు
(ప్రత్యేక బహుమతి)



శ్రీమతి ఎం. రత్నమాల
(ప్రత్యేక బహుమతి)

దీపావళి కథల బాలట్ పోటీలో బహుమతి పొందిన వ్యాసరచయితలని తమ ఫోటోలు, జీవితవివరాలని పంపవలని రాశాము. ఈ సంచిక ముద్రణకి వెళ్లే సమయానికి వచ్చినవాటిని ఇక్కడ ప్రచురిస్తున్నాము. —సం॥

శ్రీ రామమోహన్‌రావు

'పిఠాపురం నా జన్మస్థలం. వయస్సు ఇరువది యొక్క సంవత్సరాలు మా తండ్రి గారి పేరు శ్రీ రాజారావు. తల్లి పేరు శ్రీమతి సత్యవతి. నా విద్యాభ్యాసం 12 వ తరగతి వరకు పిఠాపురంలోనూ, బి. ఎ. అనకాపల్లి కళాశాలలోను జరిగింది. రచనా వ్యాసంగం, సంగీతం నా అభిమాన విషయాలు. రంగురంగుల గారడీ అద్దాల మాటున విన్యాసాలు జరిపే లోకం నిజ స్వరూపాన్ని అవలోకించాలని పిపాస.'

శ్రీమతి భాస్కర అచ్చమాంబ
(మూడవ బహుమతి

'జీవిత వివరాలతో ఫోటో పంపండి అన్నారు. ఈ సంవత్సరమే నా విద్యార్థిదశ ముగిసింది. తిరుపతి శ్రీ పద్మావతి కళాశాలలో బి. ఏ. పాసయి సైకాలజీలో (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం) ఎమ్. ఏ. డిగ్రీ పొందేను. విద్యార్థి దశలో వ్యాస రచన, డిబేట్ మొదలైన వాటిలో పలు బహుమతులు గెలుచుకున్నాను. ఆకాశవాణి ద్వారా వ్యాసమొకటి ప్రసారమైంది. సంగీతం చిత్రలేఖనం నా హాబీలు.

ఇంతకు మించి విశేషాలేం లేవు.'

శ్రీ కతారి రాఘవరావు

'జననం: 9—9—1944 స్వస్థలం., ఒంగోలుజిల్లాలోని పరుచూరు గ్రామం. విద్యాభ్యాసం., గుంటూరు ఏ. సి. కాలేజి. హిందూ కాలేజీలలో బి. ఏ. పట్టభద్రుడను. ఊహ తెలిసినప్పటి నుండి సాహిత్యమంటే మక్కువ యెక్కువ. వక్తృత్వము, వ్యాసరచన, కథారచనలం దాసక్తి మెండు. హైస్కూలు, కాలేజీలలోనూ, ఆ తరువాత కూడా వక్తృత్వ, వ్యాస కథా రచన పోటీలందు ఎన్నో బహుమతు లందాయి. తీరికగా వున్నప్పుడు కథలు, గేయాలు వ్రాయటం, యితరులు వ్రాసినవి చదవటం అలవాటు. వ్రాసే ప్రతి సాహిత్య ప్రక్రియలోనూ సహజత్వం, నూతనత్వం నిండి వుండాలనే నా ప్రయత్నం. వివాహమయినది. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లాపార్వతీపురంలో జూనియర్ కో—ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ (ఆడిటరు)గా పని చేయుచున్నాను.'

శ్రీమతి ఎం. రత్నమాల.

'ఏవో నాలుగైదు కథలు వ్రాసినా ఏఒక్కటీ ప్రచురితం కాలేదు. చిత్రలేఖనంలో కొద్ది ప్రవేశం వుంది. వివాహమై సంవత్సరమైంది. వివాహ కారణంగా బి. యస్.సి చదువు సగంలో ఆపు చేయడం జరిగింది. మా వారికి కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో టెక్నీషియన్ ఉద్యోగం. మాకో రెండుమాసాల పాప, చి. వందన. నా 20 సంవత్సరాల జీవితంలో ఇంతకంటే చెప్పదగ్గ విశేషాలేమీ లేవు.'

కథలు

మీరు 4—12—70 సంచికలో ప్రచురించిన 'కృతఘ్నత' కథ చాలా బాగుంది. దాని వ్రాసిన 'నందుల' గారికి నా అభినందనలు. కాని ఒక ...ి ఆడబడుచును అవిధంగా చేయుటం ఏఅన్నల తమ్ములకైనా తగదు. ఇంటి ఆడపడుచుకు ...ందు సంప్రదాయంలో ఒక మహోన్నత ...నము ఏర్పరచి పెట్టారు. అయినా ...ఘటనలు వాస్తవిక ప్రపంచములో ...కొల్లలు. కాని ఇంటి ఆడబడుచు, ...చె ళ్లెళ్లాలు ఆయింటి మహాలక్ష్మి అవి ...మరచి పోవద్దు. కథలో చివరకు లక్ష్మి

ఉత్తరాలు

చాల సమంజసమైన పని చేసింది. అది కృతఘ్నత కాదు. 'గుణపాఠం' అని అనవచ్చు.

ఇక 'కథ అడ్డం తిరిగింది', 'వాళ్ళు ముగ్గురు' కథలు సరదాగా వున్నాయి.

రాచకొండ శ్రీధర్, [హైద్రాబాద్]

* * *

11.12.70 ఆంధ్రసచిత్ర వారపత్రికలో 'ప్రేమ రేఖలు' కథ, ఫన్నీగా, చాలాబావుంది. కానీ, ఒక చిన్న పొరపాటు దొర్లింది. 25వ పేజీలో మూడవ 'కాలం'లో బాబోయ్.....ఇచ్చే పొడు నీలంరంగు కవరు' అని వ్రాసిఉంది. దాని క్రింద ఆరవలైనులో 'గులాబీరంగుకవర్ని' జేబులో పెట్టాడు. అని ఉంది. 'విస్సిగాడి' లాటి వారు ఈ రోజుల్లో కొల్లలు' 'రచయిత'కి అభినందనలు.

సుశీలా నాగరాజన్, [మద్రాస్]

* * *

18—12—70 పత్రికలో నా మనస్సును అమితంగా ఆకర్షించింది. 'ఇది కథ కాదు' అన్న



సవ్యమైన పెంపకానికి రక్తి
బోర్న్‌విటా శక్తి!
MONITOR
పిల్లల శక్తి చదువుల్లో ఆటల్లో త్వరగా హరింపు అయిపోతుంది. శక్తిని తిరిగి సమకూర్చటానికి ప్రతి దినం వారికి బోర్న్‌విటా ఇవ్వటం మంచిది. క్యాడ్‌బరిస్ తయారుచేసిన రుచికరమైన కోకో. పాలు, మాల్ట్ మరియు పంచదారల సంతులిత మిశ్రమం-బోర్న్‌విటా.
శక్తి, ఉత్సాహం మరియు
రుచికోసం క్యాడ్‌బరిస్ బోర్న్‌విటా!
Cadbury's
Bournvita
the ideal food drink for strength and vigour
450g net

ఉత్తరాలు

కథ [illegible] తమ కర్తవ్యాన్ని నిర్వహించటమే [illegible] [illegible] అంతటి ఉన్నత [illegible] [illegible] చేసుకొనే [illegible]? [illegible] 'చిత్ర పత్రి' [illegible] [illegible] — [illegible] ఆనందం [illegible] ప్రసాదించే [illegible].' [illegible] ఆదరించే [illegible].

కథలోని శైలి అందమైనది. ప్రతి వాక్యం లోను, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కష్టాలు [illegible] [illegible] [illegible] [illegible] మంచి [illegible] అన్పించింది.

[illegible] శ్రీ [illegible] గారికి నా హృదయ [illegible] [illegible] [illegible]

—[illegible] [[illegible]]

సీరియల్

'[illegible] అభ్యుదయం' సీరియల్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అన్యాయము [illegible] [illegible].

[illegible] [[illegible]]

* * *

[illegible] 'అవరణంలో అభ్యుదయం' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సందేహంగా [illegible]

[illegible] [అమలాపురం]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 8—1—'71
శ్రీసాధారణనామ సం॥ పుష్యమాసం॥ శుద్ధ [illegible]

సంపుటము: 64 సంచిక: 19

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టు ద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
నటి 'వెన్నిరాడై నిర్మల'


?
విచ్ఛిన్నత
1971
అవిచ్ఛిన్నత
తీర్మానించుకునే సంవత్సరం
మనిద్దరం కలిస్తే మంచి టీమ్
గిరిస్వస్థత - రాజ్యాంగాన్ని బలపర్చడానికి సంసిద్ధత!
పార్టీ మార్పిడే మనుషుల సమావేశం — అత్యావసర మైతే గాని పార్టీ మార్చ కూడదని తీర్మానం



గతస్మృతులు

డి. కామేశ్వరి

'అరుణా, ఇంకా అలాగే ఉన్నావమ్మా? ... పెళ్ళివారు వచ్చేవేళ అవు ... త్వరగా తెములు, తలోవుగా ... దేకానివ్వచేస్తాను.' అని కూతుర్ని ... వంటింట్లోకి వెళ్ళిన ... తన పెళ్ళిచూపులనాటి సంఘ ... కి వచ్చింది.

అన్నింటికి కర్త ... మొదలుగాని వంటవాళ్ళ మొదలుగు ...

... వస్తున్నపుడు వెనుక ... దగ్గర క్యూలో నిలబడి తెచ్చుకోవలసిందే. నవా నాన్నగారు ... క్యూలో నిలబడ్డారు. పక్కింటివారి ... వచ్చింది, ఇంటికి ఎవరో వచ్చారు రమ్మని నాన్నగారి ... రుతూ పరిగెత్తింది. ... లకు పిలిచి ... చేసింది' తనకు ... వారందటే తగని పిచ్చి ...

'ఏమే, ఏం చేస్తున్నావు? ఇంకా ఇంటి యింటిలోనే వున్నావా' అంటున్న ... కేకకు 'వస్తున్నా' నంటూ ... పెట్టింది కామాక్షమ్మగారు. ... రుతాటాకుబుట్టలో అద్దాలు, ... తీసికొచ్చి కామాక్షిలో 'యివి ... ఎన్ను, అన్నయ్య మళ్ళీ ... నాపు.' అన్నారు. అలాగే అంటూ ... తీసికొని ... 'అమ్మా ఏ బట్టలు కట్టుకోను' ... అరుణ పిలుపును విన్న తాను ... వున్న ... 'ఆ, వస్తున్నానమ్మా' అంటూ ... గదిలోకి వెళ్ళి 'ఏమ్మా, ఏమిటి పిలిచావు?' అని ... అడిగింది 'ఏమిటమ్మా ... చూస్తున్నా. నువ్వు ఏదో ... కనిపిస్తున్నావు. ... కూడా ఎక్కువగా వుంది. ... నన్ను ఏ బట్టలు కట్టుకోమంటావ్?' అని తల్లిని అడిగింది. అప్పుడు కామాక్షమ్మ ... తెలుపు ... నీలం ... తెల్లటి ... చేసి ... కూతురికిచ్చి, '... తీసేసి, ఈ ... కట్టుకోవమ్మా' అని ... పూలు ... 'నా అరుణ ... బొమ్మ. ఈ సంబంధం కుదిరితే ... వంతురాలు' అనుకుంటూన్న కామాక్షమ్మ. ... 'ఏ అదృష్టము ... లోయుగాన్నిందా' అని మనస్సు ... ప్రశ్నవేసింది నా కెలోటూ ... చూచిన పెండ్లికొడుకు నన్నే చేసుకుంటా నని కబురు పెట్టేసరికి, నాన్నగారు 'ఏమమ్మా, అబ్బాయి నచ్చాగా ... నీకు ... మేనా' అని అడిగారు. ... తెలియని ... పెళ్ళి ... బాధ్యతలు, ... ఏమీ తెలియవు. '...మే' అని ... పెళ్ళి ... కట్నం ... లేదని ... నాన్నగారు చెప్పటంతో ... మంచిది ... అనుకున్నారు ...

'అమ్మా నేను తెమిలిపోయాను కాని నువ్వు ఎలావున్నావో చూడు. ఏమిటమ్మా యివాళ అలా పరధ్యానంగా ఉన్నావు. ఆ పని నేను చేస్తాను. నీవు తలదువ్వుకుని చీరమార్చుకో' అని అరుణ నేనరికి తనవాలకానికి నవ్వువచ్చి లేచింది అక్కడనుండి. ముఖం కడుక్కుని గదిలోకి వచ్చేసరికి పెద్దకొడుకు ఫోటో కనిపించింది బల్లమీద. బుజ్జి పుట్టినపుడు తన చింత మునిసిపోయింది. కాని యిప్పుడు వాడు లేడు తనకు పెండ్లి తరువాత జరిగినవి అన్ని పట్టింపులతో విధిలేక జరిగినవే కాని కావాలని సంతోషంగా ఏదీ చేయలేదు పట్టుదలకల తనతల్లి, తండ్రిమాట ఏదీ చెల్లలేదు. సంతోషంగా తన్ను కాపరానికి పంపమన్న భర్తకు అదిగో, యిదిగో అంటూ ఆలస్యం చేస్తుంటే రామారావే ఒకరోజు ఉదయం వచ్చి పిల్చుకున్నపాటు తన్ను తీసుకెళ్ళాడు. నాన్నగారు కల్పించుకోలేరు. ఆ సంకటంలో 'సారె' ఏమి పెట్టకుండానే పంపింది తల్లి ఏవో నాలుగు చీరలతో.

'రండి రండి బావగారు. మీరే ఎక్కడున్నారు. ఇలా చూడు అక్కగార్ని లోపలకు తీసుకువెళ్ళు' అన్న ఆయన (భర్త) గారి కేకలకు హడావుడిగా చీర సర్దుకుని యివతలికి వచ్చి పెళ్ళివారిని ఆహ్వానించింది. పెళ్ళికొడుకు చూపులకు బాగానే వున్నాడు. కాఫీ, ఫలహారాలు అందించిన తర్వాత మధ్యవర్తి తనకు దూరపు వరుస మేనమామ అయిన రామకృష్ణగారు. 'అమ్మా, కామాక్షి అరుణని తీసుకు రామ్మా' అనగానే తాను భర్తకేసి చూచింది. కళ్ళతోనే ఆమోదం అందుకున్న తను లేచి వెళ్ళి అరుణని తీసుకు వచ్చింది. 'కూచో అమ్మా అలా' అన్నాడు రామకృష్ణయ్యగారు. అరుణని చూడగానే పెళ్ళివారి ముఖం విప్పారింది. ఇదివరలో పెండ్లిచూపులకు వెళ్ళినప్పుడు కనీసం తలెత్తి చూడని కొడుకు పెళ్ళికూతుర్ని చూడడమే కాకుండా 'అమ్మా, అమ్మాయి పేరు ఏమిటో అడుగు' అన్నాడు. అలాగే అన్నట్లు కన్నులతో సైగచేసి 'అమ్మాయి నీపేరు ఏమిటి' అని పెండ్లికొడుకు తల్లి అడిగింది. 'నా పేరు అరుణ' అంది అరుణ సిగ్గుగా తలవంచుకుని, తన్ను మాట్లాడించాలని కుతూహలపడుతున్న సుధాకర్‌తో. 'ఏం చదివేవమ్మా' అన్నారు పెళ్ళికొడుకు తండ్రి రామనాధంగారు. 'ఎస్సెల్సీ ప్యాసయ్యానండీ' అని వినయంగా జవాబిచ్చింది అరుణ. 'ఏమీ అడక్కుండానే పెళ్ళిచూపులకు వచ్చామా ఏమిటి అమ్మాయిని అడుగుతున్నారు' తన వాళ్ళని హెచ్చరించి 'వదినగారు' అమ్మాయిని లోపలికి తీసికొని వెళ్ళండి' అంది సుదరమ్మ. వాళ్ళకు నమస్కారం చెప్పి తల్లితో లోపలికి వెడుతూ వెనుదిరిగి చూసిన అరుణ కళ్ళలోకి నవ్వుతూ చూచాడు సుధాకర్. కూతుర్ని గదిలో వదిలి హాల్లోకి వచ్చింది తను. 'వస్తాం వదినగారు. హడావుడిలో మరిచిపోయాము. పూలు పళ్ళు అమ్మాయికివ్వండి' అని తన చేతిలో పెట్టి వెళ్ళారు పెళ్ళివారు.

వాళ్ళను సాగనంపి లోనికి వచ్చిన రామారావు భార్య నవ్వు చూచి 'ఏమిటది. ఏదో ఆలోచనలో వున్నావు' అన్నాడు. 'అబ్బే, ఏమీలేదు' అంటూనే లేచి యిల్లు సర్దుకుందుకి వెళ్ళింది. రాత్రి భోజనాలు పని అయిన తర్వాత తను మంచం చేరేసరికి పదిగంటలు దాటింది. రెండవపిల్ల లక్ష్మి, మూడవది రమ గుర్రుపెట్టి నిద్రపోతున్నారు రెండవవాడు చంద్రం యింకా రాస్తున్నాడు. చంటివాడు నిద్రపోతున్నాడు. అరుణ మంచం, భర్త మంచం ఖాళీగా వుంది. తండ్రీకూతుళ్ళ మాటలు డాబామీదనుండి వినిపిస్తున్నాయి. కాని తనకు ఓపిక లేక పైకి వెళ్ళలేదు చంటివాడి ప్రక్కన పడుకున్న తన మనస్సు మళ్ళీ గతంలోనికి పరుగెత్తింది.

తన అత్తవారిది పెద్ద సంసారం. అయిదుగురు అన్నదమ్ములు. యిద్దరు ఆడపడుచులు. ఇంటికి తనే పెద్ద కోడలు. అత్తమామలు లేరు. 'పెళ్ళిలో నీ వాళ్ళు ఏమీ మర్యాదలంటూ చేయలేదు' అంటూ సూటీపోటీ మాటలు విసిరే పెద్ద ఆడపడుచు, వదినా అంటూ అన్నిటికి తన్నే పిలిచే మరదులు, 'చేసే ప్రతిపని నీకు ఏమీ చేతకాదు' అని వంక పెట్టే చిన్న ఆడపడుచు—

తను అల్లారు ముద్దుగా అన్నట్టే పెరిగింది పుట్టింట్లో. యెవరు ఏమన్నా తన భర్త మాత్రం ఏమి అనేవాడు కాదు. తను మాత్రం ఎవరు ఏమ్నా అన్నా మూగదానిలా వుండిపోయేది కాని జవాబు యివ్వ ఎరుగదు. తనని యెప్పుడు పుట్టింటికి పంపడానికి ఆయన యిష్టపడేవారేకాదు. ఆ ప్రేమ అభిమానం యివ్వటికీ వున్నాయి. కాని ఈ మధ్య తరుచు మనః స్పర్థలు వస్తున్నాయి తమ యిద్దరి మధ్య.

పెద్దవాడు పుట్టినప్పుడు తన్ను వాణ్ణి చూట్టానికి వారం వారం వచ్చేవారు. మూడవనెల రాగానే తనని, బుజ్జిని తీసికుని వచ్చేసారు. కాలక్రమంగా నాన్నగారు పోవడం, తరువాత అన్నీ పురుళ్ళు యిక్కడే పోసుకుంది తను. అప్పుడప్పుడు అన్నా సమయం వచ్చినప్పుడు నిష్ఠూరం పెద్ద ఆడపడుచు. చిన్న ఆడపడుచుని పెళ్ళయి అత్తవారింటికి పంపేటప్పుడు తను ఎంతో బాధ పడింది. స్నేహంగా తనూ ఆమె ఎన్నో స్నేహంగా వున్నారు అని తలచుకుంటే 'అమ్మో అరుణని అత్తవారింటికి పంపి ఎలా వుండగలను.' అనుకుంటూ నిద్రలోకి జారిపోయింది. తెల్లవారజామున పాలవాడి కేకకి మళ్ళీ మెలకువ వచ్చింది.

లేచిన దగ్గర నుండి మళ్ళీ హడావుడి. పెళ్ళివారు వెళ్ళిన నాలుగు రోజులకు అరుణ నచ్చిందని ఉత్తరం వ్రాసారు. ఉత్తరం చూచిన తర్వాత 'ఏమ్మా నీ వుద్దేశ్యం ఏమిటి?' అని తన్ని తన నాన్నగారు అడిగినట్లే అరుణని అడిగారు ఆయన. 'మీ యిష్టం నాన్నగారు' అంది అరుణ. 'అమ్మని చిన్నపిల్ల కనుక తాతగారు అడిగారు పేరుకు మాత్రం. కాని నీవు చదువుకున్నావు. నీకు ఆలోచించే శక్తి, వయస్సు వున్నాయి. ఆలోచించి చెప్పమ్మా?' అని అడిగే భర్తని చూచి 'నాకు ఆలోచించే శక్తి వచ్చాక పెళ్ళిచేస్తే ఎలా వుండేదో. ఇంత రఘ రఘాపు సంసారం, యింత కోపిష్టి భర్త ప్ర దానికి వ్యాఖ్యానించటం, నలుగడనే తనకు మల్లె యెదటివారికి ఆశలు సరదాలు, కోరికలు 'వుంటాయ నాడు అనుకోరు కదా! ఇరవై నుండి ఈ రోజువరకు ఒ మరుదులు ఎవరి సంసారా కుంటున్నారు. భార్యల

గతస్మృతులు

వింటారు. కాని తను యిన్నాళ్ళ కాపురం చేసినా యింకా తనకు కావలసింది అడగటానికి భయమే. సంకోచమే. ఇప్పుడు విసిగెత్తి తనూ మొండిగా వాదిస్తోంది గాని యిదివరకు అసలు మాట్లాడేదే కాదు.

లేని నిందలువేసి నానా మాటలు మాట్లాడితే కూడా భరించింది. కాని తనకే వోర్పుపోయింది. ఎప్పుడూ యింతే. అప్పు విరక్తి కలిగేసరికి తను మొండిగా తయారయింది. పోనీ నాలా యెందుకు వుండాలి అరుణ జీవితం సుఖంగా గడిచి పోతే అదే చాలు అనుకుంటూ నిట్టూర్చింది.

అరుణ పెళ్ళిలో తనకు నా అన్న వాళ్ళు తన వైపు ఎవ్వరూ లేకపోవడంతో ఊపిరి తీసుకుందుకు కూడా వెసులు లేకపోయింది. పిల్లని మూడు నిద్రలకి తీసికొని వెళ్ళిన తర్వాత తనకు తోచనే లేదు. తిరిగి బెజవాడ మూడు నిద్రలకు అరుణతో సుధాకరు ఒక్కడే వచ్చాడు. వచ్చినరోజు సాయంత్రం అరుణను తీసుకొని సినిమాకి ప్రయాణం అవుతూ లాంఛనప్రాయంగా 'చంద్రం నీవు కూడా రావయ్యా' అంటే వాడు సిగ్గుపడి 'నేను రానండి. మీరు వెళ్ళిరండి' అని అన్నాడు. అలా గోరింకల్లా రిక్షాలో వెళ్తూంటే తనకు ఎంత సంతోషం కల్గిందని? కాని వెంటనే తన అనుభవం వెన్నుమీద చరిచింది. బుజ్జిని కడుపులో వుండగా తన పెద్దతల్లి కొడుకు చూట్టానికి వచ్చాడు. రాత్రి భోజనాలు అయిన తర్వాత సినిమాకి బయలుదేర తీసాడు. ఇంకా తన ఆడపడుచులు గాలి వాన కురిపించేరు.

ఇప్పుడు మాత్రం అప్పుడప్పుడు సాధిస్తుంటారు. ఇప్పుడు తనే ఎన్నిసార్లు

అడిగినా భర్త తీసికుని వెళ్ళాడు: తను వెడదామనుకుంటే తల్లి సణుగుడు. పిల్లలు ఎవరైనా తన జీవితం యిలాగే వుంది. అరుణ అత్తగారింటికి కాపురానికి వెళ్ళింది. తనకు కొన్నాళ్ళ ఏమీ తోచలేదు.

అమ్మాయికి భర్తతో వాదించి వాళ్ళకి నచ్చజెప్పి యిచ్చిపంపింది తను. లేకపోతే ఎంత మంచివాళ్ళయితే మాత్రం అన్నమాట చాలమ్మా, అరుణ మనస్సు బాధపడ్డానికి తను జ్ఞానము తెలియని దానిలా పెరిగింది కనుక సర్దుకుపోయింది తన అత్తవారు అన్నమాటలకు.

కాని, ఈమధ్య తనకు మనసు స్థిమితం వుండటంలేదు. బుజ్జి నడప్గా పోవటంతో పగలు కాలక్షేపం పనితో. అయినా రాత్రి పడుకుంటే వాడువచ్చి పిలుస్తున్నట్లే వుంటుంది. ప్రొద్దుటే పదిగంటలకు భోజనంచేసి ఆఫీసుకివెళ్ళిన ఆయన సాయంకాలం తిరిగివస్తారు. ఆయన ఆ వున్న కాస్త సమయంలో ఏమి చెప్పాలను కున్నా అందులోనే విసుగు, చిరాకు. పిల్లలకు సుస్తీలు. నా జీవితం లాంటి జీవితం ఎవరికీ రాకూడదు' అని సిటూ, రుస్తున్న కామాక్షికి భర్త రామారావు ఆ సమ్మత్సరా యింటికిరావడం ఆశ్చర్యం కలిగించింది. మందిసీళ్ళు పట్టుకొచ్చి స్వామికి యిచ్చి వచ్చారు. కాఫీపెట్టనా' అని అడిగింది. 'అదే' మల్లి ఆఫీసర్ భార్య చెప్పారు. ఏమి వండి కాఫీ పెట్టి వచ్చేదేదు నేను ఆఫీసులో టీపార్టీ యిచ్చి వచ్చాను. ఉన్న ఊళ్ళోనే వేసారు అదృష్టం కదూ! ఇదంతా నీ అదృష్టం కామాక్షి' అంటూన్న భర్త మాటలకు కలలకునుంచే తను 'నాజీవితం లాంటి జీవితం ఎవరికి వద్దుబాబు' అన్న మాటలు గుర్తువచ్చినప్పుడు నవ్వొస్తుంది. భార్య నవ్వుమాచి తనూ తృప్తిగా నవ్వుతున్నాడు ఆఫీసరు రామారావు. ●



ధర్మపథం... బులుసు వేంకటరమణయ్య

శ్వేతకేతువు ఉద్దాలక మహర్షికి కుమారుడు. ఆ బాలుడు తండ్రి దగ్గరనే సమస్త విద్యలనూ అభ్యసించాడు. దురవగాహమైన ఆత్మతత్వాన్ని కూడా తండ్రి శ్వేతకేతువుకు బోధించాడు. అన్ని విషయాలూ అతని తలకెక్కాయి గాని ఆత్మ విషయంలో సందేహాలు ఉంటూనే వచ్చాయి.

'ఆత్మ అంతటా వ్యాపించివుంటుం' దని తండ్రి చెప్పగా—కుమారుడికి బాగా బోధపడడంలేదు: 'ఒక్కటిగా ఉన్న ఆత్మ అంతటా ఎలా వ్యాపించి వుంటుంది?' అని శ్వేతకేతువుకు సందేహం కలిగి, ఆ విషయాన్ని బోధించాలని తండ్రిని ప్రార్థించాడు.

'ఒక పాత్రతో కొంత జలం తీసుకురా' అని ఉద్దాలకుడు అడిగాడు. శ్వేతకేతువు ఒక పాత్రలో నీరు తెచ్చాడు. ఆ నీటిని రుచి చూడమని చెప్పగా. రుచి చూచి 'ఇది శుద్ధమైన జలం! మధురంగా ఉన్నది' అన్నాడు కొడుకు.

'కొంచెం ఉప్పు తీసుకువచ్చి ఆ నీటిలో పడవెయ్యి' అన్నాడు ఉద్దాలకుడు. శ్వేతకేతువు అలాగే చేశాడు. ఉద్దాలకుడు ఆ పాత్రను ఒక మూల ఉంచాడు శ్వేతకేతువుకి తండ్రి అభిప్రాయ మేమిటో తెలియలేదు. మర్నాడు ఉదయం ఉద్దాలకుడు శ్వేతకేతువును పిలిచి నాయనా! నిన్న నీవు ఆ పాత్రలో వేసి ఉప్పును గాలించి తీసుకునిరా' అని అన్నాడు.

శ్వేతకేతువుకు ఉప్పు కనబడలేదు. అది కరిగిపోయింది కదా!

తండ్రి అన్నది అర్థంకాక అలాగే నిల్చిపోయాడు

'పోనీ! ఆ నీళ్ళు ఎలా ఉన్నాయో రుచి చూడు' అన్నాడు ఉద్దాలకుడు.

రుచి చూచి 'చాలా ఉప్పగా ఉన్నాయి' అన్నాడు శ్వేతకేతువు.

తండ్రి చూడు, నాయనా! కాస్త ఉప్పు ఈ పాత్రలో వున్న నీళ్ళలో కలిసిపోయింది కదా! అంటే—అంతటా వ్యాపించిందన్నమాట! ఈ విధంగానే ఆత్మ అనే వస్తువు అన్నిటిలోనూ కలిసిపోయి ఉన్నదని తెలుసుకో' అన్నాడు.

శ్వేతకేతువుకు సంతృప్తి కలిగింది.

కాని ఆ ఆత్మయొక్క అనుభవాన్ని ఎలా పొందడమో తెలియలేదు. చెప్తే బోధపడినట్లు తోస్తుంది గాని, ఆలోచించగా ఆలోచించగా అయోమయంగానే కనబడుతుంది అతనికి. దీన్ని గురించి మళ్ళీ ప్రశ్నించాడు తండ్రిని.

'నాయనా! ఆత్మజ్ఞానాన్ని పొందడం ఎలాంటిదో వివరిస్తాను విను. ఒక మనిషికి కళ్ళకు గంతలు కట్టి, దేనితో ఆ గంతలు విప్పుకోలేనట్లు చేసి, కాలి విని యెరగని అరణ్యంలో ఎవరో విడిచి పెట్టారనుకో! అప్పుడు అతడేమి చేస్తాడు? దారీ, తెన్నూ తెలియక ఇటూ అటూ పరిగెడతాడు. అలాంటి సమయంలో ఎవరో దయతలచి వచ్చి ఆ గంతలు విప్పివేస్తారనుకో అప్పుడు అతడు తనకు దారి తెలియకపోయినా ఇతరులను అడిగి తెలుసుకుంటూ—వనాలూ, పల్లెలూ, గ్రామాలూ దాటి చివరకు తన ఊరు చేరుకొంటాడు. ఆత్మసంగతి కూడా అలాంటిదే.

అజ్ఞానంతో కొట్టుమిట్టాడుతున్న జనం కళ్ళకు గంతలు ఉన్నవాని వంటిది. తనకు లక్ష్యమైన ఆత్మను చేరుకో—అతడు తన గ్రామాన్ని చే వంటిది. ఆ గమ్యాన్ని చేరుక పూర్ణమైన ప్రయత్నం చేసి దాన్ని చేరుకోవచ్చు. దీ లేదు'

అని ఉద్దాలక శ్వేతకేతువుకు ఎం

ఒక వారం విపరీతం
ఫాలాక్షుడు

యమాభటులా

పొ ర పా టు !

పనిచేసేచోటే పొరపాటు వస్తుందన్న ఆర్యోక్తి మన లోకానికేగాక ఇతర లోకాలకూ వర్తిస్తుందన్న విషయం మార్కారాలో వో సంఘటన నిరూపించింది. మార్కారాలో వో పోలీసువాని భార్య చనిపోయి, చనిపోయిన గంటకు తిరిగి బ్రతికి, తనను యమదూతలు పొరపాటున తీసుకుని వెళ్ళారని ప్రకటించిందట. తనను వో నలుగురు వ్యక్తులు బలవంతాన్న వో లోకానికి లాక్కుని వెళ్ళారని, అక్కడ వో రాజులాంటాయన (యమధర్మరాజై వుండచ్చు!) తనని లాక్కుని వెళ్లిన వారిని చూసి కోపంతో కేకలు వేస్తూ 'తప్పుమనిషిని తెచ్చారు. ఆ పక్క వో ముసలాయన్నుకదా తెమ్మన్నది' అన్నాడని, దాంతో వారు తనను వదిలేశారనీ ఆమె చెప్పినదట.



ఆమె కథనం ప్రకారం వో పోలీసువాని తండ్రి—వృద్ధుడు ఆమె తిరిగి బ్రతికిన కాస్సేపటికి చనిపోయాడట.

భార్యావియోగం—విరక్తి

తన భార్య ఉషారాణి చనిపోయిన నాటి నుండి తనకు జీవితేచ్ఛ సన్నగిల్లిందని, అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటున్నాననీ వో వుత్తరం రాసిపెట్టి ...యాగంజ్ స్కూలు సైన్సు మాస్టారు రాజ్ ...మార్ అనే ఆయన తను విషం త్రాగడమే యిద్దరి పిల్లలకు [2—4] వయస్సు ...ంపెట్టి చంపేసి, తనూ చనిపోయా

ఇక సాగవు

...ట్యం పేరు క్లబ్బుల్లో, హోటళ్లలో స్త్రీలు అర్ధనగ్నంగాను, వీలును బట్టి, పూర్తి నగ్నంగాను, నృత్యం వంటిది చేస్తున్నారని ఈ ఆటలు ఇక సాగనే సాగవని, యీహోటళ్ల మీద, నాట్యాలమీద, నాట్యకత్తెలమీద, ప్రభుత్వం వోకన్ను వేసి వుంచినదని ప్రభుత్వం ఎరుక పరచెను.

చేను మేసిన కంచె!

మైసూరు షారావతి అతిథిగృహం [గెస్టుహవుస్]లో భోంచేసిన కొంతమంది పోలీసులు తాము భోంచేసినందుకు డబ్బు యివ్వ నిరాకరించి, అదేమంటే, అక్కడి వంటవానిని స్టేషనుకు తీసుకుపోయి, స్వ్రహతప్పేలా తన్నారట. దీంతో రెచ్చిపోయిన ప్రజలు ఆ కర్నర్ పోలీసు స్టేషను మీదపడి బోర్డు ...గ్గరాలు విరిచి పారేశారట— రెయ్యరా!!

కేశచౌర్యం!

18 వ తేదీ రాత్రి ఢిల్లీలో మనిషి వెంట్రుకలు విదేశాలకు ఎగుమతి చేసే వో వ్యాపారి నౌకరు మరో వ్యక్తి సహాయంతో తన యజమానిని ఆయన పడుకునివున్న మంచానికే కట్టేసి, ఆ యింట్లోంచి అరవై కిలోల వెంట్రుకలను ఎత్తుకుపోయాడట.




చెవికొరికి పారిపోయిన భర్త

భర్త ఎప్పుడు సరిగా ఇంటికి రాక పోవడాన్ని సహించని పెరియతాయ్ అనే ఆమె తనభర్తను నిలదీసి అడిగే సరికి భర్త మాణిక్యం కోపంతో ఆమె చెవి కొరికేసి పారిపోయాడట. ఇది తామ తెలివితక్కువ వింత.

'బట్టలు లేకపోతేనే హాయి'

కోజికోడ్ [కేరళ]కు చెందిన కుట్టియటడి గ్రామవాసి మామూ తన చిన్నప్పుడోసారి కుట్టియాడి నదిలో తన తల్లితో పడవ ప్రయాణం చేస్తుండగా ఆతనికి వూపిరి సలపలేదట. అప్పుడు



ఆతని తల్లి అతని బట్టలు విప్పేసరికి పోయ్యే ప్రాణం తిరిగి వచ్చినట్లయ్యిందట. అంతే ఆనాటి నుంచి యీనాటివరకూ మామూ వంటిమీద మళ్ళీ బట్ట తొడుగలేదట. ఇప్పుడాయనకు 40 సంవత్సరాలట. కొన్నాళ్ళ క్రితం ఆ గ్రామవాసు లాతనికి బట్టలు బలవంతంగా తొడిగేసరికి మూర్ఛ పోయాడటాయన. వంటి మీద వో బుర్ర నూలుపోగు కూడా లేని యీ 40 ఏళ్ళ మామూ చక్కగా గోజా క్షవరం చేసుకుంటాడట, తల శుభ్రంగా దువ్వుకుంటాడట, పరిమళ వస్తువులు ఉపయోగిస్తాడట. పెళ్లిళ్లకూ పేరంటాలకు—ఎవరైనా పిలిస్తే— ఎంచక్కా వెళ్తాడట. అదే వూరులో వున్న తన అన్నగారింటికి, చెల్లెలు ఇంటికిమాత్రం వెళ్ళడట. ఆయనింకా బ్రహ్మచారట. 'మీకు బట్టలు వేసుకుంటే ఎంత హాయిగా వుంటుందో నాకు అవి లేకపోతే అంతన్నర హాయిగా వుంటుంది' అన్నాడటాయన— ఒకని సంతోషం మరొకని సంకట మన్నారు ఊర్కేనేనా! కాదూ!

అతిమూత్రవ్యాధికి కుక్క గొడుగు

అతిమూత్ర [illegible] వ్యాధికి [illegible] శాస్త్రజ్ఞులు ప్రకటించారు. [illegible] కుక్క గొడుగు [illegible] [illegible] అవి అతిమూత్ర వ్యాధికి మంచి మందులని [illegible]. అంతేగాక ఈ కుక్క గొడుగులను [illegible] చేయవచ్చునంటున్నారు— విన్నారా!

బాలుని బావిలో ముంచి తిన భూ కామందు

[illegible] 13 [illegible] [illegible] [illegible] ఒకటి [illegible] చెట్టు [illegible] కప్పి [illegible] చేసిన, [illegible] చేసిన [illegible] చేశారు. [illegible] జరిగింది.

అగ్నికి ఆహుతైన తల్లీ కూతురు

[illegible] అనే [illegible] ఆమె [illegible]

* * *

[illegible] 21న [illegible] [illegible] వెళ్ళిన [illegible]

లక్నోస్ నకాబ్బా పూతా అధికారిని హత్య

[illegible] అన్నా రట. [illegible] పోలీసు [illegible] ఆ [illegible] పేరు [illegible] అయ్యుం టారని అనుకొంటున్నారు.

దుర్భర దారిద్ర్యం

భయంకర దుర్భరమైన దారిద్ర్యాన్ని [illegible] [illegible] పోసి, నిప్పు ముట్టించి చంపేశాడట.

* * *


లక్నో హైకోర్టుకు చెందిన జస్టిస్ శివా

శంకర్ అనే ఆయన [illegible] కత్తితో ఆయన [illegible] అదృష్టవశాత్తు [illegible] రక్షకభటులు [illegible]

* * *

పోయిన అక్టోబరు నెలలో మహారాష్ట్ర డిప్యుటి మినిస్టరు మిస్టర్ పి. ఎ. హెరే అనే ఆయన [illegible] బ్యాంకులో 565 డాలర్ల డ్రాఫ్టు [illegible] ఆ డ్రాఫ్టులో సంతకం [illegible] అని బ్యాంకువారు డబ్బు యివ్వ నిరాకరించరట—

* * *



రాబిన్ జేమ్స్..పి.సెహెడి

మీ రెందుకు మరిచిపోతారు?

ఎవరినో కలుస్తారు. ముఖం తెలిసినదిగానే అనిపిస్తుంది వాని పేరు గుర్తుకి రాదు! మీ జ్ఞాపకశక్తి ఎందుకు కుంటుపడిందా, అని ఆలోచించారా? ఎప్పుడయినా?

ఆ (అ) పరిచిత వ్యక్తి పేరులో మీకు అయిష్టమయినది ఏదో ఉండి ఉండటంచేతనే మరుపు వస్తుందని ప్రాయిడ్ (మనశ్శాస్త్ర వేత్త) అని ఉండేవాడు.

నేటి మనశ్శాస్త్ర వేత్తల సిద్ధాంతాలు వేరు.

ఒక సిద్ధాంతం— స్మృతి అనేది పాలంలో నాగటి చార వంటిది. దున్నటం తగ్గినకొద్దీ చెడిపోతుంది. అలాగే, ఒక సంగతి తెలుసుకున్న తర్వాత వాడకం తగ్గిన కొద్దీ దానికి సంబంధించిన మరుపు అధికం అవుతుంది.

ఒక సినిమా చూస్తారు, ఒక కథ చదువుతారు. వివరాలు త్వరలో మరిచిపోతారు. పయిన చెప్పిన సిద్ధాంతం దీనికి బాగా వర్తిస్తుంది.

అయితే, ఇది పూర్తి సమాధానం కాదు.

ప్రయత్నం

ఏదో నాలిక చివరే ఉంటుంది. కాని గుర్తుకి రాదు. ఎంతో ప్రయత్నిస్తారు కాని లాభం లేదు చివరికి విసుగెత్తి వదిలి వేస్తారు.

తీరా, అవసరం లేనప్పుడు ఎప్పుడో అంతా జ్ఞాపకం వస్తుంది!

అంటే, జ్ఞాపకం అనేది నశించ లేదు., ...ం అది పయికి రావటానికి ఆలస్యం ...న్న మాట!

...ట్టి, వాడకానికీ, గుర్తుకీ అంత ...న సంబంధం లేదని ఊహించ ...పు ఒక ప్రత్యేకమయిన పద్ధతి ...ందని తెలుసుకో వచ్చు.

ఏదయినా ఒక విషయం తెలుసుకుని రోజంతా ఇతర వ్యవహారాలలో యథావిధిగా మునిగిఉంటే అంతకిముందు తెలుసుకున్న విషయం గుర్తు రావటానికి ఎంత ప్రయత్నం కావాలి? అదే విషయాన్ని తెలుసుకుని నిద్రపోయి లేచిన తర్వాత అవసరమయిన ప్రయత్నం కన్నా ఎక్కువే కావాలని పరిశోధనలు తెలుపుతున్నాయి.

తెలుసుకొనటానికీ, గుర్తు తెచ్చుకొనటానికి జరిగే ప్రయత్నాల మధ్య కాలవ్యవధి ఒకటే కాబట్టి కాలవ్యవధి ప్రభావం అంత ముఖ్యంకాదని అనుమానించవచ్చు.

గుర్తు తెచ్చుకొనటం తేలిక

మరుపుకి మరొక సిద్ధాంతం కూడా ఉంది. అదే అవరోధం సిద్ధాంతం.

ఒక ఉదాహరణ— ఒక ప్రొఫెసర్‌గారికి ఎన్నో రకాల చేపల పేర్లు తెలుసు. విద్యార్థుల పేర్లు తెలుసుకున్నప్పుడు మాత్రం కొన్ని చేపల పేర్లు మరిచి పోయేవాడు!

అంటే కొత్తగా నేర్చుకున్న విషయాలు పాత విషయాలని గుర్తుకు తెచ్చుకొనటానికి అవరోధాలుగా ఉంటాయన్న మాట!

దీనికి ఎదురు పద్ధతి కూడా ఉంది. ఏదయినా ఒక జాబితా బట్టీ పట్టేవాడు దాని ముందూ, చివరా ఉన్నవాటిని గుర్తు చేసుకున్నటుగా మధ్య ఉన్న వాటిని జ్ఞాపకం చేసుకొనలేరు. అంటే, చివరా— ముందూ ఉన్నవి మధ్య ఉన్న వాటికి అవరోధాలు అన్నమాట.

పద్ధతి మార్పు

ఏదయినా గుర్తు తెచ్చుకుంటే, అది మనం నేర్చుకున్న దానితో సమానమయినది కాకపోవచ్చు.

ఒక జోక్ చెప్తారనుకోండి. ఒక్కొక్క సారి ఒక్కొక్క విధంగా చెప్పటం మీరే గమనించవచ్చు. కొన్ని ఆటలలో ఒకమాట పక్క వారికి చెవిలో పడేస్తే వారు ఆవతలి వారికీ, ఇంకా అవతల వారికీ చెప్తూ ఉంటారు. చివరికి బయటపడే మాట బాగా మారిపోయి ఉంటూంది సాధారణంగా!

ఇదంతా నిరూపించేది ఏమిటంటే— మరుపు అనేది ఎందుకు వస్తుందో సరిగ్గా ఎవరికీ తెలీదు.

పయిన చెప్పిన సిద్ధాంతాలన్నీ కొంత కొంత నిజం కావచ్చు.

నిజం అయితేనేమి, కాకపోతేనేమి— జ్ఞాపక శక్తి పెరగటానికి మాత్రం సాయపడవు! పోతే మిమ్మల్ని మరిచిపోమే వాని మీద చిరుకోపం తగ్గవచ్చు... (ఫ. ఫీ.)

ఒకవారం విపరీతం

హైజీన్ అన్

డిశంబరు 19 వ తేదీ ఉదయం కలకత్తాలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి టి. పి. ముఖర్జీ అనే ఆయన చటర్జీ అనే స్నేహితునితో షికారుకు వెళ్ళి తిరిగి వస్తుండగా నలుగురు యువకులు వారి మీదకు లంఘించి, చటర్జీని క్రిందపడేసి, ముఖర్జీగారిని కత్తితో పొడిచారట. పక్క చెరువులో ఈత కొడుతున్న కుర్రాళ్ళు యీ దృశ్యాన్ని చూసి గమ్మున సహాయానికి వచ్చేసరికి వారు పారిపోయారట. ఆయనకు దైవికంగా ప్రమాదకరమైన గాయాలు తగల లేదట. శ్రీ ముఖర్జీ— ఇటీవల బారాసత్‌లో జరిగిన హత్యల వివరాలను పరిశీలించడానికి నియమించబడ్డారట. స్కాటిష్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ భట్టాచార్య అనే ఆయనను కాలేజీలోని ఆయన గదిలో ఎవరో పొడిచి పారిపోయారట. కలకత్తా రబ్బరు ఫ్యాక్టరీలో పనిచేసే శంకర్ ఠాకూర్ అనే ఆయన శవం వార్డ్ కలకత్తాలో దొరికిందట. హావ్‌రాజిల్లాకు చెందిన బావిలో నక్సలైటులు పోలీసులను బాంబులతోనూ, గొడ్డళ్ళతోనూ ఎదుర్కొన్నారట. పోలీసులు కాపలా కాస్తున్న, దొంకు సమీపంలో వున్న ఒక ఇంటి యజమానిని ఎవరో పొడిచి పారిపోయారట. 800 మంది గుమిగూడి, మావో పాటలుపాడుతూ మిడ్నపూరు జైలు భవనం మీద 16 వ తేదీ రాత్రి ఎర్రజండాను పాతించారట. అదే తేదీ మధ్యాహ్నం దండం వద్ద ఒక రేషనుషాపు యజమానిని ఎవరో పొడిచి చంపేశారట. మిర్జాపూర్‌లో అదే తేదీ రాత్రి యస్. కె. ఘోష్ అనే ఆయన్ను ఆయన నివాసం లోనే చంపేశారట. ●

అవీ.. ఇవీ:

ఆంధ్రపత్రిక [వారపత్రిక] దీపావళి కథానికలలో బహుమతినందుకొన్న జంషెడ్‌పూర్ రచయిత్రి శ్రీమతి అన్నంరాజు సుగుణమణిగారికి [అరవింద] తత్సందర్భంగా 1—11—70 న ఆంధ్ర రాష్ట్రావతరణ రోజున జంషెడ్‌పూర్‌లోని ఆంధ్ర మహిళా సమితి, చలన సమితి, ఆంధ్ర విజ్ఞానసమితి కలసి అభినందన సమావేశాన్ని జరిపి ఆమెకు అమూల్యములగు గ్రంథములను బహూకరించారు

[బి. వి.

*　　*　　*

రాజమండ్రిలోని సాంస్కృతిక కళాసంస్థ 'కళా దర్బారు' అధ్యక్షురాలు శ్రీమతి లంగిరాల సత్యలక్ష్మి దేవి, కార్యదర్శి లోలుగు అప్పారావుగార్ల దక్షతలో నిర్వహణలో— తమ ద్వితీయ వార్షిక నృత్య-నాటక్య— సంగీత పోటీలు నిర్వహించారు.

*　　*　　*

బినాస్‌పూర్ ఆంధ్ర సమాజం [రిజిస్టర్డ్] వారి ఆధ్వర్యమున ఇటీవల తెలుగు నాటికల పోటీలు జరిగాయి. ●

వైట్ హౌస్ దయ్యాల ఉదంతం:

లింకన్ రాత్రిళ్ళు నడిచేవాడా?

1600 సం॥ ప్రాంతంలో పెన్సిల్వేనియా అవెన్యూగా చెప్పబడే వైట్‌హౌస్ దెయ్యాలచే వేటాడబడ్డది. కాని, ఈ దెయ్యాలలో అధిక భాగం ఎవరికీ అపకారం చేసేవికావు. రూజ్‌వెల్టు హయాములో ఒకసారి ఒక ప్రముఖ్య అతిధి 'ఒక దెయ్యం తన బెడ్‌ని మంటల్లో పడేసిందని' ఆరోపించారు. మరొక అతిధి దెయ్యాన్ని కలుసుకున్నాక తన సామానంతా సర్దేసుకుని వెళ్ళిపోతూ 'ఇక జన్మలో ఎప్పుడూ ఈ గదిలో మళ్ళీ పడుకోను' అన్నారు.

డాలీ మాడిసన్, అబిగెయిల్ ఆడమ్స్, గ్రోవర్ క్లీవ్‌లాండ్— ఇవి ఆ భవనంలో ఎక్కువగా తిరుగాడే ఆడదెయ్యాలు. మగ దెయ్యాల్లో ఆండ్రూ జాక్సన్, అందరికీ పరిచయం ఉండి — మెల్లిగా చప్పుడు కాకుండా వచ్చే దెయ్యం — అబ్రహాం లింకన్ (ది).

వైట్ హౌస్‌లో 1600 సం. లో 30 ఏళ్ళపాటు పనిచేసిన మెయిడ్ విలియమ్ రోబర్ట్స్ పార్క్స్ ఇలా చెప్పారు: 'ఎఫ్. డి. ఆర్. పరిపాలనా కాలంలో ఒక రోజు— నేను రోజంతా పనిచేస్తున్నాను. తలుపుకి కుడి పక్కకి వస్తున్నట్టు అడుగుల చప్పుడు వినిపిస్తూ వుండేవి. నేను తలుపువేపు చూసి పుడు ఎవరూ కనబడే వారుకాదు. ఒక గంట తర్వాత నేను మూడో ఫ్లోర్‌లోకి వెళ్ళి ఆ భవనంలో పని చేసేవాణ్ణి పట్టుకుని అడిగాను. లింకన్ రూమ్ లోపలికి రాకుండా ఫ్లోర్‌లో అటూ ఇటూ ఎందుకు తిరుగుతున్నావు' అని... దాని కతను 'నేను ఇప్పుడే డ్యూటీలోకి వచ్చాను మీరు విన్న అడుగుల చప్పుడు అబ్రహాం లింకన్‌ది' అన్నాడు.'

స్టేట్ గెస్టుగా హాలండ్‌రాణి విల్హెల్మినా వైట్‌హవుస్‌లో ఉన్నప్పుడు, పడక గది తలుపు తట్టిన చప్పుడు విని తలుపు తీసి చూసింది ఎదురుగా లింకన్ దెయ్యం నిలబడి వుంది. దెయ్యాల మీద భూతాలమీదను ఎంతో నమ్మకం వుంది హాలండ్ రాణికి. అంచేత ఆవిడకు ఇదేమీ వింతగానూ, అసాధారణంగానూ కనిపించలేదు. కాని, ఆ మర్నాడు రూజ్‌వెల్టులతో మాపులాలు చెప్పారామె. అయినా ఆశ్చర్యపోలేదు. ఎందుకంటే అయన భార్య ఎలియనార్ అనేకసార్లు లింకన్‌ని చూసినట్టు చెప్పుకున్నారు.

లింకన్‌కి దెయ్యాల మీద నమ్మకం వుండేది. అయన హత్య చేయబడటానికి కొద్దిరోజుల ముందు—తన చావు గురించి హెచ్చరిక చేయబడినట్టు లింకన్ ఒప్పుకున్నారు 'ఒకరోజు రాత్రి—ఎవరో వెక్కి వెక్కి ఏడుస్తున్న ధ్వనులు వినిపిస్తున్నాయి పక్క మీదనుంచి లేచి కిందకి అంతస్థుకు దిగి, తూర్పువేపు గదిలో అడుగు పెట్టాను. అక్కడ నేను ఒక ఉద్బ్రమమైన ఆశ్చర్యాన్ని ఎదుర్కొన్నాను. నా ఎదురుగా ఒక శవానికి దహన సంస్కారాలు జరుగుతున్నాయి. దాని చుట్టూ సైనికులు గార్డుల్లా ఉన్నారు. విపరీతమైన జన సమూహం కూడా అక్కడ వున్నారు. మొహం కప్పబడిన ఆ శవం మీద పడి రోదిస్తున్నారు కొందరు. 'వైట్‌హవుస్‌లో చచ్చిపోయింది ఎవరు?' అని సైనికుణ్ణి అడిగాను గట్టిగా. అందులో ఒకడు 'ప్రెసిడెంట్. హత్యచేయబడ్డారు' అన్నాడు' అని చెప్పారు అబ్రహాం లింకన్. ఆ రకంగా ఆయన చావు గురించి హెచ్చరించబడ్డారు.

ఈ దెయ్యాలను జ్ఞానదృష్టి ద్వారా చూడగలిగే జేన్‌డిక్సన్ ఈ వైట్‌హౌస్‌లో ఎన్నో, ఎందర్నో చూసుగొన్నారు. జాన్. ఎఫ్. కెనెడీ హత్యను కూడా ఈమె ముందే చెప్పగలిగారు. 1956 లో 'పెరేడ్' మాగజీన్‌లో 1960 లో ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ హత్య చేయబడతారని పేర్కొన్నారామె.

1963 నవంబరులో ఆ విషాద దినానికి కొన్నిరోజుల ముందు— జేన్ హఠాత్తుగా తన స్నేహితులకు చెప్పారు 'వైట్‌హౌస్‌నుంచి అయన శవం రావటం చూస్తున్నాను' అని...హంతకుని పేరు కూడా ఆమె చూచాయగా చెప్పారు. 'అతని పేరు అయిదు లేక ఆరు అక్షరాలలో వుంటుంది రెండో అక్షరం ఖచ్చితంగా 'యస్' మొదటి అక్షరం 'ఓ' లాగా వుంటుంది. ఆఖరి అక్షరం చిన్న మలుపుతో పూర్తి అయి తిన్నగా పైకి వెళ్తుంది' అని హంతకుని పేరును సూచించారు జేన్‌డిక్సన్. ఆమె చెప్పిన వర్ణన 'ఆస్వాల్డ్' పేరుకు సరిపోతుంది.

(ఫో వ. షి) ●

లేఖావాణి

శీర్షికకి

జయలలిత

సమాధానాలు

త్వరలో ప్రారంభం!

ప్రశ్నోత్తరం

...కె. రామలక్ష్మి...

ఎస్. ఆర్. ఆర్, విశాఖపట్నం

కవిత్వ మొక పేరని దాహం ఎం కామెంట్?

అందుకే నెయ్యి పోస్తున్నారు— దాహం తీర్చుకోవాలి. కవిత్వం పోయి దాహమే మిగిలిపోతూంది.

ఎస్. బి. వి. ఎల్, సీతానగరం

ఒక వ్యక్తిలో మంచి చెడూ రెండు కలిసి ఉంటాయి. ఆ వ్యక్తిలోని మంచిని తీసుకుని చెడును విస్మరించి వారిని సన్మార్గంలో ఉంచలేమా?

ఇంకా సన్మార్గం ఏమిటి? మంచినే గ్రహించి నప్పుడు వాడింక మంచివాడేగా?!

డి. ఆర్. ఆర్, బొరివంక

అత్యాశకు అంతం ఏమిటి?

నిరాశ!

ఎస్. యు. ఆర్, కంచికచర్ల

జీవితాన్ని తీర్చిదిద్దుకోడానికి, పిల్లల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి దీక్ష కావాలా!

అక్కరలేదు ఓపికా, దీక్ష అనవసరం. వింటున్నారా? పిల్లల్ని పెంచి పోషించి, తిండి పెట్టడం లాంటి నామమాత్రంతో పాటు ప్రతిస్త్రీకి వస్తుంది. ఇక మంచి పౌరులను చేయడం అన్న ఆశ వదులుకోవాలి తల్లులు. పెద్దయాక వాళ్ల రాత ఎలా ఉంటే అలా అవుతారు. ఎక్స్ట్రెమిస్టులవచ్చు, పాత కాంగ్రెసు కావచ్చు, నవాకోటి పార్టీలో వ్యవస్థాపక నాయకుడు కావచ్చు. ఏమంటావు?

డి. వి. ఎల్. ఎన్, ద్వారకా తిరుమల

రామలక్ష్మి గారూ, ఇరవై పైసలు చెప్పింది ప్రేమించా ఉత్తరాలు ఎందుకు రాస్తున్నారు?

ఆ ఇరవై పైసలకి ఏ కూరా నారా రాదు కనుక, ఇరవై పైసలు సూసి గోకకి ప్రేమాయలు ప్రారంభించలేం కనుక. ఇరవై పైసా కావచ్చుగాని ఏ పని జరుగదు కనుక, [illegible] అందమూ?!

జి. సి. హెచ్, మద్రాసు

1—11—70న జరిగిన ఒక సభలో మీ ఉపన్యాసం బాగుంది. కృతజ్ఞతలు. కాని ఆదేరోజు ఒక విద్యార్థి స్త్రీ గురించి రాసిన కవితపై మీ అభిప్రాయం దయచేసి తెలుపగలరు.

[illegible] అది. సిద్ధమాతలన్నీ నాయుడే అవుతున్న ఈ రోజుల్లో, చేతాన్ని మన్నించవచ్చు! అయినా [illegible] ప్రచారానికి, క్రిడీ హీనమైన ఎన్నో ప్రకా[illegible] విడిచా [illegible] మొదలైనవి కాంటున్నారు. వాళ్ల సంపదని, మేం ఏం చేయ [illegible] తున్నాం? అలాగే ఆ పనిని... వదిలేయండి...

పి. బి. హెచ్. ఆర్, నల్లగచ్చి

నాకు కావలసినది మనిషి చర్మం గాని వ్యక్తిత్వం కాదంటావు

అక్కడికా చర్మాలు ఆ మనిషి వ్యక్తిత్వాన్ని చాటి నట్టు!!

పి. వి. ఆర్, రాజాం

స్త్రీ మానసిక ప్రేమించిన పురుషుని, అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తకా, ఎవరికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది?

మన ఆడవారి కలా అన్నా కావాలి. ఇవ్వా కావాలి అంటే కుదరదు చిట్టి తల్లీ. పెళ్లి చేసుకున్న వాణ్ణి ప్రేమించ కూడదని కాదా ఎక్కడా రూల్సేమీ లేదు. అందువేల పిచ్చి ఆలోచనలకి స్వస్తి చెప్పు.

వి. వి. ఆర్, సికింద్రాబాదు

విజయాన్ని సాధించాలంటే బుద్ధిబలము కండబలము—వీటిలో ఏది గొప్పది?

సాధించ దలచుకున్న విజయాన్ని పట్టి వుంటుంది. బలం అనవసరం— చూడు— ఎదిస్తతో చేసవ్యాలనుకో బుద్ధిబలం ప్రధానం, ఎవరి సేనా తన్నాలనుకో కండబలం ప్రధానం— తెలిసిందా చిట్టితమ్ముడూ— రెండో సంవత్సరంలో ఏమిటివాడి ఈ లాబలాలు కూడా గుర్తించాలోయ్. మరచిపోయే [illegible]!

ప్రకాష్, బరంపురం

...గాని మీరూ లోచించండి. ఆంధ్ర దేశంలో ఉండే తెలుగు ప్రజలకి తమ దేశంపట్ల, భాషపట్ల, తోటి ప్రజపట్ల ఉండే ప్రేమాభిమానాలకన్నా ప్రవాసాంధ్రులకే ఎక్కువగా ఉంటాయంటాను.

అక్షరాల నిజం బ్రదర్. తెలుగువాడు తెలుగు వాటి పొలిమేరదాటితే తప్ప తన నాటిమళ్ళ గౌరవాలు పొందలేడు. పక్కాక మరి [illegible] మొదలైనవి

సి. ఎస్. ఆర్, రాజమండ్రి

...వారి అనుమతికి ప్రాయుదానికి చిరునామా.

[రాజమండ్రిలో ఉంటూ [illegible] చిరునామా [illegible] [illegible] విజయవాడ అని రాస్తే [illegible] [illegible]

కె. ఎమ్. ఆర్, రాంచి

పత్రికలు ఎప్పుడూ చదవని వాడి కన్నా అసలు ఏమీ చదవనివాడు మేలంటారు. ఇది నిజమా?

ఎవరంటారు? [illegible] చదవనివాడు [illegible] పడి ఉండడు.

పి. ఎస్. ఎస్, శ్రీకాకుళం

జగతిలో [illegible] ఏమిటి?

ఉచిత సలహా.

తిండికోసం బతుకుతావా? బతకడం కోసం తింటావా?

[illegible] జ్ఞానులు, విజ్ఞానులు [illegible] తింటారు.

డి. వి. ఆర్, విశాఖపట్నం

నా తల్లి తండ్రులు [illegible] విషయాలు మీద 'నీవు [illegible] వెర్రి పద్మ మ్మ[illegible]' అంటారు. కాని నా మనసు దానికి ఒప్పుకోదు. ఎందుచేత?

పెద్దవాళ్లు అప్పుడప్పుడు [illegible] ఈ కాలపు కుర్రవాళ్ళం కదా? [illegible] [illegible] కావడినిస్తూంది!

ఆర్. ఏ, తిరుపతి

మూర్ఖుల సరసన [illegible] పక్షికి [illegible] చేస్తున్న దానిని తానే [illegible] పోదాననె సమరి[illegible]చే...

మీకు కోపంతో [illegible] ప్రబలే. కాలేజీల్లో [illegible] తున్నవాళ్ళు [illegible] చదువుతూ [illegible] అనంతపుర్తికి [illegible] వాలనుకుంటారు. ఆడి [illegible] నవాప్ప ఖుకులు [illegible] చేస్తారు. తప్పదు. మన యువకులకి [illegible] ఒంటి పిల్లగా ఆలోచించరు. ప్రవర్తించరు.

'నేను జోస్యం చెప్తాను...' -వాణిశ్రీ

'హలో వాణిశ్రీగారూ, ఏమిటి విశే షాలు!' అడిగాను

'ఏమిటి ఉన్నాయండీ మీరే చెప్పాలి!' అంటూ నవ్వి '...నేను రేపు 'మరక్కాణం'డి. యల్. గారి పిక్చర్‌కి అవుట్ డోర్ వెళ్తున్నాను!' అన్నది.

'మరక్కాణం ఎక్కడుంది?'

'మరక్కాణం తెలీదూ, 'మెక్కన్నాస్ గోల్డ్' తీశారే అక్కడ.'

'తమిళనాడులోని పేరులా ఉందది. 'మెక్కన్నాస్ గోల్డ్' సినిమా అక్కడ తీశారా?' ఆశ్చర్యంతో అడిగాను.

ఆమె చిలిపిగా నవ్వుతూ 'చెప్పేది వినరేం? 'మెక్కన్నాస్ గోల్డ్‌లో' కనిపించే ప్రదేశాల్లాంటివి అక్కడ ఉన్నాయట! ఇంతకీ మరక్కాణం ఎక్కడుందని కదూ మీరడిగింది? ... పాండిచ్చేరి దగ్గర ఉంది.' అన్నది.

వాణిశ్రీ భలే అల్లరి చేస్తుంది. ఆమె ఉన్నచోట సందడి ఉంటుంది. తను నవ్వుతూ చుట్టూవున్న వారిని నవ్విస్తూ ఉంటుంది, అల్లరి పట్టిస్తుంది.

హేపీ మూడ్‌లో ఉంటేనే...

ఇదంతా ఆర్. ఆర్. పిక్చర్స్ సెట్లో. ఆ సెట్లో నాగయ్యగారు జమునా కూడ ఉన్నారు. ప్రెస్ ఫోటోగ్రాఫరు ఫోటోల కోసం వస్తే—జమున ఫ్లోర్ బయటకు వెళ్ళారు. ఎవరో ఒక అరవాయన —నాగయ్యగారితో జ్యోతిషం గురించి కాబోలు రాహువు, కేతువు అంటున్నాడు. అది విని వాణిశ్రీ 'నేను జోస్యం చెపుతాను' అంది

'అయితే చెప్పండి చూద్దాం!' అంటూ కుడిచేతిని ముందుకు చాచాను.

'ఇప్పుడు కాదు. నేను హేపీ మూడ్‌లో ఉన్నప్పుడు చెపుతాను' అన్నది అప్పుడామె విషాదదృశ్యాలలో నటించి వచ్చింది గనుక చెప్పలేకపోవడం సహజం, అయితే ఆమెకు నిజంగా వచ్చునో లేక అల్లరి పట్టించడానికే అంటున్నదో అర్థం కాక 'మీకు నిజంగా జ్యోతిషం వచ్చా?' అడిగాను.

'నిజం! తెలుసు నాకు పుస్తకాలు చదివి నేర్చుకున్నాను.' అందామె సీరియస్‌గా.

పెద్దవాళ్లు - చిన్నవాళ్లకు నమస్కరించకూడదు!

ఇంతలో ఇంకోకాయన ఎవరో బాగా పెద్దవాడు వచ్చి వాణిశ్రీకి నమస్కరించాడు, అది నాగయ్యగారూ, నేమకూడా చూశాం.

'పెద్దవాళ్లు చిన్న వాళ్లకు నమస్కరించకూడదు కదండీ?' అంటూ అడిగిందామె, నాగయ్యగారిని.

'నీలోవున్న 'కళ'ని తద్వారా గౌరవిస్తున్నాడమ్మా ఆయన' అన్నారు.


'ఆ కళ నా ద్వారా పోషింపబడుతున్నది కదండీ. అయినప్పుడు మరి నేను చిన్నదాన్నే కదా!' అడిగింది వాణిశ్రీ.

'అహ, అలాక్కాదమ్మా. కళకు చిన్న పెద్ద తారతమ్యాలు లేవు. కళ కళే. అది ఎవరిదగ్గరున్నా గౌరవింపబడుతుంది' అన్నారు నాగయ్య.

ఇంటర్‌వ్యూ —మోహన్‌కుమార్ ●



నవ్వుతున్న ఇద్దరమ్మాయిల ఫొటో ఆర్. ఆర్. పిక్చర్స్‌వారి సినిమా సెట్టుమీద ప్రభాకర్ తీసినది.



జరిగిన కథ

విశ్వనాధం అమలాపురం బాంక్‌లో గుమాస్తా, అతని భార్య మీనాక్షి పెళ్ళెలు గోవింద. గోవిందకి విష్ణుమూర్తితో వివాహం నిర్ణయించబడుతుంది. విష్ణుమూర్తి హైదరాబాదులో పెద్ద ఎలక్ట్రికల్ యింజనీరు. పెళ్ళిలో కట్నం అంతా యివ్వలేదనే కారణంతో రణరంగంగా మార్చివేస్తారు మగపెళ్ళివారు. విష్ణుమూర్తి మంచితనంవల్ల, పరిస్థితులు సానుకూలపడతాయి. విష్ణుమూర్తి ఎలక్ట్రిక్ స్తంభం మీదనుంచి పడి చనిపోతాడు తరువాత కొన్నాళ్ళకి గోవింద శ్రీకాంత్‌ని ప్రసవిస్తుంది. తర్వాత గోవింద చటర్జీని పెళ్ళిచేసుకుంది. అతనికి ఉమేష్ పుట్టాడు. పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయ్యారు.

14

పదిహేను నిమిషాల్లో రాధిక యింటి ముందు టాక్సీ దిగాడు శ్రీకాంత్. టాక్సీవాడికి డబ్బు యిచ్చి పంపేసి లోపలికి వెడుతూంటే పులిలాంటి అల్సేషియన్ కుక్క తెగ మొరగడం ప్రారంభించింది. తలుపు తెరచుకుని వచ్చిన రాధిక ...త్‌ని చూసి విభ్రాంతిపోయింది. ...న్ యింకా మొరుగుతూనే వుంది. ...వెళ్ళిన ఒకటి వేసి నోరు ...పలికి,రా అవ్వద. ...విడ వెనుకే వెళ్ళాడు.

హాల్లో సోఫాలో కూర్చున్నారు యిద్దరూ. కొంచెం ఆగాక రాధిక నౌకర్ని పిలిచి 'కాఫీపెట్ట'మని పురమాయించింది.

శ్రీకాంత్ వైపుచూస్తూ 'ఒక్కడివే వచ్చావేం ?' అని అడిగింది రాధిక.

శ్రీకాంత్ వ్యర్థంగా నవ్వాడు : 'ఒక్కడనే వున్నప్పుడు ఒక్కడు రాక యెంతమంది వస్తారత్తా.'

'మీ ఆవిడ...?' రాధిక ప్రశ్నార్థకంగా చూసింది.

'నా కసలు పెళ్ళే కాలేదే'

రాధిక నెత్తిన నిశ్శబ్దంగా బాంబులు కురవసాగాయి. అతనివైపు విరసంగా చూడసాగింది. బలవంతంగా నోట్లోంచి మాటలు పెగిలి వస్తూంటే 'యేమిటి శ్రీ నువ్వు అంటున్నది. నాతో వేళాకోళం ఆడేందుకు యింతదూరం వచ్చావా. హేమనళిని యేదీ. గంగపెళ్ళి అయిపోయింది. యింక నీకు అడ్డేమిటి? చెప్పేందుకేం ? ఆ పిల్లనెక్కడ దాచావు?' అని అడిగింది.

శ్రీకాంత్ తను కూర్చున్న సోఫాలోంచి లేచివచ్చి రాధిక పక్కన కూర్చుని ఆవిడ మెడచుట్టూ చేతులు వేసి గుండెల్లోకి దూరిపోయి పసిపిల్లవాడి మాదిరిగా బావురుమన్నాడు: 'నన్నెవరో మోసం చేశారత్తయ్యా. ఆ పిల్లని నే నెప్పుడూ ఆ దృష్టితో చూడలేదు. ఆ పిల్ల నాకు వుత్తరాలు రాసిందిట. అవి ఒక్కటికూడా అందలేదు నాకు. గంగ పెళ్ళి శుభలేఖ మాత్రం వ్రాశాను నేను. రేపు పెళ్ళి అనగా యివాళ అందిందని నాన్నగారు చెప్పారు'

రాధికకి తను వున్న స్థితిలోంచి తేరుకునేందుకు చాలా సేపే పట్టింది: 'అంతా అబద్ధం. నాలుగురోజులు ముందు పంపాను. యిప్పుడు అర్థం అయింది. యిదంతా అన్నయ్యమోసం.'

'అత్తా,' శ్రీకాంత్ విభ్రాంత పోయాడు ఆవిడవైపు చూస్తూ.

'అవును శ్రీ. నీకిచ్చి గంగని పెళ్ళి చేస్తానంటే పెద్ద వుపన్యాసం యిచ్చాడు.' రాధిక అతన్ని కొద్దిగా జరగమని చెప్పి హేమనళిని అతనికి రాసిన వుత్తరాల కట్ట తీసుకువచ్చి ముందు పడేసింది. చటర్జీ జతచేసి రాసిన వుత్తరాన్ని శ్రీకాంత్ చేతికి యిచ్చింది.

శ్రీకాంత్ ఆశ్చర్యంలోంచి తేరుకోలేక పోతున్నాడు, పద్మనాభం 'ఒకవేళ యిదంతా మీ నాన్నగారే చేశారేమో?' అంటే అతనికి తండ్రిమీద అంతటి నింద వేయాలనిపించలేదు. పైగా యెంతో గౌరవంగా మాట్లాడాడు. అతనికి తనమీద వున్న అనురాగాన్ని విప్పిచెప్పాడు. మరి యిప్పుడు?

'నాన్నగారికి నేనంటే దేనికింత పగ?' శ్రీకాంత్‌కి అవగాహన కాలేదు.

'వాడు ఢిల్లీలో ఆ పిల్లని చేసుకు

[illegible] యిక్కడ నా మిత్రుడు [illegible] చెప్పాడు. యిన్నాళ్ళూ మర్చి వాడిమీద చూపిన వాత్సల్యానికి మంచి శాస్తి చేశాడు. ప్రపంచంలో కృతఘ్నులు లేరనుకున్నావు. యింతకు మించి యింకేం సాక్ష్యం కావాలి? యిప్పటికైనా మించిపోయింది లేదు. నీ పిల్ల చదువుకోలేదని గానీ, కురూపి అనిగానీ బెంగపెట్టుకోవలసిన పని లేదు. వాడు యింతపని చేస్తాడని నేను అనుకోలేదు—నీ అన్న బలరాంచటర్జీ.

'అత్తా నాన్నగారు ఆ పిల్లని చేసుకు నేందుకు ఒప్పుకుంటూ చౌదరిగారికి వుత్తరం కూడా రాశారు.'

రాధిక అర్థంలేని నవ్వు నవ్వింది: 'ఉమేష్ పుట్టాక అన్నయ్యకి తన పర తెలిసింది శ్రీ. నువ్వు వట్టి అమాయకుడివి. ఆయన నిన్ను చదివిస్తున్నాడనీ, ప్రేమగా మాట్లాడుతున్నాడనీ పొంగిపోయావు. మనసులో విషం పెట్టుకుని తను నెమ్మది నెమ్మదిగా దాన్ని అమృతం అని చెప్పి నమ్మించి నీ చేత తాగించాడు.

వితంతువు కొడుకువి నువ్వు. నీకు సుఖపడేరాత వుండకూడదు. అదే ఆయన ఆలోచన. యిది స్వతహాగా పుట్టలేదు అతనికి. నిన్ను నూపస్తూ అతన్ని చులకన చేయగానే భరించలేకపోయాడు. ఆ పగ నీమీద తీర్చుకున్నాడు. పిచ్చిదాన్ని నేనెలా నమ్మగలిగాను?' రాధిక కళ్ళు తుడుచుకుంది.

శ్రీకాంత్ వుత్తరాలవైపు చూడసాగాడు. అవి చటర్జీ రాసిన వుత్తరానికి కావలసిన మద్దతు యిస్తున్నాయి. అంతకన్న ఋజు సాక్ష్యాలు అనవసరం కాక మరేమిటి?

'అన్నయ్య కాదు శ్రీ నీకు ద్రోహం చేసింది నేను,' రాధిక అతన్ని గుండెల్లోకి తీసుకుని కన్నీరు కార్చసాగింది.

శ్రీకాంత్ దేనికీ మాట్లాడలేదు. అతను రాధిక బలవంతం చేస్తున్నా మరొక నిమిషం వుండేందుకు ఒప్పుకోలేదు. గుండెల్లో భరించలేని ఆవేదన. కడుపులో అగ్నిహోత్రం ప్రజ్వరిల్లుతున్న తపన కలుగుతోంది శ్రీకాంత్‌కి. తిన్నగా తమ్ముడి దగ్గరకి వచ్చి ఆ రాత్రి వుండి ఉమేష్ బతిమిలాడినా కృష్ణమోహన్ ప్రాధేయపడినా వినిపించుకోకుండా మర్నాడు రైలెక్కాడు.

* * *



హఠాత్తుగా వచ్చిన కొడుకుని చూసి చటర్జీ ఆశ్చర్యపోయాడు. ఆశ్చర్యంలోంచి తేరుకుని 'యిప్పుడు సెలవు యెక్కడిదీ,?' అని ప్రశ్నించాడు.

కొడుకులిద్దరూ వెళ్ళిపోగానే గోవింద అయ్యరు యిమ్మన్నసేవ తోటా మూడిర్ [illegible] సాయంత్రం [illegible] రెండుగూడు గంటలు అక్కడే వుంటుంది. శ్రీకాంత్‌కి ఆ విషయం అరనిండ రాకాడు. అతను యింటికి వచ్చే సమయానికి ఆవిడ లేదు

సూట్‌కేస్‌లో తన బట్టలన్నిటినీ సరుదుకుంటూ తండ్రి మాటకి జవాబు చెప్పలేదు శ్రీకాంత్.

'విన్నేనోయ్. యేమిటిలా హఠాత్తుగా వూడిపడ్డావు?,' అని అడిగాడు.

శ్రీకాంత్ పెద్దగా నవ్వాడు. చటర్జీ యెదుట అంత అసభ్యంగా అతనెన్నడూ ప్రవర్తించలేదు. అతని ఆడిన్ల్లో కనిరే మంటలు అటువంటివి.

'నీకేమైనా మతిపోయిందా శ్రీకాంత్'

'లేదండి పోయిన మతి తిరిగి వచ్చింది' శ్రీకాంత్ బట్టలన్నీ సరుదుకున్నాడు. అతని దగ్గర జీతం డబ్బు పదిహేను వందల రూపాయలున్నాయి

చటర్జీ మొహం ఎర్రబడ్డది. అతనికి యెదురుగా నిలుచుని శ్రీకాంత్ అన్నాడు:


తప్పు

'యిన్నాళ్ళూ పెంచి పెద్దచేశారని యెంతో విశ్వాసంగా వున్నాను మీపట్ల. మీకెప్పుడూ కష్టం కలిగించే పనులు నేను చేయలేదు. కలియుగ [illegible] [illegible] [illegible]

'మీరు యింత నాటకాల ఆడ నాట్ల కుల్లో విష్ణులు కురిపిస్తారని తెలియని అమాయకపు స్థితిలో యిన్నేళ్ళూ పెరిగాను. మీ నిజస్వరూపం బయటపడ్డది. మీకు నేను యేమీ కానప్పుడు నాకు మీరు యేమవుతారు? అనేది అర్థం లేని ప్రశ్న.

'నన్ను అడ్డం వేసుకుని నాతల్లిని పెళ్ళి చేసుకున్నారు. సంఘ సంస్కర్తలు [illegible] వృద్ధురాలవని అనాయకురాలు మిమ్మల్ని నమ్ముకున్నది. కానీ మీరు ఆవిడకున్న కొడుకునైన నన్ను యిం శత్రువుగా భావిస్తారని తెలుసు[illegible] పోయింది.

'నాకెప్పుడో చెప్పారు అడ్వొకేట్ [illegible] వర్తి మీరు [illegible] ఉమేష్ [illegible] వటుగా ఈ మేడ అమ్మకి రాసి యిచ్చా. నేను అప్పట్లో నమ్మలేదు. [illegible] ప్రాణం పెట్టేవాడిని [illegible] తాతగారి ఆవేళ కృతజ్ఞత కోసం [illegible] వెళ్ళగొట్టేవాడిని కాను. [illegible]



[illegible] తన మనిషిని నేను వున్న [illegible] కోరాని వాడినయ్యాను.

'మీ [illegible] శ్రీకాంత్‌కి వున్న [illegible] రూపాయలుమీరు [illegible] నేను వెళ్ళ [illegible] నాకే తెలియనప్పుడు [illegible] ? మీకు నేను [illegible] మరి మీ [illegible] ?

'నాకు మీరు చెప్పే సంజాయిషీ విన [illegible] అప్పిపోతున్న [illegible] అక్కడికి వెళ్ళలేట [illegible] శ్రీకాంత్. నేను [illegible] అమ్మని మీరు భార్యగా [illegible] చూశారో నాకు [illegible] ఆ అనాయకురాల్ని నిలు [illegible] మీరు.'

[illegible] పోల్వి. మిమ్మల్ని [illegible] గుర్తిస్తూండాల్సింది. [illegible] బిడ్డలపైన [illegible] అప్పట్రాల్ [illegible] వుంటాడో [illegible] మీరూ మీ [illegible]

[illegible] మీరు. అమ్మకి [illegible] నాకు తప్పి దగ్గ [illegible] యిచ్చింది,' శ్రీకాంత్ [illegible] క్రమమ్మకు నమస్తే [illegible] తుడుచుకుంటూ కింది [illegible] అందుకున్నాడు [illegible] అయిపోయాక.

[illegible] కాలిపోయాయి [illegible] పోయాక. శ్రీకాంత్ [illegible] ఒక్క వాక్యం [illegible] 'నాన్నగారూ', [illegible] దూరం అయిపోయాడు [illegible] దూరం అయిపోతున్నాడు [illegible], అనేందుకు [illegible] చెప్పడం లేదు. గంగ పెళ్ళి [illegible] చటర్జీ మానసికంగా [illegible] చింతిస్తూ [illegible] పోతున్నాడు. చక్రి [illegible] సమభాగాలుగా [illegible] ప్రపంచానికి వెరచి [illegible] లోకం [illegible] శ్రీకాంత్

[illegible]



పుష్కలమైన పంటలకు ఫాక్టమ్‌ఫాస్

అన్ని రకముల భూములకు, పైర్లకు, అనుకూలమై తన ఆధిక్యతను నిరూపించు కున్న, అద్భుత సంకీర్ణ ఎరువు. దక్షిణ ప్రాంత రాష్ట్రముల రైతులు విరివిగా వాడు ఎరువు. భారత దేశంలో రసాయన ఎరువుల ఉత్పత్తికే పునాది వేసిన బ్రహ్మాండమైన ప్రప్రథమ ఫాక్ట్ ఎరువుల ఫాక్టరీ ప్రతిష్టను చాటే ఎరువు.

వరి పైరుకు శిఫారసు చేయబడ్డ ఎరువుల మోతాదులు. ఎకరాకు కిలోగ్రాములలో

	ఫాక్టమ్‌ఫాస్ 16 : 20	మ్యూరియేట్ ఆఫ్ పొటాష్	యూరియా
వరి :			
(ఎ) అధిక దిగుబడినిచ్చే రకాలు	[illegible]	[illegible]	[illegible]
(బి) దేశవాళీ రకాలు	[illegible]	[illegible]	[illegible]

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కోర్ లిమిటెడ్, ఉద్యోగమండల్ - కేరళ

ఫాక్ట్ కర్షక బంధు

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు: షాపూర్ వాడి, హైదరాబాద్ - 4.

ప్రాంతీయ కార్యాలయాలు- నిజామాబాద్, వరంగల్, కర్నూలు, బెల్లారి.

arles

మీద తిరుక్కున్నాడు. యింతమించి పిచ్చివాడే అయిపోయా. యిప్పుడు చేతులు కాలినాక ఆకులు పట్టుకుని ప్రయోజనం లేదని తెలుసుకుని అంతర్గతంగా శిధిలం అయిపోతున్నాడు.

'ఆగు,' గోవింద గుమ్మంలో నిలుచుని అడ్డంగా శ్రీకాంత్‌ని నిలిపేసింది.

శ్రీకాంత్ సూట్‌కేస్ నేలమీద పడేసి తల్లి కాళ్ళని చుట్టేసి భోరుమన్నాడు: 'నన్ను వెళ్ళనియ్యమ్మా నేను వెళ్ళిపోతాను. నాకు యీ యింట్లో వుండే హక్కు లేదు.'

గోవింద అక్కడే నిలుచుని చటుక్కున పైనా చూసింది: 'ఒక తండ్రికి పుట్టక పోయినా పిల్లల్ని దగ్గరకు తీసి మీరు చూపిస్తున్న ప్రేమకి నేను నా అంతటి అదృష్టవంతురాలు వుండదని అనుకునే దాన్ని. శ్రీకాంత్‌కి మీరు చేసిన అన్యాయానికి భగవంతుడైనా క్షమిస్తాడంటారా?'

'వాడేం చేశాడు? మిమ్మల్ని నన్నే పెళ్ళి చేసుకోమని నిర్బంధించలేదే? పసివాడిగా వున్నప్పుడు మీరు వాడిని చేరదీసి యింత నాటకం ఆడారు. వాడిని అడ్డం

తప్పు

పెట్టుకుని మా అన్నయ్యని దగా చేయడంలో ప్రారంభించి యిప్పుడు అంతం చేశారు.'

'అన్నయ్య నాకు స్వంత అన్నయ్యే అని అతడిని ప్రపంచాన్ని కూడా నమ్మించగలిగాను. అన్నయ్య మామూలు మనిషి కాదు, దేవుడు. అతని తల్లికి మా తండ్రి చేసిన అన్యాయానికి చిహ్నంగా అతడు పుట్టాడు. మా అమ్మే పెంచి పెద్ద చేసింది, తన కొడుకుగా. ఈ సంగతి నాన్న పోయేముందు నాకు చెప్పారు.'

మా అమ్మ పరాయి పిల్లాడిని అంత ప్రేమగా చూసినప్పుడు పురుషుల్లో కూడా వుంటారు అటువంటి వాళ్ళని నేను అనుకుని మీరు చేసుకుంటానంటే నాపట్ల మీరు చూపిస్తున్న ఆదరణకి తట్టుకోలేక యేమైనా అయిపోతానేమో అనుకున్నాను.

'యెంత భ్రమపడ్డాను. స్త్రీలో వ్యామోహం వున్న లాగే యిలా పురుషుడికెక్కడి నుంచి వస్తుంది? ఆ మాత్రం దేనికి లక్ష్యం చేసుకోలేము? ప్రపంచం అను



...ల ఫొటోల ప్రదర్శన ఒకటి జరిగింది. ఈ బొమ్మలోని ... సలీం అనుపమ్ రాళ్ళతో చేసినది. (డాకెన్)

కుంటుంది. యిరవైకీ, పాతికకీ మధ్యన వున్న నేను శారీరక సుఖంకోసమే మీకు లొంగిపోయానని. యెందుకు ఆ విధంగా చేశానో ఆలోచించినా యిప్పుడు నాకు జవాబు దొరకదు.

'ఆయన పోయాక మిమ్మల్ని చేసుకుని ఆయనపట్ల తీరని కృతఘ్నత చూపించాను. ఆయనకి పుట్టిన బిడ్డ బ్రతుకులో తుఫానులు రేపి ఆయన అంతరాత్మకి శాంతి లేకుండా చేసిన పాపిష్టిదాన్నయ్యాను నేను.

'ఉమేష్‌ని మీరు తాత్కాలికంగానే దూరం చేశారనుకున్నాను. కాని వాడిని కూడా నాకు కాకుండా చేశారు. ఆ మాటకి వస్తే పెద్దలం తల్లిదండ్రులం మనం చేసిన పనులు మాత్రం యేం బాగున్నాయి.

'మన శాస్త్రాలు యిటువంటి సందర్భాలు రాకుండా వుండేందుకు పుట్టాయి. పుడుకురకంగా విరుద్ధమైన శాస్త్రం మీదా, ధర్మశాస్త్రం మీదా. అనవసరక పనులు చేసి మనం చూస్తున్న ఫలితాలు యెంత వికృతంగా వికటాట్టహాసం చేస్తూ అనుభవంలోకి వచ్చాయి. యెంత పరితపిస్తే మాత్రం యేమిటి లాభం?

'నాకు యిప్పుడు కొడుకులు రెండు కళ్ళు అనుకునే దాన్ని. ఒక కంట్లో స్వైరం మరో కంట్లో మీరు పొడిచారని భ్రమపడ్డాను. యిన్నాళ్ళూ నాకు హృదయం అంటుంది. నేను గుడ్డిదాన్ని కాలేదు.

'శ్రీకాంత్ వెళ్ళిపోతున్నాడు. వాడిని ఒంటరిగా ప్రపంచంలోకి తరిమివేసేంత గొడ్రాలిని కాను నేను. ధర్మంగా మీ పట్ల నేను నా ధర్మాన్ని యిన్నాళ్ళూ నెరవేర్చాననే తృప్తి నాకు వుంది.

'పోగా యిప్పుడు'... గోవింద ఆయాసంగా రొప్పుతూ అతనివైపు చూసి తిరిగి ప్రారంభించింది:

'నేను చచ్చిపోయాక ఆయన్ని యెలాగూ కలుసుకోవాలి. 'నా బిడ్డని యెంత నిర్దయగా చూశావు గోవిందా. అనాదివి కదా నీకు తెలియని కర్తవ్యాన్ని యెలా నిర్వర్తించాలో,' అని దీనంగా అడుగుతారు.'

'నేను చేసింది తప్పే అని ముందు ఆయనకి తెలియచేసి...యిప్పుడు,' గోవింద యేడుస్తూ అంది.

"నా కర్తవ్యం తెలిసింది నాకు. మీ బిడ్డ వుమేష్. వాడిని చేరదీసినా దూరం చేసుకున్నా అది మీ ఇష్టం. నేను వాడిని కలుసుకున్నా మీకు తెలియాలనే నియమం లేదు. నేను వెళుతున్నాను.'

చటర్జీ ఒక్కసారి కుర్చీలోంచి యెగిరి పడ్డాడు. 'గోవిందా, నేను మూర్ఖుడిని. చవటని. చేతకాని వాడిని. ధైర్యం లేని పిరికిపందని. నన్ను నువ్వు వదిలేస్తావా,' గోవింద భుజం చుట్టూ చేయివేసి ఆవిడ కళ్లల్లోకి చూస్తూ అడిగాడు.

గోవింద అతని చేతుల్ని నెమ్మదిగా విడిపించుకుంది: 'పద శ్రీకాంత్' అన్నది కొడుకు వైపు చూస్తూ. చటర్జీ నిలబడి పోయాడు. గోవింద వొంగుని అతనికి నమస్కరించి కొడుకు వెనుకే కట్టుబట్టలతో బయలుదేరింది. గోవింద నిశ్శబ్ద అగ్నిపర్వతంలా, యిన్నాళ్లూ వుండి యిప్పుడు అకస్మాత్తుగా ఒక్కసారి బ్రద్దలైందని, చటర్జీ అనుకున్నాడు.

శ్రీకాంత్ యేదో చెప్పబోతున్నవాడిలా 'అమ్మా', అన్నాడు.

'నీకు నేను బరువు కాను. ఒకవేళ... అయినా యిది నా ఆజ్ఞ. శ్రీకాంత్ పద,' అన్నది.

శ్రీకాంత్ మాట్లాడలేదు. తల్లి పక్కనే నడుస్తూ మెట్లు దిగాడు.

చటర్జీ శిలవలె నిలుచుండిపోయాడు.

రైలు కదులుతూంటే ఆ సమయానికే చటర్జీ ఆగమేఘాలమీద కదులుతూ వచ్చాడు.

'శ్రీకాంత్! గోవిందా!!' అని అతను కంపార్టుమెంట్లు దగ్గర నిలుచుని లోపలికి తొంగిచూస్తూ వెతికే లోపల రైలు కదిలింది. అతనింకా పిచ్చివాడిలా 'శ్రీకాంత్ గోవిందా!!' అని పిలుస్తూంటే అతని కేకలు రైలు కూతలోనూ, శబ్దంలోనూ కలిసిపోయాయి.

మరి రెండు రోజులకి శ్రీకాంత్‌కి ఆస్తి అంతా రాసి స్వర్గస్థుడైన వృద్ధుడి తాలూకు లాయరు పంపిన వుత్తరం, రిజిస్టరు పోస్టులో వచ్చిన దస్తావేజులూ చూసి చట్టర్జీ వున్మాదుడు అయి పోయాడు. యింతమించు భార్యా పిల్లలూ లేని ఆ యిల్లు కళా హీనంగా వుంది. విష్ణుమూర్తి కనిపించి పగబడి వచ్చినట్లు "మిత్రద్రోహీ" అంటున్నట్లు అది అతనికి. సమాజాన్ని వుద్ధరించాలని, విప్లవం తీసుకురావాలని ముందంజ వేసిన అతడు మానసికంగా యెదగలేక పోయాడు. వరద వెల్లువలాంటి వుడుకు రక్తపు ప్రవాహంలో ఒక విధంగా కొట్టుకు పోయాడు. చేసినపనికి అంతర్గతంగా దుఃఖిస్తూ బాహాటంగా నవ్వు నటిస్తూ యిస్తూ తీయని నరకం అనుభవించి మనశ్శాంతి లేకుండా చేసుకున్నాడు.

శ్రీకాంత్ చిన్నతనంలో ఫ్లిమత్ కారు కొనమనేవాడు. యిప్పుడు అతనికి ఆ కారుకూడా వచ్చింది. రోజూ అతను రైలు కదిలే వేళ్టికి స్టేషన్‌కి వెళ్లి 'శ్రీకాంత్ నా బాబూ. కారు యిదిగో. నీ సంపద నీది. తండ్రినికదా తిట్టినా, కొట్టినా పరాయివాడిని అయిపోతానా నాయనా. చిన్నప్పుడు కొనమన్న కారు యిప్పుడు వచ్చింది. యిది నీకే. గోవిందా నన్ను ఒక్కడినే వదిలి మీరు యిద్దరూ వెళ్లద్దు. నేనూ వస్తాను' అంటాడు. రైలు కూతలో ఆమాటలు యెవరికీ వినిపించవు. స్టేషన్ మాస్టరు, కూలీలూ అతన్ని పరిశీలనగా చూస్తూ 'రోజూ ఈవేళ్టికి యితనిక్కడికి దేనికి వస్తాడు? పిచ్చివాడు కాదుకదా' అనుకుంటారు.

చటర్జీ రైలు వెళ్లిపోయేవరకూ ఆగి 'యివాళ వెళ్లిపోయింది. రేపు తప్పకుండా కలుసుకోవాలి' అని నెమ్మదిగా గొణుక్కుంటూ స్టేషన్‌నుంచి యింటికి వచ్చి కారులో కూర్చుంటాడు. 'ఈకారు రేపు వాడే డ్రైవు చేస్తాడు' అనుకుంటాడు. అతని కళ్లల్లో నీళ్లు నెమ్మదిగా చోటు చేసుకొని కంటినిండా వ్యాపించి తప్పుక రాలిపడ్డాయి చెంపమీద. అతను మలుపు తిరిగి యింటివైపు దారితీస్తాడు.

అప్పుడప్పుడు అతని మిత్రుడు ఉపేంద్రుడు వచ్చిచూసి వెడుతూంటాడు దూరంగా వుండే. అతనికారు ఆగి అతను లోపలికి వెళ్లగానే 'యెన్ని తప్పిదాలు జరిగాయి' అనుకుంటాడు మనసులో, అతనికి గోవిందా చటర్జీల చరిత్ర పూర్తిగా తెలుసును.

కట్న కానుకలు యివ్వడం, విష్ణుమూర్తి పోయాక చటర్జీని చేసుకోవడం, పిల్లలకి తెలియచేయక పోవడం, శ్రీకాంత్ పట్ల చటర్జీ ముందు ఆవిధంగా ప్రవర్తించడం అన్నీ తప్పులుగానే తోస్తాయి అతనికి.

పెద్దలు యేర్పరచిన కట్టుబాట్లు యెంత ఘన్నతమైనవో వాటిని ధిక్కరిస్తే వచ్చే సాధక బాధకాలేమిటో అతనికా క్షణంలో తేలిగా మెదిలి నిట్టూర్పు విడుస్తాడు. ఏటికి యెదురీదిన మనుష్యులందరూ తప్పుత్రోవన పోయినట్లే అనిపిస్తుంది అతనికి.

(అయిపోయింది) ●

మీరు నన్నింత త్వరలో అర్థం చేసుకో గలరని నేననుకోలేదు సుమండీ!!



గురువాయూరు పుణ్యక్షేత్రం

[illegible] ప్రాశస్త్యానికి కేరళ పుట్టినిల్లు. గురువాయూరు పుణ్యక్షేత్రం ఇక్కడిదే! గురువాయూరులోని 'గురువాయూరప్పన్' దేవాలయం పెద్ద పుణ్య స్థలం. దీనినే దక్షిణ ద్వారకగా కూడా పిలుస్తూ వుంటారు.

త్రిచూరుకి పద్దెనిమిది మైళ్ల దూరంలో గురువాయూరు వుంది. కేరళ రాష్ట్రంలో ఏ వైపు నుంచయినా ఈ ప్రాంతానికి బస్సులో వెళ్ల వచ్చు.

ఇంతగా ప్రసిద్ధికెక్కిన గురువాయూరప్పన్ దేవాలయం చాలా చిన్నది. అది ఎప్పటిదో? ఎవరు నిర్మించారో ఎవరికీ తెలియదు... ఆ విషయమై చాలా కథలు వున్నాయి. 'నారాయణీయం'ని రచించిన మేళపత్తూర్ నారాయణ భట్టాద్రి కాలం నుంచి ఈ దేవాలయానికి అనన్యమైన ప్రచారం లభించింది. కొందరు దీనిని పాండ్యరాజుల కాలంలో నిర్మించినట్టుగా చెబుతారు; ఈ ఆలయానికి సంబంధించిన ఐశ్వర్యాలని టిప్పుసుల్తాన్ భరించినట్టు కొందరు చెబుతారు. బ్రిటిషువారు కూడా ఈ దేవాలయానికి కొన్ని వసతులు కూర్చిపెట్టారు.

టిప్పుసుల్తాన్ కాలంలో ఈ దేవాలయంలోని ప్రతిమని ట్రావన్కూరులో భద్రపరిచారు. మళ్ళీ దేశంలో శాంతి భద్రతలు చేకూరగానే యథాస్థానంలో వుంచారు.

గురువాయూరప్పన్ని మహావిష్ణువే కూడా ప్రార్థించినట్టు కొన్ని కథలవల్ల తెలుస్తున్నది. అలాగే బ్రహ్మ, కశ్యప, వసుదేవ, మొదలైనవారు కూడా సేవించినట్టు చెబుతుంటారు. వీరందరి నుంచి వరసగా బృహస్పతికి ఈ విగ్రహం చిక్కింది. దానిని ప్రతిష్ఠించడానికి బృహస్పతి వాయుదేవుని సాయంతో భూమంతా వెదకి వెదకి — ఈ గురువాయూరు తగిన స్థలంగా ఎంచుకుని ఇక్కడ స్థాపించినట్టు కథలున్నాయి. విశ్వకర్మ సహాయంతో దేవాలయం నిర్మించ బడిందట! గురు—వాయుదేవుడు ప్రతిష్ఠించిన దేవాలయం గనక — దీనికి 'గురు—వాయుపురం' అని పేరు వచ్చింది. అదే గురూవాయూరుగా మారిపోయింది.

మన దక్షిణాది దేవాలయాల్లో లాగే ఈ దేవాలయానికి పెద్ద ఆర్భాటాలు కనిపించవు. చాలా నిరాడంబరంగా చిన్నదిగా వుంటుంది ప్రధాన విగ్రహం కృష్ణ విగ్రహం కాక, గణపతి, దుర్గా విగ్రహాలు మాత్రమే ఇక్కడ కనిపిస్తాయి. పెద్ద పెద్ద ప్రాకారాలు లేవు. ఘనమైన గోపురాలూ వుండవు.

కృష్ణ విగ్రహం నాలుగు చేతులతో శంఖు, చక్ర, గదా, పద్మాలతో విలసిల్లుతూ వుంటుంది. కృష్ణావతార సమయంలో వసుదేవునికి కనిపించిన రూపం ఇదే నని ప్రతీతి. ఉద్ధవుడికి భగవద్గీతను ఉపదేశించిన రూపం కూడా ఇదేనని కొందరు అంటారు. 'పాతాళ అంజనం'తో నిర్మించబడిన విగ్రహంగా దీనిని పేర్కొంటూ



గురువాయూరప్పన్

వుంటారు.

నారాయణీయంలో చెప్పినట్టుగా ఈ దేవాలయానికి చెందిన వదస్సు చాలా పవిత్రమైనది. ధ్వజస్తంభం దగ్గరగాని, దీపస్తంభం దగ్గరగాని నిలబడి తటాకంలోకి చూస్తే పూర్తి దేవాలయ ప్రతిరూపం కనిపించే విధంగా దీనిని నిర్మించారు. ఉత్తరాయణ దక్షిణాయన కాలంలో ఉదయ సూర్యుని కిరణాలు విగ్రహం మీద పడుతూ వుంటాయి.

పూజలు పునస్కారాలు చాలా నిష్ఠగా జరుగుతుంటాయి. షర్టు, పాంటూ ధరించి లోపలికి వెళ్ళకూడదు, తడి గుడ్డలో లోపలికి వెళ్ళాలి. ధోవతి అంగవస్త్రాలు మాత్రమే ధరించాలి. అంగప్రదక్షిణం అనే పేరుమీద భక్తులు ఆలయ ప్రాంగణంలో దొర్లుతూ దేవుణ్ణి సేవిస్తుంటారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి దైవ దర్శనం ఆరంభమవుతుంది. సాయంత్రం ఎనిమిదన్నరకి ముగిస్తారు.

విష్ణు సహస్రనామం, నారాయణీయం, అష్టపది దైవారాధనలో చదువుతారు.

గురు, వాయుదేవులకి బలివ్వడానికి ఒక ప్రత్యేకమైన 'బలికల్లు' కూడా ఇక్కడ వుంది. ఇది మరే యితర ఆలయాల్లోనూ కనిపించదు.

ఇక్కడ మరో చీకటి ద్వారం వుంది. అన్నివైపులా మూసివున్న చీకటి గుహ వంటిది ఇది. ఇంతవరకూ ఎవరూ లోపలికి వెళ్ళడానికి సాహసించలేక పోయారు!

మొక్కుబడులు 'తులాభారం' రూపంలో చెల్లిస్తూ వుంటారు. తమ పిల్లల బరువులో దేవునికి కానుకలు సమర్పిస్తూ వుంటారు. ఈ కానుకలు రూపాయి నుంచి రెండువేల రూపాయల వెల వరకూ ఇక్కడ ఖరీదుకు దొరుకుతాయి.

అభిషేకానికి ఉపయోగించే మవ్వుల నూనె అన్నిరకాల చర్మ రోగాలనీ కుదుర్చుతుందట!


ప్రతివారం లెక్కలేనన్ని వివాహాలు ఇక్కడ జరుగుతుంటాయి ఇక్కడి పురోహితులు నిష్ఠగా బ్రహ్మచర్యాన్ని పాటి

పేరు.

కృష్ణజయంతి, ఏకాదశి, మొదలైన ముఖ్యమైన పర్వదినాలు ఏప్రిల్, మే

[illegible] దేవా లయం బాగా ప్రసిద్ధి గాంచింది. ●

ఫోటో, వ్యాసం: ఎస్. రామకృష్ణ



ఫలించని ప్రేమ అను కథారాజము

'అరణి'

మెడికల్ కాలేజీలో జేరిన ముప్పై మూడు రోజులకు, అనగా క్లాసులు మొదలుపెట్టిన మూడో రోజున, లేక రామారావు క్లాసుకు వెళ్లిన మొదటి రోజున, అతనికి ఫడన్‌గా జ్ఞానోదయం అయింది. (అప్పుడు రామారావు అమాయకుడు. నోట్లో వేలుపెట్టినా కొరకడని వళ్ల రు మిక్కిలి మెచ్చుకునేవాడు) ఆ [illegible] 'వు సదరు జ్ఞానోదయం (భామో [illegible] ప్రేమోదయం) పొంది, పిదప [illegible] గో [illegible] చాలా సార్లు పడి, [illegible] భవం సంపాదించిన [illegible] ప్రేమారావుగా [illegible] డు. ప్రేమారావు [illegible] ర్యాంతర్యామి. అప్పు రావు జీవితం అప్పుల కంకితమైనట్లే ప్రేమారావు జీవితాన్ని ప్రేమకు అంకితం చేసాడు. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ అతను ప్రేమిస్తూనే ఉంటాడు. పడుకున్న తర్వాత అతను కలల్లో ప్రేమిస్తాడు. ప్రేమే జీవితం. ప్రేమే ప్రపంచం. అంతా ప్రేమమయం, అన్న సూత్రాని కాధారం అతని జీవితం.

ఈనాడు కాలేజీలో ఎవరైనా ఎవరినైనా ప్రేమించదలిస్తే తక్షణం ప్రేమారావు అనుమతి పొందాలి. తన కేసు ఆయనకు విన్నవించుకుని, తగిన ముడుపు చెల్లించి, పిదప ప్రేమారావు ఆశీస్సులు అందుకుని అప్పుడు కార్యరంగంలోకి ప్రవేశించాలి. ఆ ఆశీస్సుల ఫలమేమో గాని ఇప్పటికి పాతిక ప్రేమవివాహాలు జరిగినయ్ ఆ చేతులమీద. కాని, ప్రేమారావు ప్రేమ ఎన్నడూ ఫలించదు. ఫలించకూడదు కూడాను. అతని ప్రేమల్లో ఏ ఒక్కటైనా ఫలించి అతని పెళ్లి జరిగితే, ప్రేమించడానికి అతనికింక అవకాశం ఉండదు. కనుక ఇతరుల ప్రేమలు ఫలింప జెయ్యడానికే అన్నట్టు అతని ప్రేమ లెప్పుడూ ఫలించలేదు. అందుకతనెప్పుడూ బాధపడలేదు కూడాను. 'అంతా మన్మథేచ్ఛ' అంటాడు.

అలాడు బుద్ధిమంతుడైన రామారావు, ఇలనాటి ప్రేమారావుగా ఎట్లా మారెను అన్నది మిక్కిలి క్లిష్టసమస్య. దానికి జవాబు తెల్పుకోవాలంటే ప్రేమా

రావు (ప్రేమకథలన్నీ వినాలి: "షెర్లాక్ హోమ్సు అనుభవాలు డాక్టర్ వాట్సన్ చెప్పినట్లే, రామారావు ఉరఫ్ ప్రేమా రావు ప్రేమలు నే చెబుతాను. రామారావు మొదటి ప్రేమ గురించి వినేముందు అతని బాల్యజీవితం గురించి తెల్సుకోవడం చాలాముఖ్యం. ఆడపిల్లలకీ, మొగపిల్లలకీ తేడా తెలిని వయస్సంతా అమ్మాయిల స్కూల్లో చదువుకున్నాడు రామారావు. తీరా ఆ తేడా తెలిసే వయసొచ్చేటప్పటికి, అతన్ని కేవలం అబ్బాయిల మార్కు స్కూల్లో చేర్పేసారు వాళ్ళ నాన్నగారు. సదరు కాన్వెంట్ స్కూలు ఆడపురుగుల కలితంగా వో దీకారణ్యంలో ఉండడంవల్ల, ఆడపిల్లల విషయం మర్చిపోయి ఏం చెయ్యాలో తోచక చదవడం మొదలెట్టాడు రామారావు. ఆ చదవడం చదవడం ఆపకుండా యూనివర్శిటీకి ఫస్టొచ్చేసి, రికమండేషన్ లేకుండా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించేసి, విశాఖపట్నం బండెక్కేసాడు. అవ్విధంగా బుద్ధిమంతుడైన రామారావు, మొదటిరోజున క్లాసుకెళ్లి పదమూడు మెట్లెక్కి భోజరాజు సింహాసనంలా ఉన్న ఆఖరు బెంచీలో ఆఖరు సీట్లో కూర్చున్నాడు. కూర్చుని క్లాసునొకసారి తిలకించాడు. ఒక్కసారి కళ్ళు మిరుమిట్లు గొలిపాయ్. తక్షణం భామోదయం అయిందతనికి. కళ్ళముందు సుమారు యాభైమంది అమ్మాయిలు రకరకాల రంగుల్లో మెరిసిపోతున్నారు.

ఆ విధంగా భామోదయం అయిన తక్షణం రామారావుకి వాళ్ల నాన్నమీద కొండంత కోపంకూడా కల్గింది. ఇన్నాళ్ళూ ఇన్నేళ్ళూ తాను పోగొట్టుకున్న అనుభవం తల్చుకుంటే చచ్చేంత ఏడుపొచ్చింది. ఆ ఏడుపూ, కోపం మిళితం చేసి అతను ఆక్షణమే కో ఎడ్యుకేషన్ యొక్క అవసరాన్నిగూర్చి ఒక వ్యాసం కూడా వ్రాసాడు. (అది తెలుగు సాహిత్యంలోని అనేక అముద్రిత వ్యాసరత్నాల జాబితాకెక్కి పోయిందనాడే) వ్యాసాన్ని పూర్తిచేసి తలెత్తిన రామారావుకి ఏం చెయ్యాలో తోచలేదు. అంతమంది అమ్మాయిల్ని ఒకేసారెప్పుడూ చూడలేదాయె! పోని మిగతావాళ్ళేం చేస్తున్నారా అని పరికించాడు. వెధవలు ఒకళ్లతో ఒకళ్లు కబుర్లు చెప్పుకుంటున్నారు. యూస్‌లెస్ ఫెలోప్. యాభైమంది అమ్మాయిల్ని ఎదురుగా ఉంచుకుని ప్రక్కవాడితో కబుర్లు చెప్పడమా? 'మరేం చెయ్యాలి?' అని వెంటనే అడిగింది రామారావు అంతరాత్మ. దాని నెత్తినో మొట్టికాయేసి, అమ్మాయిల క్లాసిఫికేషన్ మొదలెట్టాడు రామారావు. క్లాసిఫికేషన్ ఐదు విధములు. ఒక నక్షత్రం అనగా పూర్-బాగోలేదన్న మాట. రెండు ఫరవాలేదు మూడు బాగానే వుంది నాలుగు బాగుంది. అయిదు చాలా బాగుంది. ఒక్కో అమ్మాయికి కళ్లతోనే నక్షత్రాలు తగిలిస్తున్న రామారావు కళ్ళు వో కళ్ళజోడు దగ్గర అకస్మాత్తుగా ఆగిపోయాయి. ఆ కళ్లజోడు వెనుక కళ్ళు, తన కళ్లల్లోకి చూస్తున్నట్టు అతనికి అనుమానం కల్గింది. తక్షణం కంగారూ కల్గింది. వెంటనే కళ్ల లెవెల్ దించి కళ్ల జోడుక్రింద పరికించాడు చీర లేదు. 'తురక పిల్లేమో?' అనుకున్నాడు సల్వార్, కమీజ్ చూసి 'బాగుంది' అనుకున్నాడు.

పిదప 'చాలా బాగుంది' అనుకున్నాడు.

'బ్యూటిఫుల్', అన్నాడు మరోసారి చూసి.

'ఫైవ్ స్టార్స్. అయిదు నక్షత్రాలు' అన్నాడు తక్షణం.

'ఐ లవ్ హర్. నేనామెను ప్రేమిస్తున్నాను,' అనుకున్నాడు మరుక్షణం మనస్సులో?

ఆ నాడంతా పాపం రామారావు, కళ్లజోడు వెనుక కళ్లల్లోకి చూస్తూ మధురామ భూతులతో గడిపాడు.

* * *

అది సార్ రామారావు మొదటిసారి ప్రేమలో పడ్డ వైనం.

అంతవరకూ అమాయకుడైన రామారావు కళ్ళజోడు పంజాబీ పిల్లను చూడగానే ప్రేమాయకు డయ్యాడు, (మనలో మనమాట, నాకు మాత్రం ఆ అమ్మాయి అచ్చు కోతిపిల్లలా కన్పిస్తుంది సార్! ఆ అమ్మాయిలో ఏం చూసి ప్రేమించాడో వాడు. ఏమోలెండి! జిహ్వాకో రుచి).

సదరు పంజాబీ పిల్ల పేరు మీనా.

ఆ పిల్ల కళ్ళు. కళ్ళజోడులోంచి ఏడి కళ్ళనెంతమా చూసాయో?

ఆ అమ్మాయి కూడా రామారావును ప్రేమించిందా?

రామారావు ప్రేమ ఎలా విఫలమయింది?

* * *

సాయంత్రం చల్లగా ఉంది.

వయసులో ఉన్నవాళ్ల హృదయాలు వేడిగా వున్నాయ్.

రోడ్డుమీద కార్లు పోతున్నాయ్. కారుల్లో మనుషులున్నారు...కుక్కపిల్లలు కూడా ఉన్నాయ్.

రోడ్డుమీద స్కూటర్లు పోతున్నాయ్. ముందు సీట్లలో మగరాజా లున్నారు— వెనక సీట్లలో ఆడరాణు లున్నారు.

ఈవ్విధంగా సెంటర్‌లో నుంచుని రన్నింగ్ కామెంటరీ ఇస్తున్న రామారావు కళ్ళముందు, హఠాత్తుగా అయిదు నక్షత్రాలు మెరిసినయ్ కళ్ళు నులుముకుని మళ్లీ చూసాడు. సందేహం లేదు.

కళ్లజోడు—సల్వార్ కమీజ్— మీన.

'ఆహా! ఏమి నా అదృష్టము' అని దేవుడికో నమస్కార బాణం పడేసి, మీన వెనుక బయల్దేరాడు రామారావు

మీన ముందు నడుస్తూంది. రామారావు వెనుక నడుస్తున్నాడు.

ఆమె ముందు వీడు వెనుక.

ముందామె వెళ్తూంది. వెనుక వీ వెళ్తున్నాడు.

వీడిముందామె. ఆమె వెనుక వీడు.

సడెన్‌గ ఏదో జరిగింది. మీన 'దొంగ! దొంగ! నా హేండ్‌బాగ్!' అని కంగరుగ అరిచింది.

దొంగ హేండ్‌బాగ్ పట్టుకుని రో మీద పరుగెత్తుతున్నాడు.

రోడ్‌మీద జనాలంతా ఎవరి పను వారు చూసుకుంటున్నారు సినిమాలోలా

సైడ్ రోడ్‌లో వస్తున్న కార్లాపేసాడు దొంగగారి కన్వీనియన్స్‌కోసం ట్రాఫిక్ పోలీస్. (దొంగతనం అతని డిపార్ట్‌మెంట్ కాదు. అతని డ్యూటీ కేవలం ట్రా సిగ్నల్స్ ఇవ్వడమే.)

మీన నిస్సహాయంగా చ సేంతా కున్నంగా

రామారావు, అక్కడే ఆపి రెక్క దొంగను వెంబడించా

లా భయంకరంగా జరిగింది పోరాటం
రామారావుకీ, దొంగకి పావుగంటసేపు.

దొంగ వోడిపోయాడు.

మరుక్షణం పారిపోయాడు.

ఇంతలో రోడ్డుమీదున్న జనం, మీన, ట్రాఫిక్ పోలీసు రామారావుని చేరుకున్నారు.

రామారావు పర్సుని మీన కందించాడు. అప్రయత్నంగా ఆమె వేళ్లు తగిలాయి.

వళ్లు ఝల్లుమంది. హృదయంలో షాక్ తగిలింది.

మీన అతని కళ్లల్లోకి మత్తుగా చూసి మెత్తగా నవ్వింది.

రామారావు హృదయం చిత్తయిపోయింది.

మరుక్షణం 'అబ్బా!' అన్నాడు రామారావు బాధగా — డొక్క తడుముకుంటూ.

ఎదురుగా వాడి బ్రదర్ నారాయణరావు కన్పించాడు నవ్వుతూ.

చుట్టూ చూసాడు—రూము. కిటికీలోంచి సూర్యరశ్మి పడుతోంది.

'ఏమిట్రోయ్! మీనం, మీనం అని కలవరిస్తున్నావ్! చేపలకూర మీద మనసు అయిందేవిటి?' అన్నాడు నారాయణ నవ్వుతూ.

ఫలించని ప్రేమ

'వెధవ నీచుకంపు జోకూ వీడూను,' అని తిట్టుకుంటూ లేచాడు రామారావు. 'అంతా కలా! ప్ఛ్! ఎంత స్వీట్ డ్రీమ్!'

అవ్విధంగా రాత్రంతా నక్షత్రాల్లో విహరించిన రామారావు, నీట్‌గా తయారయ్యి కాలేజీకి వెళ్లాడు, అయిదు నక్షత్రాల్ని చూచి ఆనందించుటకు.

క్లాసులోకి అడుగు పెడుతూండగానే బ్రహ్మాండమయిన బల్బు వెలిగింది బుర్రలో. మీనా క్లోజప్ చూడాలంటే ఒకటే మార్గం. వెంటనే గప్‌చిప్‌గా వెళ్లి ఆమ్మాయిల వెనుక కూర్చుండిపోయాడు.

కూర్చున్న మరుక్షణమే అర్థమైంది బుర్రతో వెలిగింది జీరోవాట్స్ బల్బని.

వెనుకనుంచి అంతా ఒకటే. సర్వం నలుపుమయం. కాకపోతే జుట్టులో వెరైటీ—సాఫీ జుట్టు, గిరజాల జుట్టు, వంకీ జుట్టు. ఇంకాపోతే ఇయరాభరణాల్లో వెరైటీ — రింగులు, జూకాలు, కాజాలు, వగైరా వగైరాలు.

అందు నక్షత్రాల్ని లొకేట్ చేసేప్పటికే అరగంట పట్టింది రామారావ్‌కి.

'ఛ! లాభం లేదు! సీటు మారిపోవాం,' అనుకుని లేచాడు. అతనితో పాటు క్లాసుతో అంతా లేచారు.

'ఏవన్నా స్ట్రయికా, ఏటి?' అనుకున్నాడు. కాదు. కళ్లజోడు పొట్టి మేష్టారు క్లాసులో కొచ్చేసారు.

'ఖర్మ!' అనుకుని కూర్చుండిపోయాడు.

తక్షణం బుర్ర ప్రేమాలోచనలో పడింది. వెంటనే మెదడు 'ప్రేమశర్మ' విరచితంబైన 'ప్రేమచంద్రిక' యందలి మొదటి భాగనుగు 'ప్రేమలాభము' తెరచి చదవసాగింది.

ప్రేమించుటకు మొదటి స్టెప్పు పరిచయం చేసికొనుడు. మగపురుషులమైన మనము, మనకు మనమే వెళ్లి ఆడువారికి మనకు మనమే మనలను పరిచయము చేసికొనినయెడల మనము మగపురుషులమై యుండియు ఆడుస్త్రీలకు మనము లోకువై పోదుము. కావున ఆడువారు, వారికి వారే మనవద్దకు వచ్చి, వారికి వారే వారలను మనకు పరిచయము చేసికొనునట్లు చెయ్యవలెను.'

ఇంతలో రామారావు డొక్కలో పొడిచాడు ప్రక్కనే ఉన్న నారాయణరావు.

డొక్కలో మండింది రామారావుకి.

'ఏరా, నా డొక్క నీకు చాలా కన్వీనియంట్‌గా ఉందా?' అంటూ కయ్యిమనబోయాడు.

'వన్ ట్వంటీ ఫోర్!' పొట్టి మేష్టారి పిలుపు వినిపించింది.

టక్కున మంచుండి పోయాడు.

ప్రేమలాభంలో మునిగి ఉన్న మెదడు, నోటికి ఆర్డర్సు పంపడం మరిచిపోయింది.

'ఏం కావాలయ్యా?' గర్జించారు పొట్టి మేష్టారు కళ్లజోడు క్రిందకు తోసి. కళ్లజోడు పైనుంచి చూసి.


కంగారు గుర్రం కళ్లాలు తెంపుకుని కంగాళీగా పరుగెత్తింది.

ప్రేమలాభంలోంచి సడెన్‌గా బయటపడ్డ మెదడు కన్‌ఫ్యూజ్ అయిపోయింది.

'ఎస్సార్! వన్ ట్వంటీ ఫోర్ సార్! అయామ్ సార్! హిహిహి! ప్రెజెంట్ వన్ ట్వంటీ ఫోర్ సార్! నేనే సార్ ...'

కళ్లజోడు మాస్టారు కళ్లజోడు తీసి నవ్వారు.

క్లాసులో మిగతా వాళ్లంతా పడి



గా ఎత్తుటో ఎగురుతున్నామా ఏం బ్రదర్?
నేంచ భూమే కనుపించడం లేదే!!

గలను. సిగ్గు లేకుండా ముష్టి వెధవ లాగ వాళ్ళు పారవేసినవి తెచ్చుకున్నాడు ఏం? మనకి లేదా? మనం కొనుక్కో లేమా? ఎలాగైతేనేం గొప్పవాళ్ళమని మన మీద జాలి తల్చారు. ఛీ. ఏమైనా సరే. అవి ఇంట్లో ఉండడానికి వీలు లేదు.' అని యిల్లెగిరిపోయేలాగ కేకలు వేయసాగారు. తల్లి చాటునున్న కొడుకు వేపు కళ్ళెర్రచేసి చూస్తూ—

'నా పరువు తీశావు వెధవా. వాటిని వాళ్ళ ముఖాన తగలవేసిరా. లేకపోతే తిండి పెట్టను' అని శాసిస్తూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

భర్తను ఎదురించలేక కన్నీళ్ళు పెట్టుకుంటూ చూస్తున్న తల్లి ఒళ్ళో వెక్కుతూ తల దూర్చాడు చంద్రశేఖరం. ఏడ్చి ఏడ్చి కళ్ళు వాచిపోయాయి దెబ్బల కంటే తండ్రి అన్నమాటలకు ఆ పసి వాని హృదయం విల విలలాడిపోయింది. రాత్రంతా నిద్దట్లో ఉలిక్కిపడి లేస్తూనే ఉన్నాడు. 'ఎత్తుకు రాలేదు. కొట్టకండి.' అని మాటి మాటికి కలవరిస్తూనే ఉన్నాడు. తెల్లవారగానే జోళ్ళు తిరిగి యిచ్చివేశాడు.

మెట్రిక్‌దాకా జోళ్ళు లేకుండా గడిచి పోయింది. రవి జోళ్ళు తొడుక్కుని నడిచినప్పటి మధురానుభూతులు హృదయంలో చెరగరానివిగా అంకితమైపోయాయి. అప్పుడప్పుడు తల్చుకున్నప్పుడు ఒళ్ళు పరవశిస్తుంది. (ముగింపు పైవారం)

కూరలూ గుణాలూ:

నీరుల్లి

ముఖ్యంగా మడితో కూడిన వంటల్లో నీరుల్లిపాయల వాడకాన్ని నిషేధించేవాళ్ళు మన సమాజంలో ఈనాటికీ చాలా మంది వున్నారు.

నిజానికి నిషేధించాల్సినంతటి మహా పాపం ఈ నీరుల్లిపాయలు ఏవి చెయ్యలేదు!

'ఉల్లి చేసేటంతటి మేలు తల్లికూడా చెయ్యలేదు!' అనే సంగతి మన పూర్వీకులకు బాగానే తెల్సు.

అయినాసరే యీ నీరుల్లిపాయల వాడకం పై కొన్ని ఆంక్షలు విధించేరు!.....

ఇవి శరీరానికి చలవనిస్తాయి. నరాలకు బలాన్ని చేకూరుస్తాయి. పైత్య శాంతిని చేకూరుస్తాయి. మలిన రక్తాన్ని శుభ్రపరిచేటందుకు తోడ్పడుతాయి. నరాలకు మంచి ఉత్తేజాన్ని కలుగచేస్తాయి. శరీరానికి మంచి బలాన్ని కాంతిని ప్రసాదిస్తాయి. వీర్యాన్ని వృద్ధి పొందిస్తాయి. ఇంద్రియాలకు చురుకుదనాన్ని కల్గిస్తాయి. రక్తనాళాలను శుభ్రపరుస్తాయి. దుర్గుణాలు గల కూరలయొక్క దుర్గుణాలను పోగొట్టే గుణం వీనికున్నది. అందుకనే చాలా కూరల్లో ఉల్లిపాయలు వేసి వండుతారు. మూత్రం ద్వారా రక్తం పడే వ్యాధి గల వారికి నీరుల్లిపాయలు మంచి పథ్యమయినవి. మూత్రంలోని సుద్దను విడగొడతాయి. వీని రసం మూత్రపు సంచిలో పుట్టే రాళ్ళను తొలగిస్తుంది.

శ్లేష్మం, దగ్గు, అజీర్ణం, మేహం ఉన్న వాళ్ళు నీరుల్లపాయలు తిన్నట్లయితే ఆయా జబ్బులు కొంత వరకూ తగ్గుతాయి.

సరిగ్గా రాత్రుళ్ళు నిద్రపట్టని వాళ్ళు, ప్రతీరోజూ సాయంత్రంవేళ తగినన్ని పచ్చి నీరుల్లిపాయలు తిన్నట్లయితే నిద్ర పడుతుంది నిద్ర తెచ్చే గుణం వీనికున్నది.

బహిష్టు సమయంలో బుతురక్తం కొంతమంది స్త్రీలకు సరిగ్గా జారీకాదు. అట్టివారు రోజూ తగినన్ని నీరుల్లిపాయలు తినడం మంచిది. బుతురక్తం బాగా జారీ చేసే గుణం వీనికున్నది.

వీటిని మెత్తగా నూరి శరీరానికి పూసినట్లయితే స్కర్వీ అనే వ్యాధి తగ్గుతుంది.

చెవిపోటువంటి కర్ణరోగాలకు కూడా యివి అమోఘంగా పని చేస్తాయి. వీటి రసాన్నిగాని, వీటి మధ్యలోవుండే పాయలు ఉడికించి తీసిన రసాన్నిగాని చెవిలో వేసినట్లయితే చెవిపోటు, తదితర కర్ణవ్యాధులు తగ్గుతాయి.

అమితవేడివల్ల వచ్చే నొప్పులతో బాధపడేవారు, ఉల్లిపాయల రసంలో ఆవనూనెను సరిసమానంగా కలిపి, దానితో నొప్పులున్న దగ్గర మర్దించినట్లయితే నొప్పులు తగ్గుతాయి.

ఒకవేళ మనం తినే మాంసంలో ఏదైనా దోషం వున్నట్లయితే దోషాన్ని ఉల్లిపాయలు హరిస్తాయి. అంచేత మాంసంలో ఉల్లిపాయలు వేసి వండడం సర్వదా శ్రేయస్కరం. మాంసంలో వేసి వండిన ఉల్లిపాయలు మంచి బలాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.

నీరుల్లిపాయలు కొన్ని రకాల క్రిమికీటకాదుల విషానికి విరుగుడుగా పని చేస్తాయి ముఖ్యంగా తేలు విషానికి బాగా పనిచేస్తాయి.. ఎవరికైనా తేలు కుట్టిందనుకోండి. వెంటనే కొన్ని నీరుల్లిపాయల్ని రోటిలో రుబ్బి—వాటి రసాన్ని సుమారు అర అవున్సు తీసి — ఎవరికైతే తేలు కుట్టిందో వారిచే ఆ రసాన్ని త్రాగించండి. మరికొన్ని నీరుల్లిపాయలను ముద్దగా నూరి ఆ ముద్దను ఒక శుభ్రమైన గుడ్డలో మూటకట్టి తేలుకుట్టిన వ్యక్తికి వాసన చూపించండి. పెద్ద ఉల్లిపాయలు రెండు ముక్కలుగా కోసి ఆ ముక్కపై సున్నపు పొడి జల్లి తేలుకుట్టిన చోట ముక్కతో బాగా రుద్దండి. చాలా వేగంగా విషం విరిగి బాధ తగ్గుతుంది. హాయిగా నిద్ర పడుతుంది కూడాను.

రక్తముపడే మూలవ్యాధితో బాధపడేవారు 15 గ్రాముల ఉల్లిపాయల రసంలో ఒక తులం పంచదార కలిపి కొన్నాళ్ళపాటు తీసుకున్నట్లయితే రక్తం పడడం చాలా శీఘ్రంగా తగ్గుతుంది.

మలేరియా జ్వరంతో బాధపడేవారు రెండు మూడు మిరియపు గింజలతో ఒక ఉల్లిపాయను ఉదయం, సాయంత్రం తిన్నట్లయితే మలేరియా జ్వరం తగ్గుతుంది.

ఎవరికైనా మూర్ఛవచ్చినప్పుడు ఉల్లిపాయల రసాన్ని ముక్కులో కాస్త పిండండి. తెలివి వస్తుంది.

వీని రసం కళ్ళలో పిండిన కండ్లకలక, నీరు కారడం, రేచీకటి తగ్గుతాయి.

ముక్కులో పిండితే ముక్కు వెంబడి నీరు కారడం తగ్గుతుంది.

ఉల్లిపాయలతో పండ్లపై రుద్దిన—పండ్ల వెంట కారు చీము, రక్తము అరికట్టబడును. పండ్లనొప్పులు తగ్గుతాయి.

కాళ్ళు చేతులు, తిమ్మిరెక్కి రాటు, దుటు ఉన్నట్లయితే నీరుల్లిపాయలు నూరి కాళ్ళకు చేతులకు బాగా మర్దించినట్లయితే అవి తగ్గుతాయి.

ఏడెనిమిది గ్రాముల మెంతులు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, అరతులం వెన్న కలిపి ప్రతిరోజు ఉదయం సాయంత్రం తిన్నట్లయితే గ్రహణి, రక్తగ్రహణి తగ్గుతాయి.

ఉల్లిపాయల్ని కుమ్ములో ఉడికించి—ఆ ముద్దను సెగ్గడ్డలపై కట్టినచో—, అవి త్వరగా చీముపట్టి చితుకుతాయి. ఇంకా ప్రారంభ దశలో వున్న సెగ్గడ్డలకు పచ్చినీరుల్లిపాయల ముద్ద కడితే— గడ్డలు మరి పెద్దవవకుండా అణగారి పోతాయి.

ఇవి యిన్ని విధాలుగా మానవ శరీరానికి మేలు చేస్తున్నాయికదా అని అమితంగా తింటే హాని చేస్తాయి!

అతిగా తింటే ముఖ్యంగా బుద్ధి మాంద్యాన్ని కలుగజేస్తాయి. ఉష్ణతత్వం గలవారికి తలనొప్పిని కలుగజేస్తాయి. కడుపులో క్రిములను జనింపజేస్తాయి.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1 నీళ్ళతో కడగడం, 2. సిరికాలో ఊరవేయడం 3 పులుసులో వేసి వండడం, 4. నూనెలో వేయించడం.

సేకరణ:—అరుంధతి

ప్రేమా-ముళ్ళూ

టి.జగన్నాథం



పెళ్ళంటె పెళ్ళే మరి. రాత్రి పదకొండైనా హడావుడిగా వుంది ...ంతా; తెల్లవారితే శారద పెళ్ళి ...రకే ముహూర్తం. రక రకా ...ాలతో తోరణాలతో అట్టహా...ంది పెళ్ళిల్లు. రంగు రంగుల ...ట్టల్తో పిల్లల్ని సముదాయిస్తూ ...రమ్మ... తిరుగుతున్నారు ముత్తయిదువలు. ఎనున్నా లేకపోయినా హడావుడిగా అటూ యిటూ తిరిగేస్తున్నారు కన్నెపిల్లలు మెరపుతీగెల్లా. ఒక మూల్లో సుష్టుగ భోంచేసి తాంబూలాలు వేసుకుని బాతాఖానీకి దిగుతున్నారు కొందరు మగవాళ్లు. నానాగోలా హడావుడీ.

జయంతి అప్పుడే మూడోపంక్తి వడ్డన ముగించి ఆకులు తీసి శుభ్రం చెయ్యమని పురమాయించి వెళ్ళిపోయింది లక్ష్మమ్మ. కూతుర్ని ఆపి లోని వంటశాలకు తీసికెళ్ళి 'రామ్మా జయంతీ! తిరిగి తిరిగి తూలిపోతున్నావు. ఈ పాలు తాగ'మని వో స్టీలు లోటాతో చిక్కని పాలు వేడి చేసి యిచ్చింది. పాలు తాగి స్టోర్ రూమ్‌లోకి తొంగి చూసింది జయంతి. అన్నయ్య శివరాం ఏవో చిల్లర వేరు చేస్తూ వదినతో మాటాడుతున్నాడు. ప్రక్కనే చాప మీద బాబు నిద్రపోతున్నాడు. 'ఏమిటి జయంతీ!' అన్నాడు శివరాం. 'ఏం లేదన్నయ్యా! ఇప్పుడే భోజనమైంది. అలా వచ్చాను.' అంది.

'ఆ! సరే చూడమ్మా జయంతీ వంటశాల్లోకెళ్ళి రేపటి వంటకోసం కూరలు తరిగరో లేదో కనుక్కో. అలాగే తెల్లవారాక మొదలెడతారేమో ప్రొద్దుటి టిఫిన్‌కు. ఈ రాత్రే తయారు చేసుకుంటే మంచిదిగదా? వెళ్ళి ఆ సంగతి చూడమ్మా' అని తన పనిలో మునిగిపోయాడు శివరాం. జయంతి గదిబైటకొచ్చి పందిరివేపు నడిచింది. ఎక్కడవాళ్ళక్కడ నిద్ర కుపక్రమిస్తున్నారు. హాల్లో ఒకమూల చిన్నాన్న, పిన్ని అమ్మ కలిసి పురోహితుడితో ఏదో చర్చిస్తున్నారు. ఇంకా ఆరుబైటకొచ్చింది జయంతి.

పందిరిస్తంభాన్నానుకొని నిలబడ్డ శంకరం కనబడ్డాడు. నూరు క్యాండిల్స్ బల్బ్‌కాంతి మొహంపైనబడి అలసటని చూపిస్తోంది. తెల్లటి లుంగీ కట్టుకుని చేతులు మడవని తెల్లని టెరిలిన్ షర్టు వేసుకొని భుజంపైన ఓ టవలు వేసుకుని అటువేపు తిరిగి నించున్నాడు శంకరం. చాలా అలసినట్లు కనబడ్డాడు. పైట సవరించుకొని కాస్త దగ్గరగ వెళ్ళింది కాని శంకరం గమనించలేదు. ఎందుకో జయంతికి మనసంతా జాలితో నిండిపోయింది. వద్దన్నా వినకుండా తనూ వడ్డనకు దిగి నానా హంగామా చేసి మూడు పంక్తులూ వడ్డించాడు. చివర తనే శంకరానికి మరి ముగ్గురికీ వడ్డించింది. కాని ఏమీ తినలేకపోయాడు. ఎంగిలి వడ్డ శాస్త్రం చేసి లేచి వచ్చాడు. ఎంతో బాధనిపించింది. ఈయనే లేకపోతే అన్నయ్య శారద పెళ్ళి నిర్భయంగ తలపెట్టి ఇంతవరకూ తెచ్చేవాడా అనిపించింది.

వెళ్ళక్కర్లేని వెనుదిరిగిన శంకరం ఇంటి సింహద్వారం వెనుకనే ఉన్న జయంతిని తాకినంతపని చేశాడు. సర్దుకుని 'ఓ జయంతీ! ఏమిటిలా?' అన్నాడు. 'ఏం లేదు మాస్టారూ ఊరికే బయటికొచ్చాను. ఇంకా పడుకోలేదా మీరు?' అంది జయంతి.

'ఆఁ! నే నిప్పుడే పడుకుంటే అయి నట్లే. ఇంకా చాలా పనులున్నై. అన్నట్లు శివరాం ఎక్కడున్నాడు? భోంచే శాడా?' అన్నాడు శంకరం.

'భోంచేశాడు లెండి మీ పనులు కొన్ని అలా వుంచండి. మీరు చాలా అలసిపోయి నట్లున్నది తలకూడ పట్టుకుంటున్నారు. తలనొప్పిగ ఉందా మాస్టారూ?' అంది జయంతి. శంకరానికప్పుడు తెలిసొచ్చింది తలనొప్పి. 'ఔను—జయంతీ నిజంగా తల బద్దలౌతున్నట్లుంది. ఒకకప్పు కాఫీ ఉంటే బాగుండేది. కాని ఇప్పుడెలా' అన్నాడు.

'ఉండండి' అని జయంతి వెనుతిరిగింది.

'జయంతీ ఈవేళప్పుడు ఎవర్నీ డిస్టర్బ్ చెయ్యొద్దు. నాకీ కాఫీ అలవాటొకటి ఏడ్చింది. నువ్వుమాత్రం ఈ సమయంలో అనవసరంగా శ్రమ తీసుకోకు' అంటున్న శంకరం మాటలు పూర్తిగా వినకుండానే వంటగదిలో కెళ్ళి పాలు వెచ్చబెట్టింది. మరో రెండు నిముషాలకు కాఫీ తయారు చేసుకుని ఇంటాక శంకరం ఉంటున్న చోటికి తీసుకొచ్చింది. ఆ సరికి శంకరం స్టడీ రూము చేరుకుని శివరాంతో ఏదో మాట్లాడుతున్నాడు. జయంతి వాళ్ళిద్దరికీ కాఫీ కప్పులతో గది గుమ్మం దగ్గర నిలబడింది.

'నా ఒక్కడికే కాఫీ చేసుకునే వచ్చా వనుకున్నా దాన్ని' అని తీసుకొచ్చిన ఆ మంచి పిల్లని మెచ్చుకుంటూ కాఫీ తీసుకున్నాడు. 'శివరాం లెక్చరర్ నెప్పుడికి వెళ్ళి అడిగా కూడా అవి లేవనానికి ప్రయత్నిస్తాను' అని కాఫీ ముగించాడు మరో రెండు సెకండ్లలో లేవడానికుద్యుక్తుడౌతూ.

'ఆగండి మన గమనించి చేసి నలభై బాకీ పీ వెస్ ఇపీ చేయించు. రేపు సంగతి చూసుకుందాం. ఏం?' అన్నాడు శివరాం. శంకరం తల వూపి బయటకొచ్చి సిగరెట్ వెలిగించాడు.

జయంతి అన్నయ్య చెబుతున్నదేమిటో అర్థంకానట్టు వింటోంది; మనసంతా బైటకెళ్ళిన శంకరం పైనే వుంది.

శంకరం శివరాం ఒకే కాలేజిలో లెక్చరర్లు. శంకరం ఫిజిక్స్‌లో రెండేళ్ళు రిసెర్చి చేసి తెలక లెక్చరర్‌గ జాయన య్యాడు. శివరాంకు బాధ్యతలు జాస్తి. పెళ్ళవాల్సిన ఇద్దరు చెల్లెళ్ళు, స్కూల్లో చదువుతున్న తమ్ముడు, తల్లి వీళ్ళంతా అతనిపైనే ఆధారపడున్నారు. వచ్చే జీతం బొటాబొటిగా సరిపోయి అడపా తడపా అప్పులు చేస్తుంటాడు. కొన్ని దుబారా మనిషి. వీళ్ళిద్దరూ పి. జి. క్లాసులోంచి మంచి స్నేహితులు. శంకరం తండ్రి బాగా స్థితిపరుడు. ఏదో విషయంగా శంకరం ఇంట్లో పోట్లాడి వచ్చేశాడంటారు కొందరు. ఏదెలాగైనా ఇంటిని గురించి ఎక్కువ పట్టించుకోడు శంకరం. అతడికో పెద్ద హోదాలో ఉన్న అన్న, పెళ్ళైన అక్క ఉన్నారు. ఏ బరువూ బాధ్యతా లేని శంకరం వాళ్ళ పనులూ వీళ్ళ పనులూ నెత్తినేసుకుని తిరుగుతూంటాడు. సోషల్ స్టేటస్ చాల ఉన్నతంగా ఉన్న వ్యక్తి; మంచి స్నేహ పాత్రుడు. ఏదో ఆశిస్తూ పని చేయించు కోవటం కోసం అతని వద్దకు ఫ్రెండ్స్ పరిచయస్తులో వస్తూ వుంటారు.

శివరాం పెద్ద చెల్లెలు శారదకు ఇంచుమించు శంకరం మూలాన్నే సంబంధం స్థిరపడింది. పెళ్ళి ఖర్చుల క్కూడా అప్పు దొరకంగానే అయినా సమ యానికి ఆదుకున్నాడు. పెళ్ళి పనులు కూడ కొంతవరకు తన ఖర్చే పెట్టుకుని చేశాడు. శివరాం రెండో చెల్లెలు జయంతి. మొదటేడు బి.ఎస్సి చదువుతోంది. పీ యూసీ చదివే రోజుల్లో శంకరం స్టూడెంట్ శివరాం భార్య లలిత శంకరాన్ని స్వంత అన్నలాగే ఆదరిస్తుంది. రాత్రి పదిగంటలకైనా కాఫీ ప్రియుడైన ఆ అన్నయ్యకి పాలు తీసుంచి కాఫీ చేసి స్తుంది. శంకరమూ వారితో అలా కలసి పొయ్యాడు. సంకోచం లేకుండా తనే వచ్చి లలిత నడిగి కాఫీ చేయించుకుని తాగి వెడ్తాడోసారి.

ఒకప్పుడు శంకరం శారదన్ను చేసు కుంటే బాగుండునని పించింది లలితకు. కాని భర్తతో చెబితే ఏమనుకుంటాడోనని ఆ సంగతెత్తలేదు. ఒక మధ్యాహ్నం శంకరం స్నేహితుడింట్లో భోంచేసి వెళ్తానని చెప్పి దేనికోసమో తిరి గొచ్చాడు. ఆసరికి లోపలేం జరిగిందోకాని శివరాం చివరి మాటలు మాత్రం విన్నాడు. 'ఆశకు అంతుండాలమ్మా, వాడేమో బాగా డబ్బున్నవాడు. మనం వాళ్ళతో తూగ గలమా? పైగా మన శారద ఏ స్పెషల్ చదువుకే చేసుకుంటాడా? మన శాఖ వేరు వాళ్ళశాఖ వేరు. ఏ మొహం పెట్టుకుని రేపు మనవాళ్ళని చూడ్డామంటావ్? ఏదో స్నేహ ధర్మంగ వాడు మన యింటి కొస్తుంటే కలయగలవృగ వుంటే, ఇదా నన్నడగమంటావు. నా వల్లకాదు. నా కిష్టమూ లేదు. నాలాగే చూసకో వాణ్ణి; నాకదే ఇష్టం' అంటున్నాడు. లక్ష్మి 'పోనిలేరా నాకు తోచిందేదో అన్నాను నీ ఇష్టం' అంది. శంకరం మాట్లాడ కుండా అలాగే తిరిగి వెళ్ళిపోయాడు.

తరవాత కొద్దిరోజులకే శారద పెళ్ళి నిర్ణయం జరిగిపోయింది. దీనికి చాలవరకు శంకరమే బాధ్యుడు. ఏదో బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్న 'అబ్బాయి' శంకరం స్టూడెంటే అప్పుడు. శంకరం ప్రోద్బలం కొద్దీ శారదను చూడానికొప్పుకున్నాడు. తరువాత తతంగం యథావిధి జరిగి పోయింది.

పెళ్ళిలో శంకరం ఎక్కువ భాగం కనబడలేదు శివరాం కూడ రెండు మూడు సార్లు లక్ష్మమ్మగారిని తన భార్యని అడిగి చూశాడు. వాళ్ళు పెద్దగ ఎప్పుడో చూశాము కాని తరువాత కనబడలేదన్నారు. వివాహం తంతు, తరువాతి వేడుకలు, భోజనాలూ అన్నీ యాంత్రికంగ కనబడ్డాయి జయంతికి. పెళ్ళినాటి సాయంత్రం కాస్త తెరిపిగా వుంటే ఇద్దరు స్నేహితురాళ్ళ బలవంతం కొద్దీ వాళ్ళతో బజారు పనికని వెళ్ళింది కొంచ షాపింగ్ ముగించుకుని ఆవి చూచుకుంటూ చాలాదూరం సాయంత్రం గడచి పెళ్ళింటికి మూడు దూరానవైన మండపోయి ఆదుర్దా పడ్డది జయంతి అవి మూసేస్తున్నారు. ము

ఠిరిగారు."

రోడ్డువారగా బుట్టల్లో పెట్టుకుని అమ్ముతున్న పూలు కొంటుంటే చిన్నగ వర్షం మొదలైంది. చురుగ్గా అడుగేసి లాభం లేకపోయింది. వాన ఉధృతంగ కురవటం ప్రారంభమైంది. షాపు మూసేసి ప్రిగ వున్న వరండాలాంటి ఒక వంచను చేరారు ముగ్గురూ. ఒకామె, పెళ్ళయిన అమ్మాయి. గమారమి ఏడిచే స్థితికి తయారైంది. జయంతి కూడ పైకి ధైర్యంగానే వున్నా నిజంగా దిగులు వుంది. ఇపుడప్పుడే వాన తగ్గేటట్లు లేదు. ఉప్పెనలా వచ్చేస్తోంది. పెళ్ళింట్లో అంతా గమని గురించి ఆదుర్దా పడుతుంటారని ఊహించుకుని జయంతికి వణకు వంటి ఫీలింగ్ అధికమైంది. వాన తిట్టుకుంటూ నిలబడ్డారు ముగ్గురూ.

ఉన్నట్లుండి వరండాముందు హెడ్ లైట్లు మిరిమిట్లు గొలిపి ఆరి. ఒక కారు ఆగింది. డ్రైవింగ్ సీట్లోంచి శంకరం దిగాడు. 'జయంతీ! ఇక్కడ ఉన్నారేమిటి? రండి వెడదాం' అంటూ వరండాలో కొచ్చాడు లోపలి కొచ్చేలోగా తడిసిపోయాడు. మామూలుగానే ఖరీదైన చక్కటి బట్టలు వేసుకున్నాడు. అవన్నీ నానిపోయి నీళ్ళు గారుతున్నాయి. ఆ విచిత్రమైన పరిస్థితుల్లో శంకరాన్ని చూస్తే జయంతికెందుకో ఏడుపొచ్చేసింది. ఆపుకోలేక కర్చీఫు అడ్డం పెట్టుకొని వెక్కివెక్కి ఏడ్చింది. శంకరం తెల్లబోయాడు. చటుక్కున దగ్గరకొచ్చి 'ఏమైంది జయంతీ? ఎందుకలా ఏడుస్తున్నావు? అసలేం జరిగింది? మీరైన చెప్పండి. ఏమీ జరగలేదు కదా' అని అడిగాడు. మిగతావారూ భయపడ్డారుగాని తీరా ఒక అసలా చిక్కాక జయంతి అలా ఎందుకైందో విడ మన తత్వమేమిటో అర్థంగాక నిశ్శబ్దంగ ఉండిపోయారు. మాట్లాడకుండా కారెక్కారు. శంకరం జాగ్రత్తగ డ్రైవ్ చేస్తూ మరో పది నిముషా పెళ్ళింటికి చేర్చాడు. అడ గరూ ప్రశ్నల్ని తప్పించు బట్టలు మార్చుకొందుకి లోపలి

సిగ్గేసింది. తమాషా

రుగా బలహీనతకు లోనై మాస్టారిముందు చిన్న పిల్లలా ఏడ్చినందుకు. తలతుడుచుకుని లోపలినుండి హాల్లో కొచ్చింది. శంకరం తలైనా తుడుచుకోకుండా బట్టలు మార్చుకుండా హాల్ సోఫాలో కూర్చుని సిగరెట్ తాగుతున్నాడు. విషయం కొద్దిగ తెలిసిన శివరాం శంకరం ప్రక్కన చేరి థ్యాంక్స్ చెబుతున్నాడు. లలిత బాబు నెత్తుకుని ఏదో చెపుతూ నవ్వుతోంది. జయంతి వస్తూనే 'థ్యాంక్స్ మాస్టారూ! మీరా సమయానికి యూనివర్శిటీనుండి ఆ రోడ్డులోనే రావటం, మెల్లగ వస్తూ మమ్మల్నిచూసి, ఆగి రెస్క్యూ చెయ్యటం మా అదృష్టం' అంది.

'ఇందులో పెద్దగ కృతజ్ఞతలు చెప్పుకోవల్సిందేమీ లేదు. మీవ్వేగాదు మరెవరున్నా నేనలాగే లిఫ్ట్ ఇచ్చుండేవాణ్ణి. నేనే కాదు మరెవరైనా అలా కార్లో వచ్చినా యిచ్చుండేవాళ్ళనుకుంటాను' అన్నాడు శంకరం నవ్వుతూ. లలిత బాబుని జయంతి కందించి టవలు శంకరానికిచ్చి 'ముందు తల తుడుచుకొండన్నయ్యా! లేకుంటే జలుబు చేస్తుంది. నేను మంచి కాఫీ చేసి పట్టుకొస్తాను. ఈలోగా మీరా తడిసిన బట్టలు మార్చుకోండి' అని లోపలికెళ్ళింది. శివరాం లలితవెంట వెళ్ళాడు. జయంతి సిగ్గుపడుతూ దగ్గరగా వచ్చి 'ఎందుకో మిమ్మల్నా ఆపత్కర పరిస్థితుల్లో చూచేసరికి అలాగై పోయింది. అన్నా వాళ్ళతో చెప్పారేమిటి?' అంది. 'ఉహూఁ' అన్నాడు శంకరం నవ్వుతూ. జయంతి వెళ్ళబోతూ ఆగి 'నిజం చెప్పండి—ఒక్కసారికి. నిజంగా ఎవరున్నా మీరు అలా తీసుకొచ్చేవారా? నేను కనబడితే ప్రత్యేకత అనిపించలేదా?' అంది.

శంకరం తల తుడుచుకోవడం ఆపి 'నీ ప్రశ్నలో అర్థం లేదు. ఎందుకు తీసుకురాను? పోని నువ్వు శివరాం చెల్లెలివి. నా స్టూడెంట్‌వి. ప్రత్యేకతంటే మరేమిటి?' అన్నాడు. లలిత కాఫీ కప్పుతో వస్తూ కనబడింది. జయంతి నిట్టూరుస్తూ 'ఏమీ లేదు' అని విసురుగా వెళ్ళిపోయింది.

మర్రోజు పెళ్ళివాళ్ళు ఎక్కడికక్కడ సర్దుకున్నారు. క్రొత్త దంపతుల్ని ఇంటికి తెచ్చాడు శివరాం. వేడుకలన్నీ మామూలుగా జరిగిపోయాయి. శంకరం ఈ మూడ రోజులూ శివరాంతోటే వాళ్ళింట్లోనే వుండిపోయాడు.

శివరాం ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో తీసిన రెండువేలూ ఆ పైన ధాన్యమమ్మిన మరో రెండువేలూ శంకరం యిచ్చిన ఐదివేలు వందలూ కాక మూడువేలు రూపాయలు అప్పు తేలింది. డబ్బు నీళ్ళలా ఖర్చవటమన్నది వింటూ అతిశయోక్తనుకున్నాడు — ఇప్పు డనుభవంలో కొచ్చింది. లలితకు లెక్కలు చెబుతూ కూర్చున్న శివరాం దగ్గరకు విసురుగా వచ్చింది జయంతి.

'ఏమిటమ్మా అలాగున్నావ్?' అడిగింది లలిత. 'ఏం లేదొదినా ఎందుకో తలనొప్పిగా వుంది. కాస్త కాఫీ చేసిద్దురూ' అని పిలిచింది జయంతి. లలిత లేచి వస్తూ 'నీకూ మీ మాస్టారి పిచ్చి పట్టిందే' అంది నవ్వుతూ. 'అంటే' అని కోపంగ చూసింది జయంతి 'అంతే ఏమి లేదమ్మా మరదలా. ఎందుకలా కోపగించుకుంటావు. శంకరమన్నయ్య మాటకు ముందు తలనొప్పి, అంటూ కాఫీ తాగుతుంటాడని సరేగాని ఇలా విను జయంతీ ఎందుకు శంకరం మాస్టారంటే నీకంత చులకన? మొన్న పెళ్ళిరోజు కూడ మాస్టారు దగ్గర్నుంచి విసురుగ వెళ్ళిపోతున్నావ్ నేను కాఫీ తెచ్చేసరికి...' అని లలిత నీళ్ళునిండిన జయంతి కళ్ళను చూసి ఆగిపోయింది.

'ఎందుకు జయంతీ? ఎందుకా కన్నీళ్ళు? నాతో చెప్పు. ఆనాడు మీరు వానలో చిక్కుకున్న రోజుకూడా ఏడ్చావట. ఏమిటి నీలో నివాత బాధపట్టం? శంకరం కాలేజిలో ఏమైనా అన్నాడా? కొంత దురుసు మనిషనుకుంటాను. అంతగా పట్టించుకుంటే ఎలా?' అంది.

'అదేం లేదొదినా నేనాయనకు డైరెక్ట్ స్టూడెంట్‌ని వున్నప్పుడే ఏమీ అనేవారు కాదు. ఎవర్నీ తిట్టట్టు కూడ కాలేజిలో అనుకోరు. అసలాయన దురుసేమీ కాదు. ఇక నన్నుగురించి ఆయన పట్టనే పట్టదు. ఏమంతగా ఉన్నా కనిపించినా, ఏ గోడకేసి చూసినట్టు చూసి పోతుంటారు' అంది మెల్లగా.

'ఓహో! అదా నీ బాధ. ఐతే...'

'ఛట్! ఉండమ్మా వదినా నీవస్నీ ఇలాగే.' అని లేవబోయిన జయంతిని ఆగాగు కాఫీతాగి వెళ్ళు మరీ' అంది లలిత.

ఇంట్లో ఇంకా ముఖ్యబంధువుల హడావిడి కాస్త వుంది. జయంతికి కొంత విశ్రాంతి చిక్కింది కాని పనుల వత్తిడి మరీ తగ్గలేదు. ఏ కాస్త తెరపి చిక్కినా ఆలోచనలు ఈగల్లా ముసురుకుంటున్నాయి. ఏదో పనిమీదవేసుకుని చేయటమే మేలుగ కనబడింది. మనుషుల్నుండి పారిపోవచ్చును కాని ఆలోచనల్నుండి పారిపోలేరు గదా. అసలు మనుషుండటమే ఒక శాపంగ కనబడుతోంది జయంతికి మూడు రోజులుగ. సామాన్యంగ సెంటిమెంటల్ కాదు తను. మరిదేమిటో అవస్థ తనకు లసి విసుక్కుంది తన్నులానే. సంఘటన్ని సెంటిమెంట్‌నీ యధాతథంగ కాకుండ వెనకాల ఏముందని ఆలోచించి నిర్ణయానికి రాగల మనసును సంపాదించుకున్నాననుకునే జయంతిని శంకరం మాస్టార్ని గురించిన ఆలోచనలు మాత్రం పూర్తిగ ఓడింపచేశాయి. ఒక మనిషికోసం మరో ప్రాణి విలవిల్లాట్టం తనకే విచిత్రంగ వుంది. స్లీపింగ్‌పిల్స్ దొరికితే బాగుండు ననిపించింది జయంతికి. ఇలా ఆలోచిస్తూ సోఫాలో కూర్చున్న జయంతికి రాత్రి తొమ్మిదవటం గమనంలో లేదు.

బూట్ల చప్పుడికి తెలివి తెచ్చుకుని పరకాయించి — ఎదురుగ వో కుర్చీపైన శంకరం ఇంచుమించు పడుకున్నట్లు కూర్చున్నాడు. లేచి దగ్గరగా వెళ్ళింది. 'ఇంత ఆలస్యం చేశారేం. మాస్టారూ! లేవండి కాళ్ళు కడుక్కుని భోంచేద్దురు గాని' అంది.

'చాలా అలసటగుంది జయంతీ! పైగా ఈ బూట్లో తలనొప్పి. లేకుంటే నేరుగ వంటింట్లో కెళ్ళి భోంచేసుండేవాణ్ని' అన్నాడు శంకరం బూట్లు విప్పటానికి ప్రయత్నం చెయ్యకుండ.

చటుక్కున వంగి 'పోనీ నేను మాస్టారూ' అంది.

తేలుకాటు తిన్నవాడిలా లేచి నిలబడ్డాడు. జయంతికి అప్పుడు అర్థమైంది. ఒళ్ళు తూలి తల వంచుకుని నిలబడింది.

[illegible]

'జయంతీ ఏమంటున్నావో తెలిసే అన్నావా? మాటల కర్థం తెలుసా' చాల మృదువుగానే అన్నాడు శంకరం. జయంతి మాట్లాడలేదు. శంకరం గిర్మున వెనక్కి తిరిగి దూరం జరిగి నుంచునే బూట్ల లేసులు విప్పి వదలి సాక్సుతీసి బూట్లో పడేసి వో మూలనెట్టి, లోపలి కెళ్ళిపోయాడు. జయంతి రెండు చేతుల్తో ముఖం కప్పుకుని సోఫాలో కూలిపోయింది.


డాక్టర్ కబుర్లు

ఎన్ని సిజేరియన్‌లు?

ఒక వనితకి మూడు సిజేరియన్ ఆపరేషన్‌లు జరిగిన తర్వాత ఆమె గర్భకోశాన్ని తీసివెయ్యటం మంచిదని ఎందరో అనుకుంటారు. జరిగిన ఆపరేషన్ల వల్ల ఏర్పడిన కోతలు అతుకులు తిరిగి శిశువుని ధరించలేవని వారి నమ్మకం.

ఇది నిజంకాదు.

సిజేరియన్‌కన్నా గర్భకోశం తొలగించటం పెద్ద ఆపరేషను. దీని వల్ల ప్రమాదం అధికం. అసలు సిజేరియన్ పెద్ద ప్రమాదకరమయిన ఆపరేషను కాదు.



ఎనిమిది సిజేరియన్‌లు దాకా జరిగిన ఆడవారు లక్షణంగా ఉంటారు.

ఒక ట్యూబెక్టమీ జరిపి. [దీనే స్త్రీ లిగేషన్ అని కూడా అంటారు.] అండాశయంనుంచి గర్భకోశానికి వెళ్ళే నాళాన్ని కోసివెయ్యటా [లేక ముడివెయ్యటా] న్ని ట్యూబెక్టమీ అంటారు. గర్భకోశం తీయటం కన్నా ఇది మంచి పద్ధతి. ట్యూబెక్టమీ జరిగితే గర్భకోశంలో ఉత్పత్తి జరగటానికి వీలు ఉండదు.....

— [హెచ్. ఎన్. హెన్డెర్సన్.]

చాలా సేపటికి లలిత వచ్చి మృదువుగా భుజం తట్టి తనవేపు తిప్పుకునే వరకూ ఏం జరిగిందో కూడ తెలీలేదు జయంతికి. శంకరం తలనొప్పిగా వుందని కాఫీ చేయించుకుని తాగి భోంచెయ్యకుండా వెళ్ళిపోయాడని తర్వాత తెలిసింది.

మరో రెండురోజులకు కాలేజి తెరిచారు. ఎందుకో గిల్టీగా తిరుగుతోంది జయంతి ఈ మూడు దినాలు. కాలేజి తెరవటంతో కొత్త చైతన్యం వచ్చినదాన్లా వెళ్ళింది క్లాసులకు. ప్రాక్టికల్స్‌కు వెడుతుంటే శంకరం ఎదురొచ్చాడు కారిడార్లో. పక్కనే శివరాం వున్నాడు మామూలులాగ. తొలగి నించున్న జయంతిని చూసి శంకరం చిన్నగా నవ్వాడు. మండే వేసవి మధ్యాహ్నం తొలకరి చినుకులు పడ్డంత హాయిగా అనుభూతి చెందింది జయంతి.

చివరి పీరియడ్ క్లాసు లేక పోవటంతో నాలుగ్గంటలకే ఇంటికి బయలుదేరింది. సర్క్యులర్ స్టేర్ దిగి తేలిపోతున్నట్లు ఇంటిదారి పట్టేసరికి జయంతి పక్కనే నడచి వచ్చి కలుసుకున్న శంకరాన్ని చూసి ఆగింది. 'నడుస్తుండు జయంతీ' అన్నాడు తనవేపు చూడకుండా. ఆశ్చర్యమేసింది. వాళ్ళిద్దరూ కలిసి కాలేజికి రావటంగాని ఇంటి కెళ్ళటంగాని కొత్తేమీ కాదు. కొందరు స్టూడెంట్స్ ఒక రిద్దరు లెక్చరర్లు చూసినా పట్టించుకోలేదు. బాగా పెద్దయిన తను శంకరం మాస్టారు భుజానికి చక్కగ సాటిగా నిటారుగ నడుస్తున్న మేస్టారు పక్కనున్న ఈ క్షణం చాలనుకుంది జయంతి. ఉన్నట్లుండి శంకరం 'జయంతీ నీతో కొద్దిగా మాట్లాడాలి ఎలా?' అన్నాడు. నవ్వొచ్చింది జయంతికి.

'ఎలాగేమిటి? మా ఇంటికి రండి. నీ కిష్టం కొదా?' అంది. 'ఊహుఁ' మీ యింట్లో కాదు నువ్వు మా యింటికి రావటమూ బాగుండదు' అన్నాడు. 'అంతా బాగుంటుంది. సాయంత్రం ఆరుగంటలకి మీ ఇంటికొస్తాను' అని జవాబు వినకుండా రహదారి మలుపు తిరిగేసింది. ఇంటికొచ్చిన జయంతికి మేఘాల్లో తేలిపోతున్నట్టుగా వుంది. వస్తూనే నిద్రపోతున్న బాబుని లేపి ముద్దులు కురిపించి

మిగరేసింది. అగ్నిబ్రదర్ లేని బాధ పిడుపు లంకించుకున్నారు. లలిత లోపల్నుంచి వచ్చి 'హా లో ఏమిటమ్మా మరదలా అంత హుషారు? మాకూ చెప్పరాదూ. పంచుకుంటాం' అంది. 'తప్పకుండా వదినమ్మా! చెబుతాను కాని కాస్త కాఫీ యిద్దూ అలసొచ్చినట్టుంది' అంది. ఇద్దరూ ఒకరిమొహం ఒకరు చూసుకుని నవ్వుకున్నారు.

[illegible] శంకరం ఇంటికెళ్ళింది జయంతి. ఎదురుగా సిడర్‌కారు ఆగివుండటం చూసింది. లోపలికెళ్ళి చూస్తే, శంకరం ఒంటరిగా లేడు. వివరో పెద్దమనిషితో సోఫాపైని కూర్చుని మాట్లాడుతున్నాడు. శంకరం వింటూ కూడా పెద్దగా నవ్వుతున్నాడు. ముఖమంతా ఎర్రగా కందిపోయింది జయంతిని చూడగానే 'నా జయంతి ఇప్పుడే వచ్చింది' అని ఆహ్వానించాడు.

'ఈ అమ్మాయి మన శారదా చెల్లెలు జయంతమ్మా! నా స్నేహితుడు. నే చెప్తున్నాను' న్నారు తర్వాత [illegible] నమస్కారం చేసింది [illegible]. కన్ను రెప్ప వేయకుండా [illegible] 'రామ్మా ఇలా కూర్చో' [illegible] తన ప్రక్కనే కూర్చోబెట్టుకున్నారు. ఉమ్మెంత పెదుకో నీరసం ఆవహించినట్టయింది. కాసేపు మాట్లాడి శంకరం తండ్రిగారిని తన యింటికి కాఫీకి పిలిచి [illegible] లేచింది. 'నాయనా శంకరం ఆ అమ్మాయిని మన కార్లో ఇంటిదగ్గర దింపి రాకూడదూ?' అంది కొడుకుతో ఆవిడ. శంకరం 'అలాగే' అని బయల్దేరాడు. జయంతి కారు ఎక్కింది. ఏమనుకున్నాడో శంకరం నవ్వుకుని ఇద్దరూ బయలుదేరారు.

'సారీ జయంతి ఏమనుకోకు. నాకు [illegible] తర్వాత మా అమ్మ అనుకోకుండా వచ్చింది...' అంటున్న శంకరాన్ని,


'దానికేమిలెండి; ఫరవాలేదు' అని ఆపింది జయంతి.

శంకరం ఉన్నట్టుండి

'చూడు జయంతి! నీకోసంగానే చెప్తా' అని వుంది. ఏమనుకోకు. [illegible] పొమ్ము. శారద పెళ్ళయిన తర్వాత నే నిన్ను గురించి కొన్ని ఆశలు పెంచుకున్నాను. తర్వాతే వదిలేశాను(?). నీకు నన్ను గురించిన అభిప్రాయం సూచనప్రాయంగా అర్థమైంది. కాని అవన్నీ జరగని విషయాలు. మనిద్దరి మధ్య ఎన్నో అంతరాలున్నాయి. పైగా నాకు డబ్బున్న [illegible] అలా [illegible] వేస్తుందనుకుంటాను. నే చెప్పునైనా పొరపాటున్నా నీలో నా గురించి మరేవైనా ఉద్దేశాలు కలిగేలా ప్రవర్తించ లేదనుకుంటున్నాను. జీవితం గూర్చి నా ఉద్దేశాలు వేరు. నీవంటే నాకేం కోపమూ ద్వేషమూ లేవు. ఆ మాటకొస్తే [illegible] శారద పెళ్ళి సృష్టించిన అందమైన వాతావరణంలో [illegible] ఊహాగానాలు చేశావు కాని [illegible] లేదనుకుంటాను. శివరాంతో అన్నాడు. వాడి స్నేహాన్ని [illegible] పోగొట్టుకోలేను. [illegible] ఇక [illegible] నాకు [illegible]. ఎందుకని అడక్కు. [illegible] కొన్ని విషయాలు. [illegible] ఈ సంపుటమెలాగైన మంచి [illegible] ప్రయత్నం చెయ్యి' అని ఆగాడు.

జయంతికి చెప్పలేని ఏదో ప్రళయం [illegible] వినిపించింది. శక్తి చైతన్యాలుడిగి పోయినట్లైంది. నిలదొక్కుకోలేక తూలిపడబోతున్న జయంతిని శంకరమే ఆసరాగా నిలిపాడు.

'మీరే నన్ను క్షమించండి మాస్టారూ! మీరు దాటలేని పరిధుల్లోకి మిమ్మల్ని లాగాలని చూశాను. నా తప్పేం లేకిందులో, మాస్టారూ నమ్మండి. ఎప్పటికైనా ఈ జ్ఞాపకాలు నన్ను వెన్నాడుతుంటాయి. కాలం ఎన్నో గాయాల్ని మాన్పుతుంది కాని మీరూ, మీ స్నిగ్ధత్వం, ఇప్పటి నా ఆరాధనా కంకాళం శాపాల్లాగా నన్ను అంటుకొనుంటాయి. ఇంకొక్క మాట మాస్టారూ! నా ఆలోచలూ, నా మానసిక సంఘర్షణలు ఇవేవీ మా అక్క పెళ్ళి కాని, మరే క్షణిక స్నేహంగాని ఉద్రేకపూరితంగా నాలో రేకెత్తించినవి గాదు. కలకాలంగా నాలో పెరిగి నాలో నే పోషించుకుంటూ దాచుకోవాల్సిన కఠిన సత్యాలు. [illegible]కాలమూ, తరువాతా ఒక [illegible] మరో మనిషి గుండెలో చెదరని [illegible] మిగిలున్నంత కాలమూ [illegible].' అని చెప్పదల్చుకొన్న జయంతి నిశ్శబ్దంగా రెండు చేతులెత్తి నమస్కరించి కన్నీటితో మసకబారిన చూపులతో శంకరాన్ని చూసి వెనుదిరిగి వెళ్ళిపోయింది. ●



1971లో మీ రాశిఫలం

కుంభం

ప్రతి సంవత్సరం జనవరి 21వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వ తేదీ వరకు సాయన సూర్యుడు కుంభరాశియందు ఉంటాడు. కాబట్టి యీ తేదీ మధ్యను పుట్టిన వారు కుంభరాశియందు జన్మించిన వారుగా పరిగణింప బడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తం లేదు.

9, 18, 27 తేదీల్లో పుట్టిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు మొదటి నుంచీ శ్రద్ధగా చదవడం అవసరం.

జనవరి

వృత్తి వ్యాపారాల్లో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వారి లాభాన్ని చేసే వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చెయ్యడానికి ప్రయత్నిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వైవాహిక సంబంధాలు నెరవేర తాయి.

ఫిబ్రవరి

కొన్ని వ్యవహారాల్లో మీ పట్టుదలే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఈనెలలో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొం టారు. విలాస వస్తువులు కొంటారు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మార్చి

కొన్ని పనులు సులభంగా నెరవేరినా, మరికొన్నిం టితో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని చాటున దూషిస్తుం టారు. సాహసంతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. ప్రయోజనంగల పరిచ యాలు యేర్పడతాయి. బంధువుల వ్యవహా రాల్లో మీరు శ్రమ పడినా, మాటదక్కక పోవచ్చును.

ఏప్రిల్

వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా [illegible]లో [illegible] స్వల్పాభివృద్ధిని [illegible] డబ్బు సమయానికి [illegible] వలన యిబ్బంది కలుగుతుంది. [illegible] వార్తలను వింటారు. ఇతరుల [illegible] ప్రారంభించడం [illegible] శ్రమమీద [illegible] వచ్చును.

మే

ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. పూర్తిగా ఫలితం వచ్చే వరకూ వ్యాపా రంలో దేన్నీ నమ్మడం తగదు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహా రాలు సామాన్యంగా ఉంటాయి. బంధుమిత్రు లను కలుసుకొంటారు. పుణ్య కార్యాలు చేస్తారు.

జూన్

భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహా రాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో అనవసరమైన శ్రమ కలుగు తుంది.

జూలై

ఈనెల మీ కార్యక్రమాల్లో అనిశ్చిత పరిస్థితి యేర్పడుతుంది. వృత్తి వ్యాపారాల్లో పోటి వారి పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో యేమరు పాటు తగదు. కుటుంబ వ్యవహారాల్లో కార్య భారం పెరుగుతుంది. ఉద్యోగంలో యితరులు చేసిన పొరపాట్ల వల్ల మీకు శ్రమ కలుగుతుంది. ఎవరితోనూ వాద ప్రతివాదాలు తగవు.

ఆగస్టు

ప్రయత్నించిన ప్రతి పనీ నెరవేరుతుంది కాని ఫలితం మాత్రం సంతృప్తి కరంగా ఉండదు. ఆర్థిక వ్యవహారాల్లో యితరుల మీద ఆధారపడం తగదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. మీరు కొన్ని అపోహలకు గురి కావచ్చును. ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల ముమ్ముందు ఉపయోగం. ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

సెప్టెంబరు

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అను కూలతను సాధించ గలదు. ఇతరులను మెప్పించ డానికి ప్రయత్నించడం వలన శ్రమకు గురి కాగలరు. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. ఆర్థిక వ్యవహారాలు సామా న్యంగా ఉంటాయి.

అక్టోబరు

వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సంతోషకర మైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది. భవిష్యత్తులో మీకు ఉపయోగించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం.

నవంబరు

వ్యాపారంలో ప్రయోజనాలు గల సంభావన లను జరుప గలరు. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది నూతన వ్యవహారాలు లాభించ గలవు. కోర్టు వ్యవహారాల్లో చికాకులు యేర్పడి సర్దుకొంటాయి. కొన్ని వ్యవహారాల్లో మొగమా టాలకు లొంగి పోవడం వలన అనవసరమైన శ్రమ కలుగుతుంది.

డిసెంబరు

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సాహ సంతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభించ గలవు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది ఆరోగ్యం బాగా ఉంటుంది. అలం కార వస్తువులు కొంటారు. వినోద కాలక్షే పాల్లో పాల్గొంటారు.

మీనం

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 21వ తేదీ వరకు సాయన సూర్యుడు మీన రాశియందు ఉంటాడు. కాబట్టి యీ తేదీలమధ్యను పుట్టినవారు మీనరాశియందు జన్మించిన వారుగా పరిగణింప బడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తం లేదు.

9, 18, 27 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు సామాన్యంగా [illegible]

జనవరి

వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేవో కారణాల వలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు పూర్తి చేయగలరు. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోష కరమైన వార్తలను వింటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొని కాలాన్ని వ్యర్థం చేసి కొనే ప్రమాదం ఉంది.

ఫిబ్రవరి

కొన్ని వ్యవహారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా, అది యితరులకు చెడుగానే కన్పి స్తుంది. వృత్తి వ్యాపారాల్లో వ్యతిరేక పరిస్థితులు యేర్పడతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో

నష్టం వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. నెల ఆఖరులో క్రమంగా అనుకూల పరిస్థితులు యేర్పడతాయి.

మార్చి

వృత్తి వ్యాపారాల్లో మీరు క్రమాభివృద్ధిని సాధించ గలరు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాటి వారితో గౌరవం లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. విలాస వస్తువులు కొంటారు.

ఏప్రిల్

మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. వృత్తిలో సాటి వారి పోటీ యెదుర్కొని అనుకూలతను పొందగలరు. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటె బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మే

ఇప్పుడు మీరు చేసే ప్రయత్నాల వల్ల ముస్ముందు ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో అశ్రద్ధ చేయడం తగదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు వస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

జూన్

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెుగమాటాలు తగవు. శుభ కార్యాల విషయంలో క్రమమీద అనుకూలత లభిస్తుంది. మీ ఆలోచనలు స్నేహితులకు లాభదాయకంగా ఉంటాయి.

జూలై

రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగుతుంది. వృత్తివ్యాపారాల్లో మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని తమ స్వార్థానికి వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ఆగస్టు

అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. వ్యాపారంలో క్రమమీద అనుకూలత లభిస్తుంది. సాటివారితో మాట పట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో అకారణంగా అపోహలకు గురి కాగల ప్రమాదం ఉంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

సెప్టెంబరు

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమ పడినా, ప్రయోజనం ఉండదు. వ్యాపారంలో సాటి వారి పోటీ పెరుగుతుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి.

అక్టోబరు

ఏ పనైనా, చేయడం కంటే ఊరుకోవడమే మంచిదికాగల పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు కలగ వచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో మెుగమాటాలకు లొంగిపోవడం తగదు. అనారోగ్య సూచనలు ఉన్నాయి.

నవంబరు


గడచిన నెల కంటే ఈ నెల బాగుంటుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో క్రమంగా అనుకూలత లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ఆరోగ్యం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విలాస వస్తువులు కొంటారు.

డిసెంబరు

వృత్తిలో ప్రయోజనం గల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో ప్రాముఖ్యత పెరుగుతుంది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానములు పొందగలరు.

—మహేష్





అతనిలక్ష్యం

గుళ్ళపల్లి సుందరమ్మ

జరిగిన కథ

రఘు, రామం, వేణు ముగ్గురూ అన్న దమ్ములు. వాళ్ల ముద్దుల మరదలు సుధ సుధ కుంటిపిల్ల. సుధ తల్లి జానకమ్మ. బర్మానుంచి బాధితురాలిగా వచ్చిన జానకమ్మకి ఆశ్రయ మిచ్చారు శర్మగారు ఆయన భార్య పార్వతమ్మకి సుధ అంటే ఎనలేని అభిమానం. సుధ తండ్రి యుద్ధానికి ఎలా బలి ఐయిపోయిందీ జానకమ్మ వివరించి చెబుతుంటే పార్వతమ్మ, వేణు ఆసక్తిగా విన్నారు. తండ్రి మరణాన్ని తలచుకుని బాధ పడింది సుధ.

3

'ఇదుగో... శర్మగారి ... వద్దనుండి వారింట్లోనే ఉగవలసిందిగా' అంటూ మరిదితోచెప్తూ ... ముందరి హాల్లోకొచ్చిన నిర్మల, షేమసికారు తలుపు మూసి లోపలికొస్తున్న రాజమ్మగార్ని చూడ్డంతోనే ఒచ్చినంత వేగిరం మళ్ళీ లోపలికి పరుగెత్తి ంచి కాఫీ తీసుకొచ్చే నిమిత్తం.

... వున్న ప ద్మ ని టీపాయి ... మురళీ కెమరుగావున్న ... చతికిల పడింది ధుమ ధుమ గా ఆవిడ.

...త్తయ్యా' అంటూ ... ధ్యాన్వున్న బల్లమీద పెట్టింది

... కూడా తిరుగుతూంది పోతుందే పేసమ్మా' అన్నాడు ... పూర్తిచేసినా ఇంక అలాగే కూర్చునున్న తల్లినిచూసి మురళి.

'నువ్వెందుకు మధ్య హెచ్చరించడం. అమ్మండగా' అన్నట్టుగా వోసారి విసుగ్గా మురళీవైపు చూసి కప్పందుకున్నా రావిడ. తల్లి మాటలకి నిర్లిప్తంగా నవ్వాడు మురళి. 'కారుకాస్త త్వరగా పంపడానికేం' ఇక ఉపుకోలేక అడిగేశారావిడ'

'మామగారు రావడంతోనే పంపించేశా నత్తయ్యా' శాంతంగా అంది నిర్మల.

'ఓహో ఆయనగారు చేసిన పనా ఇదీ...తక్కున కప్పు ట్రేలో పెడుతూ ఈర్ష్యగా అన్నారు.

'ఏడుగంటలే కదమ్మా! అవునా?' తల్లిని రెచ్చగొట్టడమంటే మహాసరదా మురళికి

'అదా మాటా! ఆరున్నరకల్లా పంప మని నే చెప్పి వెళ్ళానా లేదా, అందరూ వెళ్ళిపోయేదాకా అక్కడ వేళ్లాడ్డుకుంటూ. అసహ్యం' చివరి మాటలు తన్లో తను అనుకున్నట్లన్నారు.

'అసల్సంగతి, ఇవాళ నగల్నీ చీరెల్ని గురించి చర్చించే తమ ముఖ్య స్నేహితు లెవ్వరూ రాలేదు గావాల్ను లేకపోతే ఈ టైము పరిపోయేదేవిటసలమ్మకి?' కొంటెతనంగా చూస్తూ అన్నాడు మురళి.

'అంటే చీరల్నీ, నగల్నీ గురించి ముచ్చటించుకుందుకు మాత్రమే నేను క్లబ్బు కెళ్తున్నదనేనా, నీ ఉద్దేశం' చుర చురా చూస్తూ అడిగారు

'ఏమో...నీకోసరం నే కారుతీసుకొచ్చి నప్పుడల్లా ఈ ముచ్చట్లు మాత్రమే చూస్తున్నందున అడిగా'

'అన్నట్టు అయ్యరొచ్చాడా?'

'ఇంకా లేదు.'

'నాకు తెల్సునుగా, పోయాడంటే అదే పోక ... అందుకే 'నే తెస్తానమ్మా సామాన్లు,' అంటూ మహా భక్తిగా బయల్దేరుతాడు బజారుకి.'

'అవునమ్మా, పద్మవ్యూహం వంటి ఈ ఇంట్లోంచి బయట పడ్డాలీ అంటే అతనికున్నది ఈ ఒక్క అవకాశమేగా! మరి ఆ వెళ్ళినప్పుడే అతని పన్లూ మన పనులూ అన్నీ చక్కబెట్టుకు రావాలి గదా! పాపం అతను మాత్రం ఏం జేస్తాడూ?' తల్లి నెత్తిపొడిచే అభిప్రా యంలో అయ్యరు మీద సానుభూతి చూపిస్తూ అన్నాడు మురళి.

'అయ్యో? గాసుడు మంచినీళ్లు ముంచుకోవాలంటే ఎవ్వరికీ ఒళ్లొంగదు గానీ, అంతామాత్రం అయ్యర్ని అనే వారే లే.'

'అయినా అందరి సర్దుబాట్లకీ సిద్ధంగా ఉండే ఈ ఒదినెకి మాత్రం అతనిమీదెప్పుడూ కోపం రాదెందుకో. ఏం ఒదినా.' అన్నాడు. 'అతనికి భర్తీగా చేసేది ఒదినైతే నీకెందుకు మధ్యవిసుగు' అన్నట్టుగా మురళి—

'సరి ఈ ముఖస్తుతులకేం గానీ; ఏడు న్నరదాటొస్తూంది కదా ఇంకా'—

'వంటయిపోయిందత్తయ్యా, రొట్టె లిస్తిని మామగారు వెళ్ళిపోయారు కూడా.'

'ఎక్కడికి?'

'రాధని తీసుకురావడానికి గుంటూరు వెళ్ళారు. రేపేగా మరీ మీ ప్రయాణం? అందుకని, నారాయణరావుగారి కారెందుకో గుంటూరు వెళ్తాంటే తనూ ఏకంగా అందులో వెళ్ళిపోయారు.

'ఏం చేశావ్ మరి రొట్టెల్లోకి...

'రెండోకూరేదీ ఇంట్లో లేదు. బాబు కూడా చెయిదిగలేదు. వాళ్ళా త్వరగా వెళ్లిపోవాలంటూ—

'ఆ? రోజల్లా రెక్కలు కష్టించాల్సిన మనిషాయె చెయ్యాలనుకుంటే ఏదన్నా చేసుండొచ్చు' నిర్మలపడ్డ ఇంత శ్రమనీ ఒక్కమాటతో కొట్టిపారేశారు దురుసనాసికలవాటుపడ్డ రాజమ్మగారు.

చిన్న బుచ్చుకు నిలబడున్న ఒదిత

గార్ని మాశేసరికి తల్లిపైద ఎక్కళ్ళేని కోపంగా ఒచ్చింది మురళికి.

'ఆయన్నంటే పేడిశరీర. అందుకుతోడు పొరుగూళ్ళ ప్రయాణం. హాఁ వేనింట్లో లేకపోతే అన్నీ ఇలాగే ఏడుస్తుంటాయి' అక్కడికేదో తను స్వయంగా చూసుకునే మనిషిలాగే అన్నారావిడ.

'అందుకే ఆ లేకేసిన పెరుగేదో ఆయనకిచ్చెయ్' వేళ్ళు విరుచుకుంటూ ఎదురుగా అంది నిర్మల

'ఏవిటే! ఆ ఉన్న కాస్త పెరుగూ ఇచ్చేసి నాకులేకుండా చేశావా! ఒక్కపూట కాయ ఎకి లేకపోతే ఏమవుతుందటా!' అంటూ అంత ఒళ్ళూ మోసుకుంటూ చివాల్న లేచారావిడ. తల్లి స్వభావ తత్వానికి తనలోతనే నవ్వుకుంటూ మేడమీది కెళ్ళి పోయాడు మురళి.

ఒకసారి జేబురుమాల్తో మొహం తుడుచుకుని మళ్ళీ లిప్పట్లో కాలుమీద కాలువేసు కూర్చున్నారావిడ.

ఇంతట్లో మెల్లగా గేటు తీసుకుని ఎదురు బెదురుగా లోపలికొచ్చిన ఒకాయన 'దత్తుగారిల్లిదే నాండీ' అన్నారు మెట్ల మీదనుంచే.

'అబ్బబ్బ అడ్డమైన వాళ్ళూ లోపలొస్తారడవే గదా? ఏయి? పైడయ్యా' భద్రకాళిలా అరుచుకుంటూ బయట కొచ్చింది రాజమ్మగారు.

'అబ్బబ్బ వీధివాకట్లో నిలబడి ఏవిటమ్మా ఆ అరవడం? అంటూ చదువు తున్న పుస్తకాన్ని వేలడ్డంతో మూసి పట్టుకుని దబదబా మేడమెట్లు దిగొచ్చిన లీల 'ఎవరికోసరమండీ' అని మెల్లగా ఆయన్ని అడిగింది.

'ఆ ఇప్పుడొచ్చి ఈ శ్రీరంగ నీతుల్ని చెప్పకపోతే మొదటే రారాదూ.' అని విసుక్కుంటూ మళ్ళీ లోపలికెళ్ళి పోయారావిడ.

'ఎవరికోసరమండీ' మళ్ళీ అడిగింది లీల'

'కర్పూరపు విశ్వనాధ దత్తుగారి కోసరవమ్మా, వారిల్లేనా ఇదీ !!' బిక్క మొహం — అడిగాడాయన.

'అవునండీ మానాన్నగారే ఆయన'

'అలాగా? మొహం చూస్తేనే తెలుస్తొంది నాదగ్గర చదువుకునే రోజుల్లో అచ్చంగా ఇలాగే వుండేవాడమ్మా' అతడు మాచెడ్డ తెలివైన వాడులే ఆ—

'అలాగా రండి ఇలా ఈ కుర్చీలో కూర్చోండి' వో బెత్తం కుర్చీ ముందుకు జరిపింది లీల.

'బయట 'కె.వి. దత్' అనివుంటేనూ బహుశా ఇతడే అయ్యుంటాడను కున్నానే గానీ తీరా లో లికొస్తానంటే ఏ కుక్కన్నా మీద బడుతుందేమోనని భయం?...అదీగాక అపతలవీధిలో ఇలాగే పేరుచూసి అడిగితే 'ఇక్కడలేరు పొమ్మన్నారు అయినా ఈ కాలంలో కుక్కలకన్నా ఘోరంగా మొరుగుతూ వచ్చినవార్ని తరిమేశే మనుషులూ వున్నార్లే ?' — ఇంకా ఏదో అనబోయి దబ్బున నాలి క్కొరుకున్నా రాయన.

'నాన్నింకా రాలేదా అమ్మాయి ?'


'ఒచ్చి గుంటూరు వెళ్ళారండీ, ఉదయం ఒస్తే వుంటారు.'

'ఆ? ఇతను బర్మా నుంచి ఒచ్చి ఇక్కడ మకాం పెట్టుకున్నాడని విన్ని ఈ ఊరొచ్చి నప్పుడల్లా వాకబు చేస్తూనే వున్నా, ఇంత మహాబస్తీలో ఎలా పట్టుకోగల్నని !'

(నవ్వుకుంది లీల)

'ఏదో తీరా ఇల్లు కనిపెట్టాను గదా. అంటే! చూడ్డంపడింది కాదు. మళ్ళీ మా 'కంకిపాటం'చీ రావాలంటే బళ్ళు బెత్తుల్లా రనురూపాయి పోనూరూపాయి అవుతుంది!' రెండు చేతుల్నీ గొడుగు కమానుమీద ఆనుకుని నిలబడి ఆలోచనగా వోసారి తలా, ఒళ్ళూ ఊపాడాయన. పాపం రాత్రికి వుండ... అనుకుని. లోపలి కెళ్ళిన లీల ముక్కు ఒక్క కసురు కసిరి పారేసిన తల్లి వంక అదోలా చూసి, మళ్ళీ ఒచ్చేసింది

'సరి నేవెళ్ళొస్తాగానీ. నా 'వెంకన్న మేష్టారొచ్చి వెళ్ళారు చెప్పావుకదూ!' అంటూ మెట్లు నాయన కాస్సేపాగి మళ్ళీ వెనక్క చూసి.



'పెరాళ్ళ వెళ్ళొచ్చినందువల్ల మీఅమ్మ మీ అవిదర్నీ మర్చిపోయిందేమో గానీ. మా ఆవిడకి సాక్షాత్తూ పిన్నిగారి కూతురే మీ అమ్మ. మా ఊర్లో వాళ్ళకు కుదిరి మా ఇంట్లోనే మకాం పెట్టుకోమని నేను పంతులుగావున్న బళ్ళోనే చదువు చెప్పాను మీ నాన్నకి.

'ఆ తరవాత ఈ సమ్మంధం మాట్లాడి పెళ్లిచేయించా. నలుగురు పెద్ద మనుషుల్తోటీ సిఫార్సులేసి ఆ చందామీద జీతం కట్టుకుంటూ మెట్రిక్యులేషన్ చదువుకుందుకు వసతులన్నీ ఏర్పరచిందీ నేనే ననుకో. ఏదో అప్పుడు నా దగ్గరమంచిమంచి మోతుబర్లు, కమ్మబూ! రెడ్డిబిడ్డల్లూ, చదువుతూండేవారు గనకా అవన్నీ చెయ్యగలిగాను. సరి అతడూ తెలివైనవాడు. గనక చేసినఉపకారం సార్థకం అయ్యేటట్టు ఇంతవాడయ్యాడనుకో! నాకెంతన్నా ఆనందంగా వుందమ్మా! ఒక్కో' అంటూ బయల్దేరాడు. అదృష్టంతా మీ అమ్మ కళ్ళు నెత్తికెక్కి ఇంతటి ఉపకారాన్ని, మరిచి గర్వపడుతూంది సుమా' అన్న భావాన్ని చెప్పకుండనే చెప్పి వెళ్లిపోయాడు, ఆచోకీ లాగడంలో, ఆ నేర్పుగల ఆ పంతులు తనని వుండమన్లేదన్న కోపం కొద్దీ.

'అలానా?' అంటూ హృదయపూర్వకమైన నమస్కారం పెట్టి ఆయన్ని సాగనంపి లోపలి కెళ్ళిపోయింది లీల.

ఇటువంటి సంఘటన్లు తరుచూ జరుగుతూండడం! తన పూర్వ పరిస్థితి మరిచి కాస్త తక్కువలోవున్న బంధువుల్నీ, స్నేహితుల్నీ చులకన చేస్తూండే తల్లిని పిల్లలంతా మందలిస్తూండడం తరుచూ పరిపాటే.

'రాత్రి పొద్దుపోయాక గుంటూర్నుంచీ తిరిగొచ్చిన దమ్పతులలో రాధ లేకపోవడం చూసిన రాజమ్మగారు 'రాధని తీసుకు రాలేదేం?' అన్నారు పెళ్ళబోతూ.

'రాధనా? ఇప్పుడా? ఎందుకూ, ... రు ఆశ్చర్యంగా, ... యన

మ్యారాను అప్పుడే మీ రిప్పుడు రెందుకెళ్లినట్టు'

మకేవిటీ, నో ముఖ్యమైనపనుండి ...సలు—

ప్రయాణమన్నని జ్ఞాపకం వుందా?'

'ఆ? అయినా వెనకటికి మన మురళీకి సీటుకోసరం శర్మగారికి రాసినందుకే, ఏదో అక్కడికి మన హోదాకేదో తగ్గిపోయినట్టుగా విసుక్కున్న దానివే, ఇప్పుడు 'సకుటుంబ సపరివార సమేతంగా వారింట్లో నేదిగుదాం.' అనడంలో అర్థం వేవిటో, నాకు బోధపడడం లేదు' అన్నారు. పచార్లుచేస్తూ.

'ఒకప్పుడు మీ కంతకన్నా తోచిందేవిటండి' చిరాకు పడిందావిడ.

'అదికాదు నాన్నా, వారింట్లో పెళ్లికున్న అబ్బాయి చాలా చక్కనివాడని గొప్ప మేధావనీ, మురళి చెప్పాడులే. అప్పట్నుంచీ వారి మీదున్న లోకువభావం గౌరవభావంగా మారిపోయినట్టుంది అమ్మకి.' అంది కిటికీలో కూర్చున్న లల.

'అయితే నిజంగా రాధకి పెళ్లి ప్రయత్నం చేద్దామనేనా. ఏవిటి నీ అభిప్రాయం.' అన్నారు ఆవిడ మొహంలోకి చూస్తూ.

'మరి నిజంగాకాక అబద్ధంగా అంటారా ఏవిటి?'

'ఎవరికీ? మా రఘుకే? ఈరాధనే? రామ రామ. అన్ని తల్చుకుంటే జాలేస్తూంది నాకు' హాస్యానికి ముక్కెగబీలుస్తూ అన్నాడు మురళి.

'చాల్లేరా, మనవాళ్లే మనపిల్లల్నిలా అంటూంటే ఇక పరాయివాళ్ళ మాట చెప్పాలా!' విసుక్కున్నా రావిడ.

'అబ్బ అందుక్కాదమ్మా. మన రాధ ఎంత దురుసో, అతనంత శాంతా లోస్వభావం గలవాడు. దీన్నెంత తొందరబుద్ధో, అతనంత స్థిరస్వభావం. సాధారణంగా అతనంత మనోనిబ్బరం గలవార్ని ఎక్కడో గాని చూళ్ళేం అసలు. ఏదో సామ్యం చెప్పినట్టు, మడుక్కీ, మహా పర్వతానికీ ఉన్నట్టు. ఇద్దరికీమధ్య ఇంత మనోభేదం వుందిసుమా' అని చెప్పాను. ఇద్దరి స్వభావాలూ బాగా ఎరిగున్నవాణ్ణి గనక. ఆ పైన నీ యిష్టం. అయినా ఈ లీలకన్నా రాధెంతో నయంలే, దానికి అందంగా వున్నానన్న గర్వంవున్నా, ఏదో 'నీ అంతటిది లేద'ని పొగడితే నన్నా కాస్త మాట వింటుంది. అదీలేదుగా ఈ లీలకు; ఉత్త మొండఘటం' అన్నాడు కళ్ళు మూస్తూ చిట్లిస్తూ వేణు తరువాతకి.

'ఏమి. నన్నిదన్నా వెందుకూ మధ్యనా' కసిరింది లీల.

'మధ్యాక్కడ కిటికీలో కూర్చుంటే, నే నిక్కడ అమ్మదగ్గర కూర్చున్నాగదా. నిన్నిద్దాకంటే నమ్మ దగ్గర ఎవరైనామా,' అభినయంతోకూడా అన్న ఆ మాటలకి అంతా ఫక్కున నవ్వారు. నోట్లోవున్న తాంబూలం పొంబోయి ఉక్కిరి బిక్కిరవుతూ రాజమ్మగారు.

'ఏం వాగుడ్రా. మురళీ. ఎన్నోళ్ళచ్చినా తక్కువగే వున్నావ్.' అన్నారు భార్య తలమీద తడుతూ దత్తుగారు. రాజమ్మగారికి నవ్వుకుంటూ నో అయినా ఏమిషాలు పట్టింది.

'అయితే నిజంగానే ఆ అబ్బాయంత పట్టుదల స్వభావం గలవాడంటావా?' అన్నారు మళ్ళీ రాజమ్మగారు సందేహం, జంకూ, కలిపిన గొంతుకతో.

'అంతంలో సందేహం ఏ... ప్రతమూ లేదు. అన్నాడు ... ప్రతంగా మురళి.

'ఆ. ... అల్ని నాయు ... మ్మగారి చేతి ... వైనవాళ్ళ ... ఎవరైనా ... నేశాడనీ' ... అపాయంతో ...

'హు. అన్నగారేం ... అన్ని విధాలా అంత ... వాడిని చూసికానా. ... అన్యమ్యేకాదు. ... అదృష్టవంతులం. ... సహవాలగల ... అంటూ ... ఒళ్ళు విరుచుకుంటూ మురళి.

'మరి ఆ, రాధరావడం ... విట్రా?' అన్నారు గొంతు ... కుంటూ ...

'రాధ ... రాలు ... పొద్దున్నే ... కని నాతో రానంది'

'ఇదేం ... మరి ... 'రాధా! రావడనా' అన్నరూ!' ...

కూడా కొంగ కోపంతో అన్నారావిడ.

'బతికాను. నన్నెక్కడ 'పెన్షన్' వదులుకుని పొమ్మంటావోనని హడలి పోయా!' అన్నాడు మురళి.

'నీ ఏర్పాట్లన్నీ బాగానే వున్నాయిలే గాని నీ చిన్నకూతురంత సుళువుగా ఒప్పుకుంటుందా ఈ ప్రయత్నానికి'

'ఆ. ఒప్పుకోకేం చేస్తుందీ?' పైకేదో ధైర్యంగా అన్నారేగానీ. ఆవిడకి లోలోపల ప్రాణాలు పీచుపీచుమంటూనే వున్నాయి. రాధ ఎక్కడ ఎదిరిస్తుందోనని.

అదీ నిజమే. స్వతహా మహా గర్విఅయిన రాధ, అంత సుళువుగా పెద్దవాళ్ల ఏర్పాటు ఒప్పుకోవడం! అందులోనూ ముక్కూ మొహం ఎరగని వాళ్లింట్లో దిగడానికి. అందరికీ ఇది ఆశ్చర్యంగానేవుంది. అయితే తన స్నేహితురాలు రోహిణివల్ల రఘుని గురించి తెల్సుకున్నప్పట్నుంచీ ఆలస్ని పరించే కలలు కంటూన్న రాధ 'ఎందుకేదన్నా సందర్భం లభించక పోతుందా' అని ఎదురుచూస్తున్న సంగతి వాళ్ళందరికీ ఏం తెలుస్తుందీ! పాపం'

'ఇది ఒప్పుకోవడం మామూలా వుంది. అసలిలా పిల్లని తీసుకెళ్లడం, మన సాంప్రదాయం వుందా. అని' అన్నారాయన.

'ఆ. ఏ కాలపు మాటలు మాట్లాడుతున్నారు మీరూ!' అంటూ ఆయన ఆలోచనని మొదట్లోనే కొట్టి పారేశారావిడ. అప్పటివంటి తన కూతుర్ని ఏదో ఒక విధంగా రఘుకంట పడేట్టు చేస్తే ఇక పెద్దవాళ్ళ వద్ద ప్రాధేయపడాల్సిన అవసరం ఏమీ లేకుండా పెళ్లి కుదిరిపోతుందన్న నమ్మకం ఆవిడకి.

'అన్నట్టు ఏం చెప్పాలో వాళ్లలో గుర్తుంచుకున్నారా. లేపోతే తీరా సమయానికి వొదాని పొరపాటు, లేని ఇబ్బందుల్ని తెచ్చిపెడతారా' లోపలా మూట్కి పక్కెక్కడన్నా వుందేమోనని నాలుగు వేపులా వోసారి పరకాయించి మరీ అందావిడ.

'గుర్తుంది గాని అయినా మరోసారి చెప్పవడం ఎందుకన్నా మంచిదిలే. అంటే లాంఛనాలూ వగైరా. ఆ తర్వాత ఇంటికి పెళ్ళాళ్ళి— మొహం కాదూ? ఇంకా నయం

అతని లక్ష్యం

ఏందుకన్నా మంచిదని అడిగాను గనక సరిపోయింది' ... మాట మధ్యలోనే విసుక్కుంటూ అన్నారావిడ.

'ఏం. మరి —'

'అదికాదు నాన్నా — ఇవన్నీ మాకు పిల్లని మాట్లాడేటప్పటికోసరం తయారు చేసిన క్వొశ్చన్ పేపర్. మన పిల్లకి పెళ్లి మాటలంటే పూర్తిగా దీనికి వ్యతిరేకంగా వుండాలిగా ఆ అడిగే ప్రశ్నలూ!—నవ్వుతూ అన్నాడు మురళి.

'హాహో. అదా? మర్చిపోయా మర్చిపోయా, అన్నారు. గడ్డం తడుముకుంటూ ఆలోచనగా.' మరి ఆ అడ —

'మహాప్రభో. మీరేం అడగబోనక్కర్లేదు తెల్సుకోనూ వద్దు. మీ సొంత విషయాలేవో మీరు చూసుకుని లెక్కలేసుకోండి చాలు' అన్నారు. లేచి వెళ్ళిపోతూ ఆవిడ. బతికేంరా బాబూ, అనుకుంటూ ఆయన గడగడా గ్లాసుడు పాలూ తాగేసి పైకెళ్ళిపోయారు ... మురళిమాత్రం నామకానికి పుస్తకం ముందుంచుకుని మనసంతా సరిగిమీద పెట్టుకుని చాలా సేపటిదాకా అలా టేబిల్ లైట్‌వద్ద కూర్చునే వున్నాడు. అంతవరకూ పరాపరా ఇల్లు కడుగుతూ గిరిజెలూ, గిన్నెలూ గలగలా చప్పుడుచేస్తూ ఏవో వంటింటి పనుల్ని చక్కపెట్టుకుంటూన్న అయ్యరు రాజమ్మగారు లేచి వెళ్ళిపోయిన చడీ వినగానే మెల్లిగా వోసారి లోపల్నుంచీ గడియారంవంక చూసి దబదబా మిగతావన్ను పక్కపెట్టేసుకుని వచ్చి 'కొంచెం సినిమా పాటలు పెట్టు ప్లీజ్' అంటూ రేడియో తెరుచుకు చతికిలబడ్డాడు, తమలపాకుల పెట్టెతో సహా.

* * *

ఆ రోజేదో సాధారణ పండగ అవడం వల్ల ఆలస్యంగా భోజనాలవుతున్నాయి. [వంట ఎవరు చేసినా శర్మగారికి వడ్డించడం మాత్రం పార్వతమ్మగారే చూసుకోవడం అలవాటువల్ల] ఇటు ఆవిడకి వడ్డనకప్పి అందిస్తూ, అటు బాకీవున్న పిండివంటలని తయారుచేస్తోంది జానకి.

'శంకరంగారు వచ్చేదాకా, అందాకా ఎవర్నన్నా పెట్టమంటే శ్రద్ధ చెయ్యక పాపం జానకిని ఇబ్బంది పెడుతున్నావ్ నువ్వు' అన్నారు భోజనం ముందు కూర్చున్న శర్మగారు.

'లేనా ప్రయత్నిస్తూనే వున్నానండీ. సరైన మనిషి దొరకొద్దూ? అయింది ఇవాళో రేపో అతను రాకే వస్తాడు. అన్నట్టు రాము, భార్యా కూడా వచ్చే వారం బెంగుళూర్నుంచీ వచ్చేస్తారుకదూ.' అన్నారు పెరుగువడ్డిస్తూ పార్వతమ్మగారు.

'వాళ్ల మాటలా వుంచి, ఎల్లుండి విజయవాడనుంచి వాళ్ళంతా వస్తున్నారుగా! అప్పటికన్నా శంకరం రాకపోతే ఇబ్బంది కదూ అందుకే—'

'ఫరవాలేదండీ, ఒకవేళ అతను రాకపోతే, జోగారావుగారి మనిషొచ్చి వండి పెట్టానికుంటాడు. వారితో చెప్పుంచా.'

'అలాగైతే సరే.' చెయ్యి కడుక్కుని భార్య అందించిన తమలపాకు చిలక నోట్లో వేసుకుంటూ వెళ్ళిపోయారాయన. ఏమీ తోచకుండా అటూ ఇటూ తిరుగుతూన్న సుధని చూసి నవ్వుకుంటూ.

ఇంటి పనులూ, పిల్లలూ, ఇంకా వేరేవి పార్వతమ్మగారు పూర్తిగా పురాణగ్రంథాల్లోనే లీనం. జానకి కొంతసేపు వంటింటి పనులూ, కొంతసేపు చేతిపనులూ, కొంత సేపు గీతాపారాయణం చేస్తూ, ఇలా కాలక్షేపం చేస్తుంటుంది సుధ కూడా చాలా వరకూ కాలాన్ని వృథాపుచ్చకుండా తన వద్ద చదువుతూ, లలితకళా నేర్చుకోవడం, ఆ పైన ఏదో సాధన చేసుకోవడం, ఇటు వంటి పనుల్లో సాయపడుతూ వుంటుంది. అయినా [illegible] ఎప్పుడికీ వెళ్ళడం ఇష్టంలేని సుధకి [illegible] ప్రాణం [illegible] నట్టుమేవి. [illegible] పిల్లల్లా [illegible] దాడా పార్వతమ్మగారు.

పెళ్ళికి [illegible] మనసు [illegible] సుధకి రావానికి [illegible] ప్రత్యేకంగా కల్పించింది. [illegible] శాంతా, త్వరగా వస్తున్నందుకు సుధ సంతోషానికి అంతులేకుండా పోంది. శాంత తనకన్నా నాలుగైదేళ్లు పెద్దదే అయినా, తన

...మేనత్త అంత పెద్దది కాదుగా? అందువల్ల తనకీ సరదాగానే వుంటుంది అనుకుంటూ, కాంత రాకకోసరం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తూంది సుధ.

అయితే వారికన్నా ముందు దత్తుగారి కుటుంబం వస్తూన్న విషయం అప్పటిదాకా సుధకు తెలియదు. వాళ్లొచ్చినప్పుడు ఎలా వుండవలసున్నదీ, రఘు హెచ్చరించడం మూలకంగానే సుధకా విషయం తెలిసింది.

*   *   *

ఏదో పనుండంటూ రఘు పొద్దున్నే వెళ్లిపోవడంవల్ల, నేను రైల్వేస్టేషన్‌కి వెళ్లి వాళ్ళని తీసుకొచ్చాను. వచ్చినవాళ్ళని పార్వతమ్మగారు కుశలప్రశ్నలువేస్తూంటే, శంకరంపేట కాఫీ, ఫలహారాల్ని పంపించింది జానకి. రఘు హెచ్చరింపు మద్దే ఉంది సుధ ఆ వేపుక్కూడా రాలేదు

'మీ అమ్మాయి ఏదండీ?' అడిగింది టిఫిన్ తీసుకుంటూన్న లీల. కోటు స్టాండు మీద పెడుతూ, నవ్వాను.

'నా కోడలిల్లెక్కరమ్మా. అది మా తమ్ముడి కూతురివి.' అంటూ క్షణంలోనే పార్వతమ్మగారు సమాధానం ఇచ్చినా, ఆ తరవాత వారి మాటల సందర్భంలో పార్వతమ్మగారు జానకి బంధువేనన్న విషయం వారికి తెలిసిపోయింది.

'ఆ, పాపం ఇంతకీ ఏ చిన్న గుమాస్తాగా బర్మా వెళ్లి, అంతటివాడయ్యాడాయన.' అంది వారితో తన పరిచయాన్ని గురించి చెప్తూన్న సందర్భం మధ్యలో రాజమ్మగారు.

'ఏదైతేనేం అయనొన్నా ఆ చిన్న ఉద్యోగాన్నా అధారం చేసుకు వెళ్లారు. ఏనదీ లేకుండా కట్టుబట్టలతో వెళ్లినవాళ్లమ్మా! ఏదైనా... ఆ చంచల లక్ష్మి ఏ క్షణంలో ఎవర్ని వరిస్తుందో తెలియదు గదా' అన్నారు అతి వినయంతో దత్తుగారు ఫలహారం ముగించి లేస్తూ.

'అలాగా, అయితే మా వాళ్ళని మీరు బాగా ఎరుగుదురన్నమాట' అన్నారు పార్వతమ్మగారు.

'ఎరక్కేం ఉడ ఏమిటమ్మా, నిజానికి ఈనాడు నేనంత గొప్ప స్థితిలో వున్నామంటే, ఈ కలవంతా వారిదేనని చెప్పాలి' అంటూ ఇంకా ఏదో చెప్పబోతూన్న దత్తుగారు, ఓరచూపుతో భార్య చాటుగా చేస్తున్న సౌజ్ఞ సర్దం చేసుకుని వస్తున్న

ఆగిపోయారు.

ఈ బట్టలు ఈవిడ తమ్ముడి [illegible] తిరా. అయితే ఆ [illegible] మేనరికాన్ని ఇంట్లో పెట్టుకునే వున్నారన్నమాట. అనుకున్న రాజమ్మగారి మనసులో అప్పుడే ఏదో సందేహం బయల్దేరింది.

'ఏదీ మీ మేనగోడలా స్కూలు కెళ్ళిందా...అన్నారు ఇక ఉండబట్టక. రాధ కంఠకన్నా ఆందోళనలా [illegible]ంది

'లేదమ్మా. ఇంట్లోనే మెట్రిక్కి చదువుతూంది.

'అలాగా ఏదీ పిలవండి'

'అలాగే.' అన్నారేగాని ఆవిడ పిలవలేదు.

'అవునట్టు, జానకి ఇక్కడే [illegible]'

'[illegible] [illegible]లుంది రండి'. వెంబడి [illegible] వెళ్ళాన్న [illegible] లేచి 'జానకి', [illegible] [illegible] హెచ్చరింపుతో ఆవిడ భోజనాల గదివేపు నడుస్తూంటే సుదతి చూపుల కోసరసే [illegible] లోపలి కొచ్చిన రాజమ్మగారి కళ్ళు [illegible] వేపులా వెతుకుతున్నాయి [illegible] వెళ్ళగా తల్లిని గోకి సగం [illegible] [illegible] గదిలోకి చూస్తున్నట్టు [illegible] చేసింది రాధ. ఊసుకాలు ఆధారంతో నిలబడి [illegible] మాట్లో [illegible] [illegible] వెతుక్కుతూన్న సుధతి వెనక నుంచి చూసిన ఆ తల్లీ కూతుళ్ళిద్దరూ [illegible] ఆన్నట్టు ఒకరి మొహం ఒకరు [illegible] కున్నారు.

జానకిని చూసి [illegible] [illegible] ఉ[illegible] మం మాటల్ని అంతరార్థంగా నెత్తి పొడుస్తున్నట్టనేసి అనుకున్న పనైపోయిందన్నట్టు మళ్ళీ వచ్చి హాల్లో కూర్చున్నారావిడ.

'ఈ ఫోటో ఎవరిదండీ,' అంది ఏమీ తోచక [illegible] తిరుగుతూన్న లీల గదిలో తగిలించున్న ఫోటో వేపు చూపిస్తూ.

'మా పెద్దబ్బాయి [illegible] తీసింది' [illegible] లోపలికెళ్ళి ఆ ఫోటో తెచ్చారావిడ.

(ఏవిటీపిళ్ళ పెద్దబ్బాయికి పెళ్ళైపోయిందా?' రాధా, రాజమ్మగార్లు బిక్కపోతూ ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు.

అతని లక్ష్యం

'అలాగా, మరి మా ముందే చెప్పనేలేదే'

'[illegible] మా బాంగారబ్బాయి. మా దగ్గే వుంటున్నాడండి [illegible] పెళ్లయింది... ఆ మాటతో ఆగిన గుండెలు మళ్ళీ కొట్టుకోసాగాయి వారికి. అంటే అంత అదురుపుట్టించిందన్నమాట'

'పిల్ల చాలా అందంగా వుందికదూ' అంది సంతోషంతో రాధతో లీల.


'ఎందుకనే కోకి, వేడి [illegible]' అన్నారు తృప్తితో పార్వతమ్మగారు.

మరి ఇంత చక్కని పిల్లని మీ అబ్బాయికి [illegible] [illegible] అర్థంగా అన్నారు.

'[illegible] వెతకాలంటే అయిపోయిందా [illegible] [illegible] దయి.'

'[illegible] [illegible] వేదాంతానికి [illegible] [illegible] అయితే మీ బావగారబ్బాయి ఇక్కడే వుంటాడన్నమాట' [illegible] అడ్డమైన వాళ్ళ [illegible] [illegible] దం! అన్నట్టుంది ఆవిడ ధోరణి.

'[illegible] పాపం ఆయనకే నిద్ర వస్తున్నట్టుంది. పైకెళ్ళి పడుకోమనండి' 'కోటయ్యా' [illegible] సామానన్నీ పైన పెద్ద



బెడ్రూమ్లో పెట్టూ' అన్నారు పార్వతమ్మగారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చదువుతూన్న [illegible] [illegible] చూస్తూ.

'పెళ్ళాయన కింద కూర్చుంటే [illegible] [illegible] [illegible] [illegible] [illegible],' అని [illegible] అంటూ [illegible] [illegible] పట్టి లాగింది లీల.

'[illegible] [illegible] [illegible]' [illegible] గాని కుర్చీ దిగలేదు రాధ.

'[illegible] [illegible] [illegible] కున్నాం' అన్నారు లేచి మేడమీది కెళ్ళబోయాను రాజమ్మగారితో మర్యాదకి పార్వతమ్మగారు.

'[illegible], [illegible] [illegible] ప్రకారం [illegible] గదిలోంచే, [illegible] [illegible] [illegible] [illegible] అన్నాక్కడ' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పార్వతమ్మగార్నోలోకి [illegible], [illegible] పరిచయం చేసింది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], మనసూ, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మరిచిపోయి మాట్లాడుకున్నారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పట్టుకు [illegible]దుక్కుంది [illegible]

[illegible] [illegible] పోయాక [illegible] [illegible] సుధ. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] —

'[illegible] [illegible] [illegible] [illegible] [illegible] నువ్వు [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible], [illegible]' [illegible] రాజమ్మగార్ని [illegible] [illegible] [illegible] మాటలు [illegible] [illegible] [illegible] వుండి పోయాయి.

'[illegible] [illegible] అవిడతో [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] పుట్టడం దురదృష్టంగాక, అదృష్టం ఎలాగౌతుంది ... అని మళ్ళీ వర్షాన్ని సుధతి దుఃఖం పొంగుకొచ్చింది.

(ఇంకా ఉంది)

ఒకే కుటుంబం

జాతి మత సమస్య ఈ నాటిదికాదు, ఇప్పు డప్పుడే సమసిపోయేదీ కాదు. చలనచిత్రాలు ప్రజలమీద మంచిప్రభావం చూపెడుతున్నాయి గనక — వాటిద్వారా సమానత్వాన్ని ప్రచారం చేసే ధ్యేయం మెచ్చుకోతగింది. రవి ఆర్ట్ థియేటర్స్ వారి ధ్యేయం ఏదయినప్పటికీ 'ఒకే కుటుంబం' చిత్రనిర్మాణ ప్రయత్నాన్ని ప్రశంసించి తీరాలి.

ఇందులో జాతి మతానికి సంబంధించినంత వరకు మూడు ప్రధాన పాత్రలు కనిపిస్తాయి. మార్తాండం (హిందువు) ఇస్మాయిల్ (మహమ్మదీయుడు) జేమ్స్ (క్రయిస్తవుడు) ఇందులో హిందువు కరుడు దుర్మార్గుడు, అయితే ఈ ముఖ్య పాత్రలో విషానికి విరుగుడుగా మరిన్ని హైందవ పాత్రలని మంచితో నింపారు. అందుచేత—జాతి మత సామరస్యం కోసం కథ ఎంతో ఎక్కువ చెప్పినా నమ్మదగ్గది!

చిత్రం ఎక్కడా చూడగల్గడానికి ముఖ్యకారణం సంభాషణలు. లు తనంలో మించిన సాలిక పిమ్మ పడమ్రాజు సంభాషణల చాతుర్యం పాత్రలకి నిండుతనం కూర్చాయి.

ముఖ్యపాత్రని పోషించిన నాగభూషణం ప్రతి ఫ్రేమునీ పిరావధం చేశారు! అతని నటన చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. ప్రధానాయకుడుగా యున్ టి రామారావు కొత్త సెటప్‌లో గరిమాత్ర నటనని ప్రదర్శించి చిత్రాన్ని రసభరితం చేశారు. చాలాకాలం తర్వాత కనిపించిన సి హెచ్. నారాయణరావు ప్రత్యేయుక్తమైన పాత్రపోషణ చిత్రానికి వింత శోభను కూర్చింది. మహమ్మదీయుడుగా నాగయ్య నటన పాత్రలో ఉదాత్తతని కాపాడి కథకి బలాన్ని కూర్చింది. సాఫికాలకు తన నటన సరితూగగలదని మరోసారి కాంతారావు నిరూపించుకున్నాడు. స్త్రీలను ఆకర్షించే రీతిగా మలచబడిన పాత్రలో రాజశ్రీ చక్కగా నటించింది. లౌమాన్స్‌తో నిండిన పాత్రలో లక్ష్మి బాగా రాణించింది. తదితర ముఖ్యపాత్రలని అల్లు రామలింగయ్య, ధూళిపాళ, రుక్మిణి పోషించారు. జయశ్రీ నృత్యం విశేషాకర్షణ.

కోదండపాణి సంగీతం బాగుంది. తమిళ చిత్రం 'పావమన్నిప్పు' (తెలుగులో పాపపరిహారం) చిత్రానికి దర్శకత్వం వహించిన భీమ్‌సింగ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించడం వల్ల చిత్రం మరింతగా భాసించింది.

నాగభూషణం సమర్పించిన ఒకే కుటుంబం నిర్మాతలు సి. హెచ్. రాఘవరావు, కె. బసవయ్య. పూర్ణా విడుదల.

—సిరరాజు



ఒకే కుటుంబంలో నాగభూషణం ఏదో ప్లాను వేస్తున్నాడు!

సినిమా

చంద్రకళ మోజులో ప్రభాకరరెడ్డి

ప్రభాకరరెడ్డి స్త్రీలోలుడు. అందమైన ఆడది కనిపిస్తేచాలు, ఆమెను వెంటాడి తన వశం చేసుకోడానికి ప్రయత్నిస్తాడు రామదాసు, ప్రభాకరరెడ్డి ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకునేంతటి స్నేహితులు వీరిరువురు కలిసి, త్యాగరాజును ఒక గుప్త ప్రదేశంలో దాచి వుంచినట్లు, చంద్రకళకు అనుమానం వస్తుంది. త్యాగరాజు వునికి తెలియాలంటే, ప్రభాకరరెడ్డి రామదాసుల మధ్య తగాదా రావాలి. ఆడదాని ఓరచూపుకు లయిస్ అయ్యే ప్రభాకరరెడ్డిని చంద్రకళ సమీపించింది. తన వలపు మాటలతో, చిలిపి చూపులతో కవ్వించింది.

తెలిసిందిలే నీ మనసు
పిలిచిందిలే నా వయసు

అంటూ ప్రభాకరరెడ్డిని తన బుట్టలో వేసుకుంది చంద్రకళ. 'కట్' అన్నారు దర్శకుడు కె. వి. యస్. కుటుంబరావు. చంద్రకళ ప్రేమకు తలవొగ్గి, ప్రభాకరరెడ్డి త్యాగరాజు వునికిని చెప్పాడా? రామదాసుకు, రెడ్డికి తగాదాలాట వచ్చిందా? వీటికి ప్రశ్నలకు శ్రీకృష్ణా ఫిలిమ్స్ నమ్మకద్రోహులు' సినిమా చూస్తే సమాధానం దొరుకుతుంది దాశరథి వ్రాసిన పై పాటను సుశీల, సత్యం సంగీత సారథ్యంలో మనోహరంగా పాడింది. శ్రీ మనోహరబాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సముద్రాల మాటలను, లాల్ కెమెరాను నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను క్రిష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామదాసు, త్యాగరాజు, రాజబాబు, చంద్రకళ, రాధాకుమారి, విజయశ్రీ, జ్యోతిలక్ష్మి, కల్పన, ధరిస్తున్నారు.

'నమ్మకద్రోహులు' షూటింగును వీనస్ స్టుడియోలో చూసిన నేను, ఆక్క

నుండి జెమినీకి బయల్దేరాను.

జెమినీ రికార్డింగ్ థియేటరులోనికి అడుగుపెట్టాను. సంగీత సారథి చలపతిరావు, సౌండు ఇంజనీరు కోటేశ్వరరావుకు 'కాస్త వాల్యూమ్ పెంచండి' అని చెప్పి, మైక్ ముందు నిలబడివున్న ఘంటసాల, జయదేవ్, శరావతి గార్లకు మానిటర్ చెప్పి వచ్చారు. సౌండు స్టార్ట్ అయింది గాయకులు తమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆర్కెస్ట్రా కదిలింది. పాట చాలా బాగా వచ్చింది. ఏ పాట, ఎవరు వ్రాసారు? ఏ చిత్రంలో వినిపిస్తుందో మీకు చెప్తాగా,

'అమ్మా! అమ్మా,
చల్లని మాయమ్మా

హో త్యాగమయి, అనురాగమయి, మాయమ్మా' యిదీ పాట. వ్రాసినవారు దాశరథి ఈ పాట వినిపించేది నవభారత్ మూవీస్ వారి మొదటి చిత్రంలో.

నాగేశ్వరరావుకు వదినగా సావిత్రి

నవభారత్ మూవీస్ నిర్మించే సాంఘిక చిత్రంలో అక్కినేని కథానాయకుడు. సావిత్రి, హీరో నాగేశ్వరరావుకు వదినగా నటించడం ఒక విశేషం. పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావులు నిర్మించే ఈ చిత్రంయొక్క షూటింగు జనవరి 16 న హైదరాబాదు సారథిలో ప్రారంభమవుతుంది [illegible]

సినిమా

రాజ్ బాబు, జి. వి. సుబ్బారావు శ్రీరం, చలపతిరావు సంగీతం నిర్వహించే ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. చిత్రంలో కనిపించే ముఖ్య భూమికలను కాంచన, రాజశ్రీ, అనిత, సూర్యకాంతం, సత్యనారాయణ, పద్మనాభం, రావికొండలరావు, సాక్షి రంగారావులు ధరిస్తారు. లక్ష్మీపిక్చర్స్ విడుదల; నిర్వహణ ఏ. పూర్ణచంద్రరావు.

*   *   *

జెమినీ నుంచి బోగ్ రోడ్డులో వెలసిన సురేష్ ఆఫీసును చేరుకున్నాను. నేను వెళ్ళిన సమయంలో, నిర్మాత రామానాయుడు హీరో నాగేశ్వరరావుకు 'మేకప్ టెస్ట్' చేసిన స్టిల్సును పబ్లిసిటీ రాజేంద్రప్రసాద్ (ఎస్. వి. కె. ఆర్.) కు చూపించి, డిజైన్ చెయ్యడానికై ఈశ్వర్‌కు పంపించాడు. ఆ ఫోటోలను నేనూ చూచాను. 'హీరో అక్కినేనిగారికి ఆ గెటప్‌లో కొత్త అందం వచ్చి, మరింత కుర్రతనం అబ్బినట్లు కనిపించింది.

రంగుల్లో ప్రేమనగర్

క్రమశిక్షణతో, కట్టుదిట్టమైన నిర్మాణ పథకంతో చిత్ర నిర్మాణానికి పూనుకునే రామానాయుడు సదా యేదో కొత్త కథ [illegible] జరుపుతానే




'ప్రేమ దీవులు'లో రాజశ్రీ, సంధ్యారాణిల నృత్యం.



పెద్దపు కింటక్కా, ఎంటర్ల — 'నిండు దంపతులు' చిత్రంలో ఒక సన్నివేశం.

వుంటారు ఒకప్రక్క 'ప్రేమనగర్' ప్రారంభిస్తూ, మరోప్రక్క 'దేశంకోసం' అనే క్రయిమ్ బ్యాక్ గ్రౌండ్ వున్న కథపై దృష్టిపెట్టారు. ఆ చిత్రంలో అక్కినేనిగారిని వెరైటీ పాత్రలో నటింపచెయ్యాలనుకుంటున్నట్లు నాతో చెప్పారు. 'ప్రేమనగర్' షూటింగు యెప్పుడు? అని అడిగాను. జనవరి 21 నుండి అన్నారు షూటింగు మద్రాసు వాహినిలో జరుగుతుంది. ఈ చిత్రం రంగుల్లో నిర్మించబడుతుంది. ప్రముఖ నవలా రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి విరచితం అయిన 'ప్రేమనగర్'కు ఆచార్య ఆత్రేయ భావగర్భితమైన మాటలను సమకూర్చినట్లు చెప్పారు. చిత్రంలోని ప్రధానపాత్రలను నాగేశ్వరరావు, వాణిశ్రీ, శాంతకుమారి, ఎస్వీ రంగారావు, [illegible] లక్ష్మి, రమాప్రభ, సత్యనారాయణ, రాజబాబు, ధూళిపాళ


ప్రోటీన్
కార్బోహైడ్రేట్స్
కాల్షియమ్ పాంతోథినేట్
విటమిన్ సి
అయొడిన్
ఐయర్న్
విటమిన్ బి12
నికోటినమైడ్
కాల్షియమ్
విటమిన్ ఇ
పొటాషియమ్
విటమిన్ ఎ
లిపిడ్స్
ఫాస్ఫరస్
సోడియమ్ క్లోరైడ్
ట్రేస్ ఎలిమెంట్స్
విటమిన్ బి1
విటమిన్ డి
రిబోఫ్లావిన్
కోలిన్
పైరిడాక్సిన్
విటమిన్ కె
ఫోలిక్ ఆసిడ్
మీ శరీరానికి 23 "ఆహారాలు" ముఖ్యము
పాలలో 9 ఉన్నాయి
కాంప్లాన్‌లో మొత్తం 23 ఉన్నాయి
(ప్రోటీన్ విటమిన్, ఖనిజాలతో కలిపి)
Complan
GLAXO
గ్లాక్సో
రిసెర్చ్ యొక్క
ప్రపంచ-వ్యాప్త ఉత్పత్తి
కాంప్లాన్® — అనగా సంపూర్ణ ఆహారము
ఆహార లోపములనుండి మిమ్ములను కాపాడుతుంది.

సినిమా

పోషిస్తారు. దర్శకత్వాన్ని కె ఎస్ ప్రకాశరావు, శిల్పాన్ని ఎస్. కృష్ణారావు, ఛాయను వెంకటరత్నం, సంగీతాన్ని మహదేవన్ నిర్వహించే ఈ చిత్రంలో ఎల్. విజయలక్ష్మి ఒక ముఖ్యపాత్రను ధరిస్తుందట.

* * *

సురేష్ ఆఫీసునుండి నేరుగా గోల్డెన్ స్టుడియోకి వెళ్ళాను. అక్కడ రవిచిత్ర వారి 'శభాష్‌రాణి' రికార్డింగ్ జరుగుతున్నట్టు తెలిసి, థియేటర్లోకి అడుగెట్టాను. అప్పటికే పాట అయిపోయింది. కానీ, నిర్మాత వై. వి. రావ్ పాటను వినిపించారు.

రేయి చలిచలి హాయి గిలిగిలి



నటీనటులు ఎన్. రామారావు, జయలలితలు—
చిత్రం 'శ్రీకృష్ణవిజయము'

స్టూడియోలో మోసం

ఇటీవల మద్రాసు స్టుడియో ఒకదాంట్లో ఒక దుస్సంఘటన సంభవించింది. ఒక నిర్మాతవద్ద డబ్బు పుచ్చుకుని, సెట్టు వేసుకోమని చెప్పి తీరా షూటింగు జరపడానికి వచ్చినప్పుడు యింకా డబ్బు యిస్తేనే సెట్టులో షూటింగు జరపడానికి అనుమతించగలనని వోనరు డబ్బు యిస్తే, పాపం, ఆ నిర్మాత షూటింగు మానుకుని స్టుడియోకు నోటీసు జారీ చెయ్యాల్సి వచ్చిందట. మళ్ళీ ఆర్టిస్టులందరినీ సమీకరించాలంటే మాటలా! షూటింగు ఆగి పోయింది. ఇలాంటిది జరగడం మద్రాసు స్టుడియోలో మొదటిసారి అని పరిశ్రమ అంతా గగ్గోలు పెడుతున్నారు.

రేగుతున్నది వలపు ఆకలి
మోహమో దాహమో తీర్చుకో.

ఈ పాటను ఆరుద్ర వ్రాయగా, ఈశ్వరి సత్యం ఆధ్వర్యంలో పాడింది.

'శభాష్‌రాణి'గా విజయలలిత

'రౌడీరాణి'గా శభాష్ అనిపించుకున్న విజయలలితను రవిచిత్రవారు 'శభాష్‌రాణి'గా చూపిస్తున్నారు. వై. వసంతి వ్రాసిన కథకు, ఆరుద్ర మాట పాటలను సమకూర్చారు. 'పగసాధిస్తా' ఫేం కె.వి. ఎస్. కుటుంబరావు దర్శకత్వం నెరపుతున్న ఈ క్రయిమ్ థ్రిల్లర్‌యొక్క ప్రధాన పాత్రలను సత్యనారాయణ, రాజబాబు, త్యాగరాజు, రామదాసు, రావు గోపాలరావు, జగ్గారావు, జ్యోతిలక్ష్మి పోషిస్తారు. విజయలలిత, సహాయకులుగా పహిల్వాన్ ఆజాద్ స్టంట్ మాధవన్ నటించనున్న ఈ చిత్రానికి దేవరాజు ఛాయను, సత్యం సంగీతాన్ని నిర్వహిస్తున్నారు. పూర్తి వివరాలు.

తిరిగివచ్చిన అన్నయ్య

గోల్డెన్‌నుండి ప్రసాద్‌కు వెళ్ళాను. ఆ రోజే పూర్ణా ఆర్టు పిక్చర్స్ వారి 'కూతురే కోడలు' షూటింగు ప్రారంభమైంది.

శోభన్‌బాబు, గీతాంజలి ఒకే తల్లి బిడ్డలు; విధి వశాత్తూ అన్నా, చెల్లెలు విడిపోయారు, ఎప్పుడు ఏది ఎలా జరుగుతుందో మనకేం తెలుస్తుంది? దూరమయ్యాడనుకున్న అన్నయ్య తిరిగివచ్చాడు చెల్లెలి ఆనందానికి పట్టపగ్గలుంటాయా చెప్పండి. శోభన్ తిరిగివచ్చాడన్న వార్త తెలియగానే, చెల్లెలు గీతాంజలి అమందానందభరితురాలైంది. సంతోషంతో ఉప్పొంగిపోయిన గీతాంజలి తన యింట్లో వున్న శ్రీకృష్ణుని విగ్రహం ముందు నిలబడి, 'నిండుమనసుతో' చక్కటి పాట పాడింది.

'కన్నయ్యా! అమ్మవైనా
నాన్నవైనా, అన్నవైనా
అన్నీ నీవేనయ్యా, కన్నయ్యా'

అంటూ దైవసమానుడైన తన అన్నయ్య



'సమ్మక్క ద్రోహాలు'లో జ్యోతిలక్ష్మి

శోభన్‌బాబును స్తుతించింది. 'కట్' అన్నాడు దర్శకుడు లక్ష్మీదీపక్. ఈ పాటను దాశరథి కలం చిందించగా, మహదేవన్ ఆర్కెస్ట్రా ధ్వనించగా, సుశీల కంఠం మృదు మధురంగా పలికింది. ఈ చిత్రానికి శేఖర్. సింగ్ ఛాయను, బి. ఎస్. కృష్ణ శిల్పాన్ని, బి. కృష్ణారావు సహాయ దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. నవయుగ విడుదల చెయ్యనున్న ఈ చిత్రాన్ని ఆట్లూరి పూర్ణచంద్రరావు, జి. చంద్రశేఖర్లు నిర్మిస్తున్నారు.

రాధిక అక్కడికెలా వచ్చింది?

(ప్రసాద్‌నుండి స్టూడియోకి వెళ్ళిన నాకు 'మాస్టర్ కిలాడి' నిర్మాత కృష్ణం



పొలంలో పరువమా! 'ఎంగిలాబుల్లోడు' చిత్రంలో వాణిశ్రీ, అక్కినేని.

రాజా అగుపించడంలో వాళ్ళ షూటింగు వుందని తెలిసి, ఫ్లోర్‌లోని ప్రవేశించాను.

అది నవనాగరికంగా అలంకరింపబడ్డ గది. అగదిలో ఒక వరండా: ఆ వరండా ఒక గుహ ఆకృతిని కలిగి యుండింది. ఆరడుగుల ఆసాములు నలుగురు గుడ్లు రిమిచూస్తూ నిలబడ్డారు. వాళ్ళ చూపుల్లో చల్లదనాన్ని, వదనంలో మెత్తదనాన్ని కలిగించడానికై ఒక వలి

సినిమా

పుల మిటారీ, కైపు గాపుల చిన్నారి అయిన రాధిక తన ఆటపాటంలో మత్తు పదార్థం తెప్పించింది.

చారెడేసి కళ్ళదాన్ని
సన్నని యున నడుముదాన్ని
చేయిచేయి కలుపుకోవా
సోగ్గాడా ఈ చలాకయిన పిల్ల నీదేరా'

అంటూ ఆడుతూ పాడుతూవున్న సమయంలో 'కట్' అన్న శబ్దం వినిపించింది. ఆగొంతు దర్శకుడు మల్లికార్జునరావుది. సర్కసు రాధిక ఆగదిలోకి యెలా వచ్చింది? ఆమె దేనికోసం మత్తు పదార్థాన్ని తెప్పించింది? అనేడి ప్రశ్నలకు సమాధానం కావాలంటే 'మాష్టర్‌కిలాడీ' చిత్రం చూడండి. చంద్రుడు సూర్యనారాయణ సమర్పించే 'మాష్టర్‌కిలాడీ'కి విశ్వప్రసాద్ రచన్ను' సత్యం సంగీతాన్ని దేవరాజు ఛాయను నిర్వహిస్తున్నారు.

సినిమా డైరీ

● జగపతి ఆర్ట్ పిక్చర్స్ వారి 'జనరాజుల్లోడు' కలర్ చిత్రం జనవరి 13న లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. నిర్మాత, దర్శకుడు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్.

● కౌముది ఆర్ట్ పిక్చర్స్‌వారి 'శ్రీ కృష్ణవిజయము' జనవరి 11 న విజయా కంబైన్స్‌ద్వారా విడుదలవుతుంది. నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి. దర్శకుడు శ్రీ కామేశ్వరరావు.

● పూర్ణాఆర్ట్ పిక్చర్స్‌వారి 'కూతురేకోడలు' షూటింగు డిశంబరు 23న ప్రసాద్‌లో ప్రారంభమైంది. లక్ష్మీదీపక్ దర్శకుడు.

● భానూ మూవీస్‌వారి 'మాతృప్రేమ' షూటింగు డిశంబరు 23 న వి. వి. ఎం. లో ప్రారంభమైంది. మాధవస్వామి దర్శకుడు.

● గణేష్ చిత్రవారి 'శాంతినిలయం' షూటింగు డిశంబరు 23 న వాహినిలో ప్రారంభమైంది. వైకుంఠరామశర్మ దర్శకుడు.

● రాజ్యం పిక్చర్స్‌వారి 'రంగేళీరాజా' షూటింగు డిశంబరు 22 నుంచి 26 వరకు సారథిలో జరిగింది. సి. ఎస్. రావ్ దర్శకుడు.

● ఎస్. వి. ఎస్. వారి 'నిండు దంపతులు' షూటింగు డిశంబర్ 15 నుంచి 2 వరకు సినిన్‌లో జరిగింది. కె. విశ్వనాథ్ దర్శకుడు.

● 'ఆడజన్మ' నిర్మాత జి. వి. ఎస్. రాజు నిర్మించే రెండవ చిత్రానికి భమిడిపాటి కథ వ్రాస్తున్నారు. వి. రామచంద్రరావు దర్శకుడు.



'పెద్దలు మారాలి'లో ఈ క్రికెట్ స్టేయుక్ వికెట్‌మీద బెయిల్స్ మాయమయినా ఆడుతున్నారిల్లా!

ముఖ్యపాత్రలను కృష్ణ, విజయనిర్మల, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, కె. వి. చలం సచ్చు, ముక్కామల, రావుగోపాలరావు, అజాద్‌లు పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని ఆంధ్రాలో జిల్లాలవారీగా అమ్మదలచినట్టు నిర్మాత చెప్పారు,

నభూతో నభవిష్యతి

శిష్టరక్షణ, దుష్టశిక్షణ' శ్రీమన్నారాయణుని ధ్యేయం. అందుకే ఆయన అనేక అవతారాలనుదాల్చి, పాపాన్ని పరిహారంచేసి, న్యాయాన్ని పరిరక్షించాడు. అందుకే మహావిష్ణువును జగద్రక్షకుడు

నారు: కలియుగంలో ఆ వైకుంఠ వాసుడు వెంకటాద్రిపై వెలిసాడు. వెంకటేశ్వరు మహిమ జగద్విదితము. అయిన భక్తులు 'యిందుగలడు, అందులేడనెడి సందేహంబు వలదు.' ప్రతిదినం వెంకటరమణుని చూచి తరింపడానికై దేశం నలుమూలలనుండి భక్తులు వేలసంఖ్యలో వస్తుంటారు. సర్వమంగళరూపంతో, సర్వజనాకర్షణీయుడుగా విరాజిల్లే ఏడుకొండలవాడి వైభవసారాన్ని చలనచిత్రంగా నిర్మిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం వారి కృషి శ్లాఘనీయం. ఆ పద్మ్కానుల

మీకు తెలుసా?

డిసెంబరు 23న ప్రారంభమైన రెండు కొత్త చిత్రాల్లో శోభన్ బాబు కథానాయకుడు.

రవి చిత్రవారి 'శభాష్ రాణి' చిత్రంలో బొంబాయి నర్తకి జయశ్రీ ఒక డ్యాన్స్ చేసింది.

ప్రముఖ నటుడు ఎన్. టి. రామారావు నిర్మించనున్న 'శ్రీకృష్ణసత్య' కలర్ చిత్రంలో సత్యభామ పాత్రను జయలలిత పోషిస్తుందట.

సురేష్ మూవీస్ కలర్ లో నిర్మించే 'ప్రేమనగర్' చిత్రంలో మనీలాలో నివసిస్తున్న విజయలక్ష్మి ఒక ముఖ్య పాత్రను పోషించగలదట

మన సినీ తారల్లో చాలా మందికి 'ఇంపాలా' కారుపై మోజు పెరిగింది.

నటి కె. ఆర్. విజయకు వేరు శనగకాయలంటే చాలా యిష్టమట

వాడి రూపాన్ని, విశేషాన్ని, మహిమను ప్రస్ఫుటపరిచే భక్తిరస ప్రధానమైన పాటలను, రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వెండితెర ప్రముఖ గాయకులు ఆలపించారు. కలియుగంలో ఏడుకొండలపై వెలసియున్న వెంకటాచలపతిని 'నభూతో నభవిష్యతి' అనడం పునీతమనుకుంటూ.

కొత్త సంస్థ కొత్త చిత్రం


ఎం. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్ సమర్పించు తొలి సాంఘిక చిత్రానికి డిసెంబరు 20వ తేదీన అమలాపురం వద్ద ప్రారం








'రాజకోట రహస్యం'లో ఒక పాటలాంటి దృశ్యం— ఎన్. టి. ఆర్. దేవికలని ఇందులో చూడవచ్చు.



సినిమా

భాగ్యం జరిగింది. వరో ప్రధానం జల విజయచంద్ర, ప్రభా నాయక్, నాయకులుగా నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఫిలింస్ ఈ చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీ రంగా భాస్కరరావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. శ్రీ వి. గురుమూర్తి క్లాప్ కొట్టారు. హీరోయిన్ ... ఎడిటర్ షూటింగ్ చేశారు. మొదట పీరు ప్రాంతంలో 20రోజులు షూటింగ్ జరుగుతుంది. ఈ పాటలు గోదావరి తీరం వద్ద చిత్రీకరిస్తారు. ఇంకా ఈ చిత్రంలో సత్యనారాయణ, రంగారావు, బొడ్డపాటి, డా. శివరామకృష్ణయ్య, నాగరాజు, గీత, లీలారాణి, సురేఖ, ఆదినారాయణ నటిస్తున్నారు. పాటలు నూతన



'సుపుత్రుడు'లో లక్ష్మి

నటీ టునను ఎన్నుకొన్నారు. భారతి గెస్ట్‌గా నటిస్తుంది. మాటలు: జనార్దన్. నిర్మాత, దర్శకుడు ఎం. రంగారావు. సంగీతరాజా గురునాథరావు.

విచిత్ర ప్రేమ

నటుడు సి. భాస్కరశాస్త్రి, పి. గోపాలకృష్ణరాజా స్థాపించిన శ్రీ వెంకటేశ్వర పిక్చర్స్ 'విచిత్ర ప్రేమ' చిత్రాన్ని సర్వజన రంజకంగా నిర్మించారు. 'కథలో' మంచి కొంపో, సస్పెన్స్, రొమాన్స్, ఫ్యామిలీ సెంటిమెంట్స్ సమపాళ్లలో రంగరించుకొన్న ఈ చిత్రంలో వేగం, ఉద్వేగం కనిపిస్తుంది. ఈ చిత్రానికి దాసరి గోపాలకృష్ణ దర్శకత్వం.

—సినిమాన్

పుస్తకాలు

తాంబూలం—నైవేద్యం

రచన శ్రీ లింగం వీరభద్రయ్య చౌదరి, పెద నసగల్లు, దివి తాలూకా.

నిత్యజీవితంలో అనేక విశేషాలు జరుగుతూంటయ్ విశేషాలేవో కాని వేవో తెలుసుకోవడమే రచయిత ప్రత్యేకత మామూలుగా జరిగే సంఘటనలనే ఇంపుగా, కర్ణపేయంగా చెప్పగలిగిన రచయిత శ్రీ వీరభద్రయ్య చౌదరిగారు.

దాంపత్య రసానుభూతికి ఎక్కువ విలువనిచ్చే యీ రచయిత అప్పుడప్పుడు వ్రాసిన 18 వ్యాసాల సంకలనంగా యీ పుస్తకాన్ని ప్రచురించారు. వాటిలో అర్ధాంగి, అర్ధనారీశ్వరుడు గృహలక్ష్మి, వివాహ విచ్ఛేదము, నేనెరిగిన కవిరాజు చాలా బాగున్నవి శిష్ట వ్యావహారికంతో హాయిగా రాశారు రచయిత. శైలి గురించి ప్రత్యేక శ్రద్ధ అనవసరమనే వాదన ఎక్కువగా ప్రచారంలో వున్న యీ రోజులలో సహృదయులందరూ చదవ తగిన వ్యాసాలున్నాయ్ యీ పుస్తకంలో—

ఇంగ్లండ్‌లో విద్యాశిక్షణ పొంది వచ్చిన యీ రచయిత ప్రకటించిన అభిప్రాయాలలో కొన్ని యీనాటి యువతీ యువకులకు అనుసరణీయాలుగా ఉన్నాయ్

'దాంపత్యము సలక్షణముగను, సుఖప్రదముగను అన్యోన్యానురాగ పూరితముగ నుండవలెను కదా అట్టిది లేనప్పుడు భార్యా భర్తలు విడిపోవుటయే యుక్తము' అన్నారు రచయిత విజ్ఞప్తి—స్త్రీ స్వాతంత్ర్య అను శీర్షికలో ఇదే భావనముకు 1926 సెప్టెంబరు 'భారతి'లో వ్రాసిన 'అర్ధాంగి' అను వ్యాసంలో మరొక రూపంలో వ్యక్తం చేశారు రచయిత 'స్త్రీ పురుషుని యర్ధాంగియైన గాని మానవ జీవితము ఫలవంతము గదు నాగరిత సార్ధకం కాదు' అన్నారు ఆ వ్యాసం ముగింపు వాక్యంలో [13వ పేజీ]

'స్త్రీలకు మాత్రమే వీరు ధర్మములను శాసించుచున్నారు. స్త్రీల జేరి పురుషులకంటె దేవుళ్ళు వేరు లేరని చెప్పుటకంటె బురుషులను జేరి వారికి భార్యల నెట్లాదరించి ప్రేమించవలెనది బుద్ధులు గరపిన వివాహమున నెక్కుడు సామరస్యము, సౌఖ్యము కలుగును'' అని 1928 సెప్టెంబరు భారతిలో 'అర్ధ నారీశ్వరుడు' అను వ్యాసంలో యీ రచయిత వ్రాశారు ఈ వాక్యంలో ఎంతటి నిజం ఉన్నదీ? ఎంతమంది పురుషులు స్త్రీలను తమతో సమానంగా చూస్తున్నారు? ప్రతి పురుషుడూ అర్ధనారీశ్వరుడు కావాలని యీ రచయిత చేసిన వాదన ఎంత సహేతుకంగా ఉన్నదో యీ వాక్యాలు విశదం చేస్తాయ్, 'విష్ణువు హృదయమున బెట్టుకొనినాడు, బ్రహ్మ సదా స్మరించుకున్నాడు ఇక శివుడో యర్ధ శరీరమిచ్చి యర్ధనారీశ్వరుడైనాడు, నెత్తి

సినిమా సాక్షి

వెండి తెర అందాల కలల ప్రపంచంలో— చిత్రం ఆరంభించటానికి ముందు నుంచి నిర్మాణం పూర్తి చేసి విడుదలయ్యే దాకా యీ రోజున ఎన్నో సమస్య (కష్టా)లను ఎదుర్కొంటున్నాడు నిర్మాత. తన కష్టాలను పైకి కనిపించనీయకుండా, చిరునవ్వు వెనకాల దాచుకుంటున్నాడు.

ఢిల్లీ నుంచి వెలువడే హిందుస్థాన్ టైమ్స్, పత్రిక యీ మధ్య వీక్లీ రెవ్యూలో సెల్యులాయిడ్ సమీక్ష చేసింది. అందులో పరిశ్రమకు సంబంధించిన ముఖ్యమైన అంశాలెన్నో వున్నాయి. ముఖ్యంగా నిర్మాతలకి యివాళ ఎదురవుతున్న విపత్కర సమస్యల గురించీ అందులో పేర్కొనటం జరిగింది.

నిర్మాతకు 15 పైసలా?

ఎన్నో అవస్థలు పడి చిత్రం పూర్తిచేసి విడుదల చేస్తాడు నిర్మాత అది సంపాయించే ప్రతి రూపాయిలోను సగటున 54 పైసలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో వెళుతుంది. 27 పైసలు ఎగ్జిబిటర్ తీసుకుంటాడు. డిస్ట్రిబ్యూటర్‌కి 4 పైసలు పోతుంది. నిర్మాతకు ఆ మిగిలిన 15 పైసలూ వస్తుంది లక్షలకి లక్షలు రొక్కం పెట్టుబడి పెట్టి పైసలుగా పోగేసుకోవాలి. ఇలా పోగు చేసుకుని నిర్మాత మళ్లీ చిత్రం మొదలుపెట్టాలి. ఈ పద్ధతిలో ఇదంత లాభదాయకమైన వ్యాపారంలా కనిపించదీ రోజున. అయినా కొత్త నిర్మాతలు శరపరంపరగా వస్తూనే వున్నారు ఇవాళ నిర్మాతల సంఖ్య 1800 దాకా ఉంది వారిలో 300 మంది మాత్రమే 'ఏక్టివ్' ప్రొడ్యూసర్స్‌గా పిలవబడతారు. 1969 లో 700 చిత్రాలు ప్రారంభిస్తే— అందులో 320 చిత్రాలే విడుదలయ్యాయి.

ఎగ్జిబిటర్‌దే పైచేయి

సినిమా ప్రేక్షకుడి నుంచి వసూలయ్యే రూపాయిలోంచి ప్రభుత్వానికి పన్నులు పోయిన తర్వాత, పెద్దమొత్తం ఎగ్జిబిటర్‌కి వెళుతున్నది కదా! దేశంలో థియేటర్ల కొరత ఏర్పడటం మూలంగా—నిర్మాత, డిస్ట్రిబ్యూటరు ఎగ్జిబిటర్ దయ మీద ఆధారపడవలసి వస్తున్నది. చిత్రాల నిర్మాణం పెరిగినట్లు, థియేటర్ల సంఖ్య పెరగకపోవటం వల్ల యీ ఇబ్బంది వచ్చి పడ్డది. ముఖ్యంగా సిటీస్‌లో థియేటర్లు దొరకటం ఎంతో కష్టతరమై పోతున్నది.

కనిపించిందంతా బంగారం కాదు

థియేటర్ కావాలంటే 'ఆమ్యామ్యాలు'

బొంబాయిలోని ఏ పెద్ద థియేటరు లీజుకు తీసుకున్నా ఒకవారానికి రు 26 వేలు అద్దె చెల్లించాలి. వారంరోజులూ అన్ని ఆటలకీ 'హౌస్ ఫుల్' అయితే రూ. 37 వేలు గ్రాస్ కలెక్షన్స్ వస్తాయి. చాలా తక్కువ లాభమే వస్తున్నప్పటికీ— డిస్ట్రిబ్యూటరూ, నిర్మాతా థియేటర్ కోసం ఉపయోగించ వలసిన విధానాలన్నీ (ఆమ్యామ్యాలు) ప్రయోగించి కొన్ని నెలలు ముందుగా బుక్ చేసుకో వలసి వస్తోంది. నటుడు, నిర్మాత అయిన శ్రీ సునీల్‌దత్ యీ పరిస్థితులన్నీ ప్రభుత్వానికి వివరిస్తూ 'తక్షణం థియేటర్లను జాతీయం చేసి—ఎంతో కాలంగా పూర్తి అయి థియేటర్లు లభ్యంకాక నిలిచిపోయిన చిత్రాలను విడుదల చేసి నిర్మాతలకు, విముక్తి కలిగించవలసింది'గా కోరారు.

నిజమైన 'మహారాజా' లెవరు?

హాలివుడ్‌లో—ప్రొడక్షన్ బడ్జెట్‌లో 20 శాతం తారలకు వెళ్తుంది. మనదేశంలో అలాకాదు. ముప్పాతిక భాగం అంటే 75 శాతం తారల జేబుల్లోకి వెళ్తుంది ఒక చిత్రానికయ్యే మొత్తం ఖర్చులో— 70 నుంచి 75 శాతం తారలకు పోతున్నదంటే నమ్మ శక్యంగా కనిపించదు కాని, 'బ్లాక్ మనీ' మరి ఎలా అడ్జెస్టవుతున్నది? ప్రతి స్టార్‌కీ యీరోజున 'బ్లాక్' యివ్వాలి ఒక అమెరికన్ విలేఖరి బొంబాయి చలనచిత్ర సీమ మీద పదేళ్ల కిందట సర్వే జరిపినప్పుడూ, తిరిగి యీమధ్య జరిపినప్పుడూ ఒకటే ముక్క చెప్పాడు. 'టాప్ స్టార్స్ ఇండియాలో నిజమైన మహారాజాలు' అని.

ఈ విషయాలన్నిటినీ 'హిందుస్థాన్ టైమ్స్' వీక్లీ రెవ్యూలో ప్రచురించింది. 'స్టార్ సిస్టమ్, బ్లాక్ డీలింగ్స్, కొత్త నిర్మాతలు తుఫాన్‌లా రావటం 1969 లో, కొత్త నిర్మాతలు మద్రాసు పరిశ్రమకి 148 మంది వచ్చారు వంటివి బొంబాయిలో, ఉన్నట్టు మద్రాసులోనూ ఉన్నా [illegible] చూస్తే బొంబాయి పరిశ్రమ [illegible] మద్రాస చలనచిత్ర పరిశ్రమ చాలా న[illegible] చక్కగా నిర్వహింపబడుతున్నది.' అనికూడా ఆ పత్రిక పేర్కొన్నది.

— మోహన్‌కుమార్

మీద పెట్టుకొని పూజించినాడు" [19వ పేజీ]

ఇక 'గృహలక్ష్మి' వ్యాసం గురించి చాలా చెప్పవలసి ఉన్నది. వ్యాసం అనుటకంటే కథ అనటమే సమంజసంగా వుంటుంది యీ వ్యాసాన్ని ఈ వ్యాసంలోని వాక్యాలు చిన్నవి శైలి సరళం, కథా రీతిలో ఉన్న వ్యాసమిది

'ఏమన్నదంటే ఎప్పుడూ ఉన్న రాద్ధాంతమే గదా. ఇరువదియవ శతాబ్దములో మన మందరము నాగరికులమైతిమని సంతోషించుచుండగ కాట్లు కుక్కల వలె పోట్లాటలేల? [illegible] చెప్పిన మాట [illegible] వినలేదు [illegible] తన తరపున మనిషికేయులేదు ఇవి [illegible] కారణములు' [33వ పుట] ప్రస్తుత రాజకీయాలకు చక్కగా వర్తించు మాటలు కావా యివి?

'డయివర్స్' అనే ఆంగ్ల పదానికి వివాహవిచ్ఛేదము అను తెలుగు పదాన్ని వాడారు ఈ రచయిత విడాకులు అనే మాట కంటే వివాహ విచ్ఛేదము ఎక్కువ సమంజసంగా లేదా? వివాహ చరిత్రను ఈ వ్యాసంలో శ్రీ వీరభద్రయ్య చౌదరి ప్రస్తావించి, పశ్చిమ దేశాలలో వలెనే మనదేశంలో కూడా, వివాహ విచ్ఛేద మవసరమని నిరూపించ యత్నించారు.

'దేశక్షేమమును జాతిక్షేమమునేగాక, వివాహ స్థైర్యమును, దాంపత్య సౌఖ్యమును వాంఛించు ప్రతి వారును వివాహ విచ్ఛేదన శాసనము కొరకై పాటు పడవలసి యున్నది [45వ పుట] ఇటువంటి శాసనం మనదేశంలో ఇప్పుడు అమలులో ఉన్నది అది వేరే సంగతి వివాహ విచ్ఛేదన సవుకర్య మవసరమనుటకు ఈ రచయిత చెప్పిన కారణములు గమనించదగినవి

సంపుటిలోని ప్రతి ఒక్క వ్యాసాన్నీ పాఠకులకు పరిచయం చెయ్యాలంటే చాలా పెద్ద పరిచయం వ్రాయవలసి వస్తుంది

'నేనెరిగిన కవిరాజు' అను వ్యాసంలో త్రిపురనేని రామస్వామి చౌదరి గారితో తమ పరిచయాన్ని విషయ ప్రధానంగా వివరించారు రచయిత ఇక్కడ ఒక చిన్న మనవి చెయ్యడం అప్రస్తుతం కాదనుకుంటాను. 'సెట్' అనే పదం ఏవిధంగాయే ఒక్క కులాన్ని సూచించదో అదేవిధంగా 'చౌదరి' అనే పదం కూడా ఒక కులానికి వర్తించేది గానీ, ప్రత్యేకంగా ఒక కులాన్ని సూచించేమాట గానీ కాదనుకుంటాను. చౌధురి అనే పదంగా చౌదరిగా వాడుకలోకి వచ్చింది చౌదరి అనేమాట ఆంధ్రదేశంలో ఒకానొక ప్రత్యేక కులాన్ని సూచిస్తున్నమాట నిజమే అయితే వాడుకలోమాత్రమే— అనేక కారణాల వల్ల ఆ అర్థం వచ్చింది అంత మాత్రాన చౌదరి అనే మాట పేరు చివర పెట్టుకున్నవారందరూ బ్రాహ్మణ ద్వేషులని భావించడం శుద్ధ పొరపాటు. బెంగాలి బ్రాహ్మణులలో ఒకానొక శాఖవారు యీ చౌధురి అనే మాటను తమ పేరు చివర ఉపయోగించుకొంటు [illegible], అదే విధంగా ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో

పుస్తకాలు

కూడా యీ మాటను తమ పేరు చివర బ్రాహ్మణులలో కొందరు ఉపయోగించుకొంటున్నారు శ్రీ వీరభద్రయ్య చౌదరి గారికి తెలియదని యీ సంగతిని ఇక్కడ పేర్కొనడం లేదు శ్రీ త్రిపురనేని రామస్వామిగారిని గురించి ఆంధ్రదేశంలో కొందరు మిత్రులకు గల అపోహలను తొలగించడానికే యీ సంగతిని పేర్కొనడం జరిగింది మరొక సంగతి [illegible] ఏది [illegible] సృష్టిక [illegible] మూలకారణంబేది. సత్య పరతత్వ మహా మహత్వము నాశ్రయించెదన్' [112వ పుట] ఉదహరించిన [illegible] చాలా సమంజసంగా ఉన్నది [illegible] శ్రీ రామస్వామిగారు. [illegible] [నిహిలిస్ట్] హేతువాది శ్రీ రామస్వామిగారు వారి హేతువాదం నిహిలిజంలో భాగం బ్రాహ్మణ ద్వేషి కాదు శ్రీ రామస్వామిగారు. ఆ సంగతిని విశదం చెయ్యడానికి యత్నించారు ఈ రచయిత

అఖరి వ్యాసం 'మాబాబు' తమ కుమారుడు పూర్ణ చంద్రరావును గురించి శ్రీ వీరభద్రయ్య చౌదరిగారు వ్రాసిన వ్యాస మిది ఈ వ్యాసం అఖరి భాగంలో [148వ పుట] ఇట్లా ఉన్నది '8-4—1939 తారీఖున బెంగుళూరులో శ్రీ ఋషిగారిని నేను నా భార్య కలసికొంటిమి వారు బాబు స్పిరిట్‌ను అహ్వానించి మాకు కొంత ఉపశమనమును కల్గించిరి. తాను సుఖముగా నున్నాననియు 'మాకు [తల్లిదండ్రులకు] దుఃఖమును కల్గించినందులకు విచారించుచున్నాననియు చెప్పినాడు దానితో గొంతకు గొంత తృప్తిని పొందితిమి' రచయిత దృష్టిని పరిచయం చేసే వాక్యాలివి

'వ్యవహారికభాష— అనుచిత పదప్రయోగం' అను వ్యాసంలో శ్రీ వీరభద్రయ్య చౌదరిగారు కొన్ని సూచనలు చేశారు తెలుగు వాక్యాలలో ఇంగ్లీషు మాటలను సాధ్యమయినంత వరకూ తగ్గించ వలసిందే కానీ [71వ పేజీ] 'చూచాడు' 'వచ్చాడు' — 'అయ్యాడు' అని వ్రాయుటకు బదులు 'చూచేడు,' 'వచ్చేడు', 'అయ్యేడు' అని వ్రాయడానికి కారణం ఆయా ప్రాంతాలలోని రచయితల అలవాటే ఆ అలవాటుకు కారణమేమిటి? వాడుకలో ఉన్నమాటలు తాలూకు, చదివాను వెళ్ళాను అనే మాటలు ఉచ్చారణ పద్ధతిగురించి యీ రచయిత చెప్పిన వాదన ప్రాంతీయమే అవుతుంది. ప్రాంతీయ పదజాలాన్ని రచనలలో ఉపయోగించడం సమంజసమా? అసమంజసమా? సమంజసమని అంగీకరించే పక్షంలో యిటువంటి మాటలను ఉపయోగించడంలో తప్పుగానీ, ఎబ్బెట్టుగానీ లేదనే వాదన ఉంటుంది. ఇంతేకాక యిదంతా అలవాటుకు సంబంధించిన సంగతి. అదే విధంగా 'చెప్పడం' 'చేయడం' గురించి కూడా కొన్ని వాదనలున్నాయి ఎవరి అలవాటు వారిది ఒకరికి సులువుగా ఉన్నమాట మరొకరికి కష్టంగా [illegible] అందరూ ఒకేరకం భాషను ఉపయోగించితే ఇక భాషలో వైవిధ్యమనేదేముంటుంది?

ఎవరి అలవాటు వారిదయినా [illegible] ప్రయోగించిన కొన్ని మాటలు ఉదహరించడం తప్పు కాదనుకుంటాను 131వ పుటలో [illegible] చౌదరిగారికి అలవాటయిన అలవాటు— [illegible] వాటే అవుతుంది. వ్యాకరణమంటూ ఉండని అలవాటుకు అయితే అలవాట్లలో మంచి అలవాట్లనీ, చెడ్డ అలవాట్లనీ ఉండటమే అదే విధంగా భాషలో కూడా మంచి మాటలని, చెడ్డమాటలని ఉంటవని యీ వాదంలో ఎంత మంది రచయితలు అంగీకరించుతారా?

—వి. ఎస్ అవధాని.

కాకులు

[కథల సంపుటి] శ్రీ పురాణం సూర్యప్రకాశరావు 135 పేజీలు రూ 3 ప్రాప్తిస్థానం. జీవనగంగా ప్రచురణలు. దుర్గాపురం, విజయవాడ—3

అప్పటప్పటి వివిధ పత్రికల్లో వెలువడిన ఆరు కథల కూర్పు

'పెళ్లి చేసుకోవాలికి పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అనే తటపటాయింపు తో రికథ ఇందులో— 'లోకానికి చెప్పగలిగాను గాని చెయ్యలేక పోయాను' అనే యదార్థం ఎవరికయినా వర్తిస్తుంది వ్యూహం విఫలమయినా, తాతయ్య కథలు రెండూ చదవడంలో పడ్డాయి అద్దె కొంపల బాధా— అప్పుసంగా చేయడం [illegible] పుచ్చుకునే వాళ్ల పీడా వివరించేది పట్టు తెరలు, చివరి కథ 'కాకులు' అధిక సంతానోత్పాదనం గురించి

వర్ణనలు కళ్లకి కట్టినట్టుండవచ్చు కాని— చావులు, శవాల మోత— సంచయనం ప్రార్థి, ప్రేతాత్మసంతృప్తి-వంటిఘట్టాలు విశ్రాంతి కోరే మనస్సుకి హాయినిస్తాయా? అని

మొత్తంమీద ఈ కథల్లో 'పోవర్—రైటింగ్' కనబడుతుంది.

— శివకుమారి ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street [illegible] Chief Editor: S. Sambhu Prasad.